కృతజ్ఞత
ప్రథమ వార్షికోత్సవము జరుపుకొను ఈశుభసమయమున మమ్ములను ప్రోత్సహించి, మాకు చేయూత నిచ్చిన ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు
మా హృదయపూర్వక అభినందనలు
BEFIT INDUSTRIES PRIVATE Ltd,
Post Box No. 372 VIJAYAWADA-2

VISALAANDHRA, VIJAYAWADA - 4, Phone 376 • • • Regd No. H-[illegible]

# విశాలాంధ్ర

70/833

సంపుటి 14 సంచిక 231 ] విజయవాడ • 8-11-1964 ఆదివారం [ 8 పేజీలు 13 పై.

File Copy
Dept. of Info[illegible] and
Public Relation[illegible]

కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మి జనరల్ స్టోర్సు గవర్నరుపేట, విజయవాడ-2

# శాంతియుత ప్రయోజనాలకే అణుశక్తి వినియోగం శ్రేయస్కరం

## ఏ.ఐ.సి.సి. లో ప్రవేశపెట్టేందుకై కాంగ్రెసు కార్యవర్గంచే ముసాయిదా తీర్మానం ఆమోదం

## చైనా అణుబాంబు పరీక్ష జరపటం విచారకరమని ప్రకటన

నెహ్రూనగర్ నవంబరు 7

అణుశక్తి శాంతియుత వినియోగాన్ని పెంపొందించటమే భారత ప్రజల శ్రేయస్సుకు అనుగుణమనీ, అందుకై ద్విగుణీకృత కృషిచేయాలని కాంగ్రెసు కార్యవర్గం ఉద్ఘాటించింది

చైనా అణుబాంబును ప్రేల్చడంపట్ల కార్యవర్గం తన విచారాన్ని వ్యక్తం చేసింది అణ్వాయుధ విస్తరణకు వ్యతిరేకంగాను ఆయుధాల కంట్రోలుకు తగ్గింపుకు ప్రపంచ దేశాలు చేస్తున్న కృషికి ఆ చర్య వ్యతిరేకమని తెలిపింది

కాంగ్రెసు కార్యవర్గం ఆమోదించిన ఈ తీర్మానాన్ని ఎ ఐ సి సి లో ప్రవేశపెడతారు

నేటి ఉదయం కాంగ్రెస్ కార్యవర్గం రెండు గంటలసేపు సమావేశమయి ప్రధానంగా అంతర్జాతీయ వ్యవహారాలపై తీర్మానాన్ని చర్చించింది

ప్రపంచశాంతి, సహకారం ప్రాతిపదికగాగల ప్రభుత్వ విధానాన్ని కాంగ్రెసు కార్యవర్గం పూర్తిగా సమర్థించింది.

వలస విధానం, జాతి వివక్ష విధానాలకు వ్యతిరేకంగా శాంతియుత సహజీవనం తటస్థ విధానం, సార్వత్రిక సమగ్ర నిరాయుధీకరణకై శీఘ్ర పురోగతి లక్ష్యాలకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను పూర్తిగా బలపరుస్తూ కార్యవర్గం పునరుద్ఘాటించింది.

అయితే అదే సమయంలో శాంతి సంప్రదింపుల విధానానికి కట్టుబడి ఉంటూనే ఏవైపు నుండి దురాక్రమణ ప్రయత్నాలు సాగినప్పటికీ వాటిని నిరోధించటం విఫలం చేయటం ప్రపంచ దేశాల కర్తవ్యమని కార్యవర్గం తన్కాణించింది

దేశాల సర్వం సహాధికారాన్ని, భౌగోళిక సమగ్రతను అన్ని రాజ్యాలు గౌరవించాలని, స్వాతంత్ర్యం పొందిననాడు ఏర్పడిఉన్న సరిహద్దులను గౌరవించాలని కైరో సభ చేసిన ప్రకటనకు కార్యవర్గం హర్షం ప్రకటించింది.

దక్షిణాఫ్రికా జాతీయ నాయకులను ఉరి తీయటాన్ని కార్యవర్గం తీవ్రంగా విరసించింది,

## గుత్తవర్గాల ప్రాబల్యం తగ్గించాలని సూచించే అనధికార తీర్మానాలు

### గుంటూరు ఏ. ఐ. సి. సి. కి వచ్చిన కొన్ని తీర్మానాల ధోరణి

నెహ్రూనగర్, నవంబరు 7

నేటి ఇక్కడ ప్రారంభమైన ఎ ఐ సి సి సమావేశంలో ప్రతిపాదనకు వచ్చిన అనధికార తీర్మానాలలో అలీన విధానాన్ని పటిష్ఠం చేసిన కైరో సభను అభినందించడంతోపాటు బ్యాంకులను జాతీయం చేయాలనీ పట్టణ ఆదాయాలకు పరిమితులను విధించాలనీ మతతత్వ పార్టీలను నిషేధించాలనీ, మాజీ సంస్థానాధిపతులకిచ్చే భరణాలను రద్దుచేయాలనీ, దొంగ డబ్బును బైటికిలాగాలనీ. ఆహార ధాన్యాల టోకు వ్యాపారంలో ప్రభుత్వ ప్రధాన పాత్ర వహించాలనీ కోరేవి ఒక వైపున ఉన్నాయి మరోవైపున భారతదేశ ప్రస్తుత విదేశాంగ విధానాన్ని సమూలంగా మార్చివేయాలనీ, అణుబాంబు పోటీకిదిగాలనీ. ఆహారమండలాలను రద్దుచేసి స్వేచ్ఛా వ్యాపారానికి అనుమతియివ్వాలనీ, అమెరికా పి ఎల్ 480 క్రింద ఆహార ధాన్యాలను ఎక్కువగా దిగుమతి చేసుకోవాలనీ కోరే తీర్మానాలు ఉన్నాయి

పార్లమెంటులోను, శాసనసభల్లోను అనధికార తీర్మానాలను చివరకు పెట్టి, కాలవ్యవధి లేదని అసంపూర్తి చర్చలలో వాయిదా వేసినట్లే ఎ ఐ సి సి సమావేశంలోను జరగటం మామూలు, అయినప్పటికీ ఈ తీర్మానాలు అనధికారతీర్మానాలవడం వల్ల పాలకవర్గ పార్టీలోని అనధికార వర్గాల ఆలోచనా ధోరణులను తెలుసుకోడానికి తోడ్పడతాయి గుంటూరు ఎ ఐ సి సి కి వచ్చిన 68 అనధికార తీర్మానాలను చూస్తే కాంగ్రెస్‌లో అభివృద్ధికర భావాలకు ప్రాతినిధ్యం వహించే వారు, మితవాద అభివృద్ధి నిరోధక భావాలకు ప్రాతినిధ్యం వహించే వారు ఉన్నట్లు మరోసారి స్పష్టం చేస్తున్నాయి

ఆహారసమస్యపై వచ్చిన 6 తీర్మానాలలో నేడు ఆహార సంక్షోభం ఎంత తీవ్రస్థాయికి చేరుకుందో, ప్రభుత్వం ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో ఆచరణలో ఏవిధంగా విఫలమౌతుందో స్పష్టంచేశారు

మహారాష్ట్ర సభ్యుడు శ్రీ పి ఎల్ రాజ భోజ్ ఇచ్చిన తీర్మానంలో ఆహారసమస్యపై ప్రభుత్వ నిర్ణయాలు ఏమీ అమలు జరగడం లేదని, చౌకడిపోలదగ్గర క్యూలలో నిలుచున్న వారు ఆకలితో మరణించిన ఉదంతాలు కూడా ఉన్నాయని తెలియజేశారు.

ప్రస్తుత ఆహార సంక్షోభం అధికలాభార్జనపరులు దొంగనిల్వదారులు కృత్రిమంగా సృష్టించిందని ఉత్తరప్రదేశ్ సభ్యుడు శ్రీ వీరేంద్రవర్మ తీర్మానంలో నిర్ధారణ చేశారు "గత 7 సంవత్సరాలలోను ఏటా 65 లక్షల టన్నుల ఆహారధాన్యాలు మన దేశంలో పండుతున్నాయి ఆదేశాలంలో ఏటా దిగుమతులు కలుపుకుంచే స్వల్పమైన కొరత తప్పితే ఇంత సంక్షోభానికి దారితీయవలసిన పెద్ద కొరత లేదు.

ఇంత ధరలు పెరగవలసిన అవసరం ఏమీ లేదు అయినప్పటికి ఎందుకు ధరలు ఆకాశాన్నంటాయి? ఆహార ధాన్యాల సేకరణ, పంపకంలోనే ఈలోటు అంతాఉన్నట్లు స్పష్టం దొంగనిల్వదారు, అధిక లాభార్జన దేశంలో ఉంచుమించు అరాచక పరిస్థితులను అల్లకల్లోలాన్ని తెచ్చిపెట్టాయి. అందుచే ఆహార ధాన్యాల వ్యాపారాన్ని జాతీయ అత్యవసర విషయంగా ప్రకటించాలి ఆహార మార్కెట్‌లో టోకు వర్తకాన్ని ప్రధానంగా ప్రభుత్వం నిర్వహించాలి. ఉత్పత్తిదారునకు సబబైన ధర గ్యారంటీచేసి ఆహార ధాన్యాలను ప్రభుత్వమే కొని నిల్వచేయాలి ఆహార ధాన్యాల పంపకాన్ని సహకారసంఘాల ద్వారా, వినిమయదార్ల స్టోర్సు ద్వారా అమ్మించాలి" అని శ్రీ వీరేంద్రవర్మ తన తీర్మానంలో తెలియజేశారు ఇంచుమించు ఈనాడు భారతదేశంలోని అభివృద్ధికర రాజకీయ పక్షాలు ఆహార రంగంలో ఏ మార్పులు కోరుతున్నారో ఆ కోర్కెలను ఈ తీర్మానాలు ప్రతిబింబిస్తున్నాయి

### దొంగడబ్బును బైటకులాగాలి

గుజరాత్ సభ్యుడు రతిలాల్ తన్నా దొంగ డబ్బును బైటకు లాగడానికి తగు చర్య తీసుకోవాలని కోరుతూ తీర్మానం అందజేశారు.

ఈ నాడు అధిక ధరలకు వన్నుల ఎగవేతకు ఈ దొంగడబ్బు ప్రధాన కారణమవుతూందనీ దేశంలో ఆర్థిక సంక్షోభం దృష్ట్యా ఈ దొంగడబ్బు నైనదను అరికట్టి బైటకి లాగాలనీ ఇందులో తెలియజేశారు.

### బ్యాంకుల జాతీయకరణ

బ్యాంకుల జాతీయకరణ అవసరమంటూ శ్రీ కె వి రెడ్డి (ఆంధ్ర), శ్రీమతి సీతాదేవి (పంజాబ్) రెండు తీర్మానాలు ప్రతిపాదించారు.

ప్రపంచ పరిస్థితుల్లో వచ్చిన తీవ్రమైన పరిణామాలదృష్ట్యా భారత ప్రభుత్వం ఇంతవరకు అనుసరిస్తూ వచ్చిన విదేశాంగవిధానంలో గణనీయమైన మార్పులు అవసరమని శ్రీ తిరుమలమిశ్రా (బీహార్) తన తీర్మానంలో చెప్పారు. దేశం సైనికశక్తిని పెంచుకోవాలని యుక నేమ్మాతం జాగుచేయకుండా మనదేశం అణుబాంబులు తయారుచేసుకోనారంభించాలనీ ఆయన కోరారు.

దేశంలో మతతత్వపార్టీలను నిషేధించాలని కోరుతూ శ్రీ ఆబిదాలి (బొంబాయి) తీర్మానం ప్రతిపాదించారు మతతత్వాన్ని ప్రేరేపించే పత్రికలను పోషించడంగానీ, వాటికి ప్రభుత్వ ప్రకటన లివ్వడంగానీ కూడదని ఆయన మరో తీర్మానంలో కోరారు.

మతతత్వ ప్రచారం చేసే శక్తులను అదుపులో పెట్టేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలి ఆర్ యస్ యస్ జనసంఘ్ వంటి మతతత్వశక్తుల ప్రచారాన్ని నిరోధించేటందుకు కాంగ్రెస్ విద్యార్థులనూ యువజనులనూ సమీకరించాలి అని శ్రీ కె వి. రెడ్డి (ఆంధ్ర) మరో తీర్మానంలో చెప్పారు.

### రాజభరణాలు

మాజీ సంస్థాన పాలకులకు రాజభరణాలు ప్రత్యేక హక్కులు ఇచ్చే పద్ధతి పోషిస్తున్న వ్యవస్థ స్వభావానికి ప్రజాస్వామిక వ్యవస్థకు విరుద్ధం అందుకని ఈ మాజీ సంస్థానాధీశులు ప్రస్తుతం పొందుతున్న రాజభరణాలనూ పన్నుల మినహాయింపునూ రద్దుచేసేసమస్యను ప్రభుత్వం పరిశీలించాలి.

ప్రత్యేక పోలీసుబలగాలు కోర్టుల్లో హాజరు కానవసరం లేకుండా మినహాయింపులు మొదలైన ప్రత్యేకాధికారాలు వెంటనే రద్దుచేయాలి ఈ తీర్మానాన్ని రాజస్థాన్ సభ్యులొకరు పంపారు

### పరిపాలనా యంత్రం

ప్రస్తుత పరిపాలనా యంత్రాంగాన్ని వలస పాలకులు పూర్వమెప్పుడో తమ అవసరాలకు అనుగుణంగా రూపొందించారు దీనికి కాలదోషం పట్టింది, సోషలిస్టు ప్రణా

(మిగతా 7 వ పేజీలో)

## "సోవియట్ విధానాలలో మార్పు లేదు"

## క్రెమ్లిన్ సభలో సోవియట్ నాయకుడు బ్రెజ్నెవ్ ఉద్ఘాటన

### మాస్కో ఒప్పందాన్ని ప్రశంసిస్తూ ప్రసంగం

"ప్రతిదీ మానవుని కోసమే, ప్రతిదీ మానవుని శ్రేయస్సుకే" అనేదే సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నినాదమని, సోవియట్ పార్టీ ప్రథమ కార్యదర్శి బ్రెజ్నెవ్ ఉద్ఘాటించారు

సోవియట్ యూనియన్ విధానాలలో ఎట్టి మార్పు వుండబోదని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ నేడిక్కడ అక్టోబరు విప్లవోత్సవ సందర్భంలో క్రెమ్లిన్‌లో జరిగిన సభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు

ఆరువేలమందికిపై సోవియట్ ప్రముఖులూ వివిధ దేశాల కమ్యూనిస్టుపార్టీల సౌహార్ద ప్రతినిధులూ ఈ సమావేశంలో పాల్గొన్నారు. వేదికపైని సోవియట్‌పార్టీ అగ్రనాయకులూ ఆల్బేనియా మినహా తక్కిన సోషలిస్టుదేశాల ప్రతినిధివర్గాల నాయకులూ కూర్చున్నారు.

బ్రెజ్నెవ్ తన ప్రసంగంలో అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధపు ఒప్పందాన్ని ప్రశంసించారు

అమెరికా ఎన్నికల ఫలితాలను ప్రస్తావించి ఆయన అమెరికన్ ప్రజలలో అత్యధికులు ప్రపన్న యుద్ధాన్ని నిరసిస్తున్నట్లు నిర్ద్వంద్వంగా తేలిందన్నారు.

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభ జరుపవలసిన ఆవశ్యకతను ఆయన తన ప్రసంగంలో నొక్కి చెప్పారు.

సోషలిస్టు దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు, యితర ప్రేక్షకులు బ్రెజ్నెవ్ ప్రసంగానికి హర్షధ్వానాలు చేశారు.

విదేశ వ్యవహారాలకు సంబంధించినంతవరకు సోవియట్ యూనియన్ విధానాలలో ఎట్టి మార్పు వుండబోదని బ్రెజ్నెవ్ ఉపన్యాసం మరొకసారి స్పష్టం చేసినట్లు మాస్కోలోని పరిశీలకులు భావిస్తున్నారు

సోవియట్‌యూనియన్‌లోని ఆర్థిక వ్యవసాయ సమస్యలను మరింత వాస్తవికదృష్టితో పరిష్కరిస్తామని ఆయన తన ప్రసంగంలో తెలిపారు.

"మా పార్టీ జీవితంలో స్వచ్ఛమైన లెనినిస్టు పద్ధతులను పునరుద్ధరిస్తాము

ఆర్థికవ్యవహారాల నిర్వహణను మెరుగుపర్చడానికి హడావిడి తొట్రుపాటు లేకుండా జాగ్రత్తగా కొన్ని చర్యలు అమలు జరపడం తమ విధ్యుక్త ధర్మంగా మా పార్టీ కేంద్ర కమిటీ మా ప్రభుత్వమూ భావించుతున్నాయి '

వాడకంవస్తువుల నాణ్యాన్ని సరఫరాను అధికం చేయడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.

కొన్ని కష్టాలను తాము ఎదుర్కోవలసి వస్తుందన్న సంగతి తాము గ్రహించామని అందుకు కొంతకాలం పడుతుందని బ్రెజ్నెవ్ అన్నారు

బ్రెజ్నెవ్ నిబ్బరంగా, వినమ్రత ఉట్టిపడే విధంగా ప్రసంగించారు.

అణ్వస్త్రాల విస్తరణకు తాము వ్యతిరేకులమనీ సోషలిస్టు శిబిరంలోని దేశాలన్నిటిని రక్షించ గలిగిన అణ్వస్త్రశక్తి సోవియట్ యూనియన్‌కు కలదని బ్రెజ్నెవ్ పునరుద్ఘాటించారు

క్యూబా జోలికి పోవద్దని ఆయన అమెరికాను హెచ్చరించారు. తైవాన్ దీవిని చైనాకు అప్పగించాలని బ్రెజ్నెవ్ తన ప్రసంగంలో ఉద్ఘాటించారు

బ్రెజ్నెవ్ తన ప్రసంగంలో మొదటి 30 నిమిషాలు సోవియట్ ఆర్థిక విజయాలను వివరించారు.

"ప్రస్తుత పరిస్థితులలో ప్రపంచ యుద్ధం అనివార్యంకాదు. భూమండలంపై శాంతిని సుస్థిరంగా స్థాపించగలం శాంతి లక్ష్యాన్ని పటిష్ఠంచేయాలని సోవియట్ వాంఛిస్తున్నది అని బ్రెజ్నెవ్ వక్కాణించారు.

అమెరికా ప్రజలలో అత్యధికులు శాంతిని అభిలషించుతున్నారని అమెరికా అధ్యక్ష ఎన్నిక నిరూపించుతున్నది. అమెరికా యుద్ధోన్మాదుల ఓటమి ప్రపన్నయుద్ధ దుస్సాహసిక విధానాలకు అనుకూలురయినవారందరికీ తక్కని గుణపాఠమని బ్రెజ్నెవ్ అన్నారు.

## పతాక ఆవిష్కరణ

గుంటూరు, నవంబరు 7

"ఎన్నో కష్టాలు పడి, అశేష త్యాగాలుచేసి స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నాం దానిని రక్షించుకోవటుముమనందరి విధి అంతేకాదు తిండి బట్టా లేక బాధలుపడుతున్న కోట్లాది భారత ప్రజలకు సుఖమయ జీవిత సాధనకు మనం సదుం విగించాలి" అని నేడిక్కడ నెహ్రూ నగర్‌లో ఎ ఐ సి సి. సందర్భంలో కాంగ్రెస్ పతాకాన్ని ఆవిష్కరిస్తూ కామరాజ్ నాడార్ ఉద్బోధించారు

ఈ ఉత్సవానికి కేంద్ర హోం మంత్రి నందా సంజీవరెడ్డి అతుల్యఘోష్ కాంగ్రెసు కార్యవరసభ్యులు తదితర ముఖ్యులు హాజరయ్యారు

వందేమాతరం గేయానంతరం కామరాజ్ కాంగ్రెస్ పతాకాన్ని ఆవిష్కరించారు

కామరాజ్ తమిళ ప్రసంగాన్ని శ్రీ సంజీవరెడ్డి తెలుగులోకి అనువదించారు

కామరాజ్ తనప్రసంగంలో యింకా యిలా అన్నారు :

ప్రతిపౌరునికి తిండి, గుడ్డ పని విద్యా వైద్యసౌకర్యాలను కలిగించే సమాజస్థాపనకు కాంగ్రెస్‌పార్టీ దీక్ష వహించింది అటువంటి సమాజస్థాపన జరగనిదే మనం సాధించుకున్న స్వాతంత్ర్యానికి అర్థంలేదు

అశేష త్యాగాల ఫలితంగా గాంధీ నాయకత్వాన కాంగ్రెస్ స్వాతంత్ర్యం సాధించింది. స్వాతంత్ర్య సమరంలో ఆంధ్ర ప్రజలు గర్వించతగ్గ పాత్ర వహించారు. గుంటూరుజిల్లా పాత్ర చిరస్మరణీయమైనది. మిగతా ఆంధ్రులకు ఈ జిల్లా మార్గం చూపింది.

నిరుద్యోగం, పేదరికం నుండి మన ప్రజల విముక్తికోరే మనం స్వాతంత్ర్యంకోసం పోరాడాం. అశేష త్యాగాలు చేసి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవడానికి కృతనిశ్చయంతో పాటు పడటంతో పాటు స్వాతంత్ర్య ఫలాన్ని సాధించడానికి కృత నిశ్చయమైన ప్రయత్నాలు చేయాలి,

కోట్లాది భారత ప్రజలకు ఇంకా తిండి లేదు. నివాస వసతి లేదు విద్యా సౌకర్యం లేదు. ఈ సౌకర్యాల కల్పనకు ప్రయత్నించాలి అందుకే సోషలిజం మన లక్ష్యంగా నిర్ణయించుకున్నాం.

జెండా ఆవిష్కరణ అనంతరం మహాసభ పెండాలలో వర్కింగ్ కమిటీ సమావేశం ప్రారంభమయ్యింది.

~~శ్రీ [illegible] రెడ్డి~~

### స్వాగతోపన్యాసం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షులు అయిన శ్రీ పె తిమ్మారెడ్డి ఏ. ఐ. సి సి. సభ్యులకు స్వాగతం చెప్పుతూ, అర్ధశతాబ్ది పాటు దేశాన్ని ఉత్తేజపరచిన జవహర్‌లాల్ నెహ్రూ లేని మూర్తి లేకుండా జరుపుకొంటున్న మొట్టమొదటి అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశమిది అని అన్నారు.

తరువాత గుంటూరు పట్టణ చరిత్రను మూడు వేల సంవత్సరాల చరిత్రగల ఆంధ్రుల చరిత్రను, ఆంధ్ర ప్రజలు త్యాగనిరతిని గురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు :

దేశ స్వాతంత్ర్యోద్యమంలో ఆంధ్రప్రజలు గణనీయమైన పాత్ర నిర్వహించినందుకు మేమెంతో సంతోషిస్తున్నాము. అయితే సుమారు 15 సంవత్సరాల క్రితం దేశాభివృద్ధికై పండిట్‌జీ ప్రారంభించిన మహోజ్జ్వల ఉద్యమంలో మేము ఆదేపాత్రే నిర్వహించలేకపోతున్నందుకు అటువంటి సంతోషమూ సంతృప్తిపొందలేకపోతున్నాము మాది చాల సంపన్నమైన రాష్ట్రమే అయితే మాప్రకృతిసంపద నిజమైన భాగ్యంగా మార్చగల సాధనాలు మాకు లేవు."

సోవియట్ నాయకత్వంలో మార్పు అమెరికా అధ్యక్ష ఎన్నికలు, చైనా అణుబాంబు పాటవ పరీక్ష మొదలగు అంతర్జాతీయ పరిణామాలను గురించి కూడ శ్రీ తిమ్మారెడ్డి తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ ఇలా అన్నారు :

ప్రపంచంలోని వివిధప్రాంతాలలో వచ్చిన మార్పులేమైనా ప్రపంచానికి పంచశీల సూత్రాలను ప్రసాదించి తన జీవితాన్ని మాతృభూమి విముక్తికి ప్రపంచ శాంతి స్థాపనకు అంకితం చేసిన జవహర్‌లాల్ ఆశయాలకు విజయం చేకూరుతుందని ఆశిస్తున్నాను "

కైరో అలీన దేశాల మహాసభను గురించి ప్రస్తావించి మన దేశ ప్రతినిధివర్గం అనేక సమస్యల పరిష్కారానికై అక్కడ చేసిన కృషికి గర్విస్తున్నాము"అని అన్నారు

గాంధీ నెహ్రూ సిద్ధాంతాల ప్రాతిపదికపై రూపొందింపబడిన భారత విధానాలు సవ్యమయినవని కైరో మహాసభ నిరూపించినదని అన్నారు.

## రష్యా - చైనాల ఐక్యత ప్రాధాన్యం: చైనా నాయకుల సందేశంలో ఉద్ఘాటన

హాంకాంగ్ నవంబరు 6

చైనా, సోవియట్ కమ్యూనిస్టు పార్టీల మధ్య సన్నిహిత సమైక్యత సాధించబడగలదని చైనా ప్రజలు గాఢంగా కాంక్షిస్తున్నారని చైనానాయకులు మావో సేటుంగ్, లిషావ్ చీ చూ తే చౌ-ఎన్-లై లు సోవియట్ నాయకులు బ్రెజ్నెవ్ కోసిగిన్ మికోయాన్‌లకు పంపిన సందేశంలో పేర్కొన్నారు

47 వ అక్టోబరు విప్లవోత్సవాల సందర్భంలో చైనా కమ్యూనిస్టుపార్టీ తరపున చైనా ప్రభుత్వం తరపున చైనానాయకులు సోవియట్ నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం సంపారని నవ చైనా వార్తా సంస్థ నేడు ప్రకటించింది

ఆ సందేశంలో ఇలా పేర్కొన్నారు:

చైనా విప్లవం అక్టోబరు విప్లవం కొనసాగింపుగానే చైనా ప్రజలు అదినుంచి భావిస్తూవచ్చారు చైనా సోవియట్ పార్టీలు, ఉభయదేశాలు, రెండు మహాజాతులు మార్క్సిజం లెనినిజం, కార్మికవర్గ అంతర్జాతీయత 1957 డిక్లరేషన్, 1960 స్టేట్‌మెంటులలోని విప్లవకర సూత్రాల ప్రాతిపదికపై సన్నిహితంగా సమైక్యమై, మన ఉమ్మడి శత్రువును ప్రతిఘటించి మన ఉమ్మడి లక్ష్యాన్ని ముందుకు తీసుకుపోగలరని చైనా ప్రజలు గాఢంగా కాంక్షిస్తున్నారు. '

ఆ సందేశంలో ఇంకా ఇలా ఉంది:

మన ఐక్యత ఎంత దృఢతరంగా ఉంటుందో అంతగా ప్రపంచ విప్లవ ప్రజలు సంతోషం పొంగి పొరలుతుంది, అంతగానే మన శత్రువులు భీతిల్లుతారు

"చైనా సోవియట్ ప్రజలమధ్య శాశ్వతమైన అభేద్యమైన స్నేహం వర్ధిల్లు గాక అనే ప్రకటనతో సందేశం ముగిసింది

చైనా విదేశాంగమంత్రి చెన్‌యీ సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికోకు సందేశంపంపుతూ హృదయపూర్వక అభివందనలు తెలిపారు.

అత్యున్నత లక్ష్యమయిన ప్రపంచ శాంతిని పరిరక్షించటంలోను స్థాపించటంలోను సోదర సోవియట్ ప్రజలు నూతన విజయాలను పొందగలరనే ఆశాభావాన్ని చెన్‌యీ వ్యక్తంచేశారు

### రాష్ట్రపతి, ప్రధాని శాస్త్రి సందేశాలు

అక్టోబరు విప్లవ దినోత్సవ సందర్భంలో సోవియట్ అధ్యక్షులు మికోయాన్‌కు హృదయపూర్వకమైన శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్రపతి రాధాకృష్ణ సందేశం పంపారు ఇప్పుడు సోవియట్, భారత దేశాల మధ్య గల స్నేహ, సహకార సంబంధాలు మరింత అభివృద్ధి చెందగలవన్న ఆకాంక్షను ఆ సందేశంలో రాష్ట్రపతి వ్యక్తం చేశారు

సోవియట్ ప్రధాని కోసిగిన్‌కు ప్రధాని శ్రీ శాస్త్రి మరొక శుభాకాంక్ష సందేశం పంపారు

## కేరళలో కాటకపరిస్థితినిసృష్టించిన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు

### కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితిచే విమర్శ

తిరువనంతపురం నవంబరు 6

నేడిక్కడ సమావేశమైన భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి కేరళలో ఆహార పరిస్థితి విషమించటం పట్ల ఆందోళన వ్యక్తంచేస్తూ రాష్ట్రంలోని ఆహార పరిస్థితిని మెరుగుపర్చటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుతమ అసమర్థతను ప్రదర్శించాయని తీవ్రంగా విమర్శిస్తూ తీర్మానించింది

రాష్ట్రంలోని పట్టణాలన్నింటిలోనూ రేషనింగు ప్రవేశపెట్టి గోధుమ, బియ్యం సంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించి నప్పటికీ ఇంతవరకు ఆచరణలో సాధ్యపడలేదు కాగితాలమీద లెక్కల ప్రకారం రేషనింగ్ ప్రవేశపెట్టి నాలు రోజులైనా ఇంతవరకు గోధుమల పంపిణీ జరగటం లేదని జాతీయ సమితి తీర్మానంలో పేర్కొన్నది.

రాష్ట్రమంతటా ఆహార కొరత ఏదో ఒక రూపంలో స్పష్ట మౌతున్నది వ్యాపారులు ధాన్య వ్యాపారాన్ని నిర్వీర్యంచేశారు. పట్టణాలలో ఆహార ధాన్యాలు దొరకడం లేదు గ్రామీణ ప్రాంతాలలో ధాన్యపు ధరలు మిన్నుముట్టుతున్నాయి అని తీర్మానం తెల్పింది.

మిగులు రాష్ట్రాలలో ధాన్యం సేకరించి వెంటనే బియ్యాన్ని కేరళ రాష్ట్రానికి సరఫరా చేయాలని జాతీయసమితి కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది. రేషనింగ్ యంత్రాంగాన్ని సక్రమంగా అమలు జరిగేటట్లు చూడటానికి ప్రజాప్రతినిధులతో అన్నిస్థాయిలలో కమిటీలు ఏర్పాటుచేయాలని జాతీయ సమితి డిమాండు చేస్తున్నది.

~~[illegible]~~ సమస్యపై ప్రజాకోర్కెల సాధించుకునేందుకు గాను, పటిష్టమైన ఐక్యమాల్ని నిర్మించేందుకు అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాలకు జాతీయసమితి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించింది.

ధాన్యపు నిల్వలపై ఎట్టి కంట్రోల్‌ను విధించకుండా కనిష్ఠ ధరలను నిర్ణయించటం వల్ల ఆహార ధాన్యాల ధరలను అదుపులో పెట్టటంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని సమితి తీర్మానించింది.

## ప్రదేశ్ కమ్యూనిస్టు మహాసభకు డాంగే వస్తున్నట్లు వార్త

తిరువనంతపురం, నవంబరు 6

గుంటూరులో నవంబరు 18 నుంచి 22 వరకు జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ మహాసభకు పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్ ఏ డాంగే కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ చండ్ర రాజేశ్వర రావుగార్లు హాజరవు తున్నారు.

శ్రీ రాజేశ్వరరావుగారు 18 వ తేదీనుంచీ శ్రీ డాంగే 21, 22 తేదీలలోను మహాసభలో పాల్గొంటారు.

◆◆◆

## వాలంటీరు వేషంలో పోలీసులు

నెహ్రూ నగర్ నవంబరు 7

ఉక్కు టోపీలు ధరించిన పోలీసులు ఎ.ఐ.సి సి సమావేశం ప్రాంగణం బయట, వాలంటీరు వేషాలలో ప్రాంగణం లోపల వున్న పోలీసులు రదీ మహా ఎక్కువగా వుంది.

వాలంటీర్ల పేర పోలీసుల్ని రిక్రూట్ ~~చేయటం [illegible]~~ టీరు దుస్తులలోవున్న కొందరు పోలీసుల్ని విశాలాంధ్ర విలేకరి గుర్తుపట్టి ఏమిటిది "అని అడిగితే వారు మాదే ముందండీ అని సమాధానం చెప్పారు ఇక సి.ఐ.డి. శాఖ సిబ్బంది సంగతి చెప్పేపనిలేదు (వి. వి)

◆◆◆

దక్షిణ రొడీషియా ప్రధాని స్మిత్ త్వరలో లండన్ రావచ్చునని బ్రిటిష్ వర్గాలవారి ద్వారా తెలుస్తున్నది.

## దక్షిణాఫ్రికా నాయకుల ఉరితీత

ప్రిటోరియా నవంబరు 6

జాత్యహంకారి వెర్వోర్డుప్రభుత్వం నేడు ప్రిటోరియా జైలులో ముగ్గురు దక్షిణాఫ్రికా జాతీయ నాయకులను ఉరితీసింది

వైసలీ మిని విల్సన్ ఖయాంగా, జినా మెల్ ఒకాబూలు ముగ్గురికీ లోగడ విధించిన మరణ శిక్షను నేడు అమలు జరిపారు ఈ మరణ శిక్షకు వ్యతిరేకంగా ప్రపంచమంతటా పెద్ద ఆందోళనోద్యమం జరిగినప్పటికీ వెర్వోర్డు ప్రభుత్వం తన పాశవిక చర్యను మానుకోలేదు

### దక్షిణాఫ్రికాలో మరొకరికి మరణశిక్ష

ప్రిటోరియం నవంబరు 6

ఫ్రెడరిక్ జాన్ హారిస్‌కు నేడిక్కడ మరణ శిక్ష విధించారు. జూలై 24 వ తేదీన జోహన్స్‌బర్గ్ రైలు స్టేషన్‌లో బాంబుపెట్టి పేల్చారని నేరాన్ని దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఆయనపై బనాయించింది.

### రష్యాలో కోటి టన్నుల అదనపు పంట

మాస్కో, నవంబరు 6

సోవియట్ యూనియన్ చరిత్రలోనే అపూర్వమైనరీతిలో ఈ ఏడాది అధిక పంటలు పండాయి

నేటివరకు సోవియట్ యూనియన్ ప్రభుత్వానికిచేరిన ఆహారధాన్యాలు మొత్తం 6 కోట్ల 53 లక్షల టన్నులు బాగాపంటపండిందనుకొన్న 1962 లో సోవియట్ ప్రభుత్వం వ్యవసాయ క్షేత్రాలనుంచి ఖరీదుచేసిన ఆహారధాన్యం మొత్తం 5 కోట్ల 66 లక్షల టన్నులు మాత్రమే

విభిన్న సాంఘిక వ్యవస్థలున్నా యుగోస్లావియా - రష్యాలమధ్య సామాన్య చాలా వుందని ఢిల్లీలోని యుగోస్లావియా రాయబారి బొంబాయిలో అన్నారు.

వాతావరణం.

### మద్రాసు సమీపంలో వాయుగుండం

### వచ్చే 12 గంటలలో తుఫాను ప్రమాదం

మద్రాసు, నవంబరు 7

మద్రాసుకు 200 మైళ్ళు తూర్పుగా బంగాళాఖాతంలో నేటి మధ్యాహ్నం 1½ గంట వేళ పెద్ద వాయుగుండం ఏర్పడింది ఈ వాయుగుండం పడమటగా ప్రయాణంచేసి మద్రాసు సమీపంలో తీరాన్ని చేరవచ్చునని నేడిక్కడ వెలువడినప్రత్యేక వాతావరణప్రకటనలోవుంది

దీనివల్ల మద్రాసు నగరంలో భారీవర్షంతో పాటు వచ్చే 12 గంటలలోగా 90-100 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీయవచ్చు. మద్రాసు నగరానికి ఆలలతాకిడి కూడా సంభవమని ఈ ప్రకటనలోవుంది.

నిన్న మధ్యాహ్నంనుండి మద్రాసులో ఎడతెరిపి లేకుండా వర్షం పడుతున్నది, నేటి ఉదయానికి 10 సెంటీమీటర్లవరకూ వర్షంపడింది.

భారీవర్షం, ఈదురుగాలి వల్ల నిన్న నగరములో సాధారణ నిత్య కార్యక్రమాలకు అంతరాయం కల్గింది. రవాణా సౌకర్యాలు నిలిచిపోయినందున ఆఫీసులకు వెళ్ళేవారు విద్యార్థులు చాలా ఇబ్బంది పడ్డారు పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయి, పూరియిండ్లవారు నిర్వాసితులయ్యారు

పెనుగాలికి వేళ్ళతోపాటు పెల్లగిలిన ఒక పెద్దచెట్టు రోడ్డుమీద వెళుతున్న ఆర్ టి సి. బస్సుమీద పడింది, అయితే ఎవరికీ ప్రమాదం జరగలేదు

నాగపూర్‌కు మద్రాసునుండి వెళ్ళవలసిన విమానం బయలుదేరలేదు బెంగుళూరు, కోయ బత్తూరులకు విమానం సర్వీసు రద్దయ్యింది, సింగపూర్ నుండి రావలసిన బోయింగ్ విమానాన్ని బొంబాయికి మరలించారు

మద్రాసునుంచి బయలుదేరవలసిన రైళ్ళు ఆలస్యంగా బయలుదేరాయి

**గుంటూరు ఏ.ఐ.సి.సి. సభలు :**

# ధాన్యంటోకువ్యాపారజాతీయకరణ ఆహారసంక్షోభపరిష్కారానికితొలిచర్య

అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశం గుంటూరులో ప్రారంభమైంది.

దేశంలోనూ, కాంగ్రెసుపార్టీలోనూ నేడు ప్రధానంగా మూడు అంశాలు చర్చనీయాంశాలుగా ఉన్నాయి

రోజు రోజుకు తీవ్రతరమౌతున్న ఆహార సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకుంటుందా లేదా అనేది మొదట సమస్య.

చైనా అణుబాంబు పరీక్ష చేసినమీదట, భారతదేశంకూడా అణుబాంబు తయారీకి పూనుకోవాలనే వాదనను కాంగ్రెసు వెలుపల, లోపల మితవాదశక్తులు ప్రచారం చేస్తున్నారు మరికొందరు స్వంతంగా అణుబాంబు తయారు చేసుకోనక్కర లేకుండానే అమెరికా అణుబాంబు సాయం తీసుకుంటే సరిపోతుందంటున్నారు. ఈ వాదనల్లో ఏదినెగ్గినా భారత ప్రభుత్వ తటస్థ వైదేశికనీతి పూర్తిగా దెబ్బతింటుంది కనుక ఈ సమస్యపై అఖిలభారత కాంగ్రెసు కమిటీ ఏ వైఖరి అవలంబిస్తుందనేది రెండో ప్రశ్న

ఇటీవల జరిగిన జాతీయాభివృద్ధి సమితి 21 వేల 500 కోట్ల పరిమితిగల నాలుగో ప్రణాళిక ముసాయిదాను ఆమోదించింది ప్రణాళిక నడక గతంలోవలె సాగితే, రోజురోజుకు ఆర్థిక వ్యత్యాసాలు తగ్గకపోగా హెచ్చుతాయన్నది అనుభవైకవేద్యం. కనుక ప్రభుత్వం బ్యాంకుల జాతీయంవంటి గుత్త వ్యతిరేక చర్యలు తీసుకుంటేనేగాని, ప్రణాళికా ఫలితాలు ప్రజలకు లభ్యంకావు ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించే విషయమై ఒక అనధికార తీర్మానం గుంటూరు సమావేశంలో ప్రతిపాదించబడే సూచనలున్న దృష్ట్యా ఈ అంశం కూడా ప్రాధాన్యం వహిస్తున్నది.

కనుక ఈ మూడుసమస్యలపై కాంగ్రెసు వాదులు, ముఖ్యంగా కాంగ్రెసులోని అతివాద భావాలుగలవారు అవలంబించే వైఖరిని ప్రజలు శ్రద్ధగా పరిశీలించగలరు.

అక్టోబరు ఆఖరువారంలో ఢిల్లీలో జరిగిన ఆహార మంత్రులు, ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రసంగిస్తూ కేరళలో నవంబరు 1 నుండి చట్టబద్ధ రేషనింగ్ ప్రవేశపెట్టాలని కలకత్తా బొంబాయి, తదితర ముఖ్య నగరాలలో వచ్చే సంవత్సరం జనవరి నుండి చట్టబద్ధ రేషనింగును ప్రవేశపెట్టాలని, లక్షమందికిపైబడిన జనాభాగల పట్టణాలలో అనధికార రేషనింగ్ ప్రవేశపెట్టాలని ప్రధాని శాస్త్రి సూచించారు.

రేషనింగ్ అవసరమనే వాదాన్ని కాంగ్రెసు కార్యవర్గం స్థూలంగా ఆమోదించింది కాని అంతిమ నిర్ణయాన్ని గుంటూరు సమావేశానికి వాయిదా వేసింది.

కాగా చట్టబద్ధ రేషనింగ్ ప్రతిపాదనకు దాదాపు రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ వ్యతిరేకంగా ఉన్నారు. బిహారు, ఆంధ్ర వంటి రాష్ట్రాల మంత్రులు, తమ భూస్వామ్య వర్గాలలోగల సుస్థిర సంబంధాలవలన, మహారాష్ట్ర తదితర ముఖ్యమంత్రులు చట్టబద్ధ రేషనింగ్ ప్రవేశపెడితే ఆ పథకాన్ని జయప్రదం చేయటానికి అవసరమైన సహాయాన్ని కేంద్రం ఇస్తుందో లేదో అనే అనుమానం కొద్దీ వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు

## కేరళలో దుస్థితి

నవంబరు 1 నుండి కేరళలో చట్టబద్ధ రేషనింగ్ అవసరమని ప్రధాని శాస్త్రి సూచించగా కేరళలో ప్రారంభమయింది. అనధికార రేషనింగ్ అదైనా ముఖ్య నగరాలలోనూ, జిల్లా కేంద్రాలలోనూ మాత్రమే ప్రారంభమైంది. తాలూకా కేంద్రాలకు, గ్రామీణ ప్రాంతాలకు నవంబరు 15 కల్లా అనధికార రేషనింగ్ విస్తరింప చేయాలని ప్రభుత్వ పథకం.

ఈలోగా కేరళ ఆహారపరిస్థితి మరింత తీవ్రమైంది. తిరువనంతపురం జిల్లాలోని పెక్కు తాలూకాలలో ప్రజలు ఆహారం అందించాలనే కోర్కెపై తాలూకాఫీసుల ఎదుట పైకాయింపు ప్రదర్శనలు ప్రారంభించారు రాష్ట్రమంతటా వెన్వెంటనే అనధికార రేషనింగ్ ప్రవేశపెట్టాలని, పొరుగు రాష్ట్రాలనుండి ధాన్యం వెంటనే పంపే ఏర్పాటు చేయాలని కేరళ యస్. యస్. పి. అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరన్ ఒక ప్రకటన చేశారు

కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే ప్రధానమంత్రి శాస్త్రికి, కేంద్ర ఆహారమంత్రికి టెలిగ్రాములద్వారా రాష్ట్రంలోని తీవ్రసంక్షోభాన్ని తెలియజేశారు రేషన్ దుకాణాలలోగాని ఇతరత్రాగాని ధాన్యం దొరకటం లేదని కనుక కేంద్ర ప్రభుత్వ నిల్వలనుండి, ఇతర రాష్ట్రాల నుండి వెన్వెంటనే ధాన్యాన్ని దిగుమతి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం చేతుల్లో తగినంత సరుకులేనిదే అనధికార రేషనింగ్ సైతం జయప్రదంకాదని కేరళ అనుభవం తెలియజేస్తున్నది.

18 లక్షల మంది ప్రజలకు ఇప్పటికి అనధికార రేషనింగ్ కార్డులు ఇచ్చినట్లు ప్రభుత్వం చెబుతున్నది కాని వీరిలో బహుకొద్దిమందికి మాత్రమే షాపులలో బియ్యం దొరుకుతున్నది మిగతా ప్రజలగోడు ఆలించేవారులేరు.

రాష్ట్రం మంతటా అనధికార రేషనింగ్ ప్రవేశపెడితే, మొత్తం 85 లక్షల మందికి రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం బియ్యం సరఫరా చేయవలసివుంటుంది.

బెంగుళూరులో అనధికార రేషనింగ్ ప్రారంభమైంది.

నవంబరు 15 కల్లా మద్రాసు నగరంలో అనధికార రేషనింగ్ ప్రవేశపెట్టటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. కాని ఈ లోగా ప్రతి రోజూ మద్రాసులో బియ్యం దుకాణాల వద్ద ప్రజలు గుంపులు గుంపులుగా పడికాపులు కాస్తున్నారు. కొన్ని హోటళ్ళు భోజన విభాగాలను మూసివేశాయి

టోకు ధాన్య వ్యాపారాన్ని ప్రభుత్వం వెన్వెంటనే స్వాధీనం చేసుకోకపోతే అనధికార రేషనింగ్ సైతం అమలుజరుగదు

ఈ వాస్తవం అనుక్షణమూ వ్యక్తమౌతూనే ఉంది

కాని కేంద్రం ప్రభుత్వం ఇంకా వెనుకాడుతూనే వుంది

ఆహార మంత్రి సుబ్రహ్మణ్యం కోయంబత్తూరులో మాట్లాడుతూ రేషనింగ్ సమస్యపై గుంటూరులో చర్చలుమాత్రం జరుగుతాయని. అంతిమ నిర్ణయం నవంబరులో జరిగే ముఖ్య మంత్రుల సమావేశంలో తీసుకోబడుతుందన్నారు

ఈ ధోరణి ధాన్యం నిల్వదారులకు కొత్త ఉత్సాహం ఇస్తున్నది.

ధాన్యం వర్తకుల సంఘాధ్యక్షుడు హపీం ప్రేంజీ ఒక ప్రకటనచేస్తూ రేషనింగ్ ప్రవేశపెడితే దేశానికి అరిష్టాలెక్కువ అవుతాయని బెదిరించారు.

ధాన్యం వర్తకుల బెదిరింపులకు ప్రభుత్వం లొంగకుండా లేక ప్రజలకు తిండిపెట్టే బాధ్యతను ఇప్పటికైనా చేపడుతుందా ?

## పరిమిత చర్యలకు సైతం రాష్ట్రాల వ్యతిరేకత

రేషనింగ్ బాధ్యతను స్వీకరించటం ఇష్టంలేని రాష్ట్రముఖ్యమంత్రుల్లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతకృపలానీ ఒకరు. గుంటూరు ఏ ఐ సి సి సమావేశంలో సైతం రేషనింగ్ సమస్యపై చర్చజరగదనీ ఆహారమంత్రి సుబ్రహ్మణ్యం విదేశాలకు వెళ్ళి తిరిగివచ్చిన తర్వాత మరో నెలరోజులు పిమ్మట ఈ విషయమై చర్చ జరుగుతుందనీ ఆమె ఎంతో సంతృప్తితో ప్రకటన చేశారు

నెలరోజుల తర్వాత కొత్తపంట మార్కెట్లోకి బాగా ప్రవేశిస్తుందని అప్పటికి ఆహార సంక్షోభం దానంతటదే పరిష్కారమౌతుందని తద్వారా తమ బాధ్యత తీరిపోతుందని ఆమె ఉద్దేశ్యం

వేరుశనగనూనె ఎగుమతులపై గుజరాత్ ప్రభుత్వం లోగడ విధించిన నిషేధాలను గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ మెహతా తొలగించారు ఈ నిషేధాలను తొలగించనే గాని, తాము నూనె వ్యాపారాన్ని చేయబోమని గుజరాత్‌లోని నూనె వ్యాపారస్తులంతా సమ్మె చేయగా, స్వతంత్రపార్టీ ఆసమ్మెకు బాహాటంగా తోడ్పడిన విషయం విదితమే కనుక స్వతంత్రపార్టీ, నూనె వ్యాపారుల ఒత్తిడికి రాష్ట్ర మంత్రివర్గం లొంగి ఈ చర్య తీసుకున్నదని స్పష్టం.

ఢిల్లీలో జరిగిన ఆహార మంత్రుల సమావేశంలో ఒకరాష్ట్రముఖ్యమంత్రి(తనరాష్ట్రం)లో ప్రభుత్వమూ, టోకు వ్యాపారస్తులూ ఒప్పందానికి వచ్చారని. కనుక రేషనింగ్ అక్కరలేదని అన్నారు. ఆ ముఖ్యమంత్రి అంతకు ముందే కాంగ్రెసు ఎన్నికల నిధికిగాను రాష్ట్రంలోని దొంగవ్యాపారులనుండిలక్షలధనం వసూలు చేసుకున్నారు

మరోరాష్ట్రంలో రాష్ట్ర కాంగ్రెసులో మెజారిటీ సంపాదించేందుకై ఒక కాంగ్రెసు నాయకుడు నిల్వదారులనుండి విరాళాలు పోగు చేయటం ప్రారంభించాడు.

ఇలాంటి మంత్రులను దొంగనిల్వదారులపై ఆర్డినెన్సు ప్రయోగించి కంట్రోళ్ళు అమలు జరపమని అడిగినా, కౌరవ యుద్ధంలో అర్జునుడు భీష్మ ద్రోణాదులనుచూసి ఈ బంధువర్గంమీద బాణా శిలా వదలను అని వెనుకాడినట్లు వెనుకాడక ఏంచేయగలరు అని మరో రాష్ట్ర కాంగ్రెసు నాయకుడు వ్యాఖ్యానించాడు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ బల రామిరెడ్డి అత్యంత 'ఆశాభావంతో' ప్రకటనలు చేస్తున్నారు

నాలుగునెలల వరిపంట ఇప్పటికే మార్కెట్లోకి వస్తున్నదని నవంబరు 15 తర్వాత ఎంత ధాన్యమైనా పొరుగు రాష్ట్రాలకు ఆంధ్ర ఎగుమతి చేయగలుగుతుందని అంటున్నారు

మంత్రిగారు ఈ ప్రకటన చేస్తున్నసమయం లోనే విశాఖజిల్లా నుండి 'మాకు ఆహార ధాన్యాలు లేవు వెంటనే సరఫరా చేయండి'అనే ఆర్తనాదం వెలువడ్డది. వెన్వెంటనే తూర్పు గోదావరి నుండి 50 లారీల ధాన్యం అందిస్తే తప్ప తీవ్ర పరిస్థితులేర్పడతాయని స్థానిక ప్రముఖులు తంతులు పంపుతున్నారు.

ఈ సంవత్సరం ఆంధ్ర, పొరుగు రాష్ట్రాలకు 8½ లక్షల టన్నులను ఈ పాటికే ఎగుమతిచేసింది. డిసెంబరు ఆఖరుకు మరో 50 వేల టన్నులు ఎగుమతి అవుతాయని అంచనా.

కాని ఎంత ధాన్యం ఎగుమతైనా, కేరళ, మద్రాసు, మైసూరులలో ఆహార కొరత తీరటంలేదు. ఆంధ్రలోని పెక్కు ప్రాంతాలలో సైతం ఆహారకొరత సాగుతూనే ఉన్నది అన్నిచోట్లా దొంగనిల్వదారులు పోటీ మార్కెట్టును నిర్వహించటమే ఇందుకుకారణం.

మిగులు రాష్ట్రాలనుండి, తరుగు రాష్ట్రాలకు స్వేచ్ఛగా సరుకు రవాణాచేస్తే పరిస్థితి బాగుపడుతుందని కేంద్ర ప్రభుత్వం కల్పించిన భ్రమలు ఏనాడో బద్దలైనాయి.

## ఆర్డినెన్సు జారీ

దొంగ నిల్వదారుల అక్రమ చర్యలను అరికట్టేందుకు రాష్ట్రపతి ఒక ఆర్డినెన్సు జారీ చేశారు

ఈ ఆర్డినెన్సు ననుసరించి జీవితావసర వస్తువుల చట్టాన్ని ఉల్లంఘించిన దొంగనిల్వదారులకుగాని, వారికి తుమ్మక్కయిన ప్రభుత్వోద్యోగులకుగాని 1 ఏడాది వరకు జైలు శిక్ష, 2 వేల రూపాయలవరకు జరిమానాలను విధించవచ్చు ఈ ఆర్డినెన్సును ఎక్కడికక్కడ అమలు జరపటానికి ప్రత్యేక మేజిస్ట్రేట్లను రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా నియమించవచ్చు.

2 వేలకంటే హెచ్చు జరిమానా నెలరోజుల కంటే హెచ్చుకైదు శిక్ష విధించబడిన సందర్భాలలో మాత్రమే అప్పీలు చేసుకొనే హక్కు నిందితునికి ఉంటుంది.

దొంగ నిల్వదారులను అదుపులో పెట్టే యత్నంలో ఈ ఆర్డినెన్సు జారీ ఒక ముందడుగు అని స్పష్టంగా చెప్పవచ్చు కాని ఆర్డినెన్సును అమలు జరపవలసిన బాధ్యతగల రాష్ట్ర ప్రభుత్వాలు, హెచ్చుగా, భూస్వామ్య వర్గాలతోనూ, దొంగ నిల్వదారులతోను మిలాఖతు అయి, వారికి లొంగుబాటు ప్రదర్శిస్తున్న దృష్ట్యా, ఈ ఆర్డినెన్సు ఎంతవరకు అమలు జరుగుతుందనే అనుమానం సహజంగానే ఏర్పడుతుంది

ధాన్యం వ్యాపార కార్పొరేషన్ నిర్మాణానికి సంబంధించిన వివరాలను కేంద్ర ప్రభుత్వం రూపొందించింది

100 కోట్ల మూలధనంతో సరుకు కొనుగోలుచేసే ఈ సంస్థ ప్రధాన కార్యాలయం మద్రాసులో ఉంటుంది. ఈ కార్పొరేషన్ ధాన్యవ్యాపారంలోనేగాక పంచదార వనస్పతి ఉప్పు ఎరువులువంటి వస్తువుల వ్యాపారంలో కూడా ప్రవేశించే హక్కు దానికి కలిగి ఉంటుంది

కాని ఈ పరిమితచర్యలకు కూడా రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి

కనుక, ఆర్డినెన్సులు జారీచేసి ధాన్య వ్యాపార కార్పొరేషన్ ఏర్పరచి, రేషనింగ్ అమలుజరుపుతామని ప్రకటనలు చేసినంత మాత్రాన ఫలితం లేదు.

ఈ అరకొర చర్యలతోనూ, బెదిరింపులతోనూ, ఆహార సంక్షోభం పరిష్కారంకాదు దొంగ వ్యాపారులు గుత్త వ్యాపారుల ప్రభావంనుండి బైటపడి, ప్రజలకు తామిచ్చిన వాగ్దానాలను అమలు జరపటానికి కాంగ్రెసు ప్రభుత్వాలు ముందుకు వస్తాయా, రావా అనేదే సమస్య

ఆవిధంగా కాంగ్రెసు మంత్రివర్గాలపైన కాంగ్రెసులోని అతివాద భావాలుగలవారు, వత్తిడి తేగలుగుతారా అనేదే ప్రశ్న

## అణుబాంబు తయారీ పోటీకై మితవాదవర్గాల ఆరాటం

విదేశాంగ విధానంపై గుంటూరు సమావేశంలో ముఖ్యమైన చర్చలు జరుగనున్నవి.

చైనా అణుబాంబును పేల్చిన దృష్ట్యా, భారతదేశంకూడా అణుబాంబులను తయారు చేసుకోవాలనే వాదన వినిపిస్తున్నది.

భారత అణుశక్తి కమీషన్ అధ్యక్షుడైన శ్రీ భాభా ఇటీవల రేడియోలో ప్రసంగిస్తూ, పది కిలో టన్నుల ప్రేలుడు శక్తిగల 10 వేల టన్నుల టి యన్ టి బాంబును 17½ లక్షల ఖర్చుతో తయారు చేయవచ్చునని, అణుబాంబులతో తిరిగి దాడిచేయగల శక్తి సంపాదించటమే శక్తివంతమైన ఆత్మరక్షణా పద్ధతి అని అన్నారు

అణుశక్తి కమిషన్ అధ్యక్షుడైన భాభా ఇట్టి ప్రకటన చేయటం అత్యంత ప్రమాదకరం, అభ్యంతరకరంకూడా భారత దేశాన్ని అమెరికా సైనిక కూటమిలోకి ఈడ్చటానికి తోడ్పడే దుష్ప్రచారం ఇది.

ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు ఇటీవల ఒకసభలో మాట్లాడుతూ భారతదేశం వెంటనే అణుబాంబుల తయారీకి పూనుకోవాలి అన్నారు.

జనసంఘం నాయకులు చైనా అణుబాంబు ప్రయోగం జరిపిన మర్నాటినుంచీ ఇట్టిప్రచారం ప్రారంభించిన విషయం విదితమే

కేంద్రమంత్రి పాటిల్ ఇంతకంటె ప్రమాదకరమైన మరో వాదనను ప్రచారంచేస్తున్నారు మనంతటమనం అణుబాంబులను తయారుచేసుకోవటం కష్టమని, కనుక అమెరికా అణుబాంబు సహాయం స్వీకరించాలని ఆయన అంటున్నారు

బిర్లా వంటి గుత్తపెట్టుబడిదారులు ఈ వాదనను బలపరుస్తున్నారు భారతదేశంలో అమెరికా రాయబారి చెస్టర్ బౌల్సు న్యూఢిల్లీలో కొందరు కాంగ్రెసు నాయకులను కలుసుకొని, స్వంత అణుబాంబు తయారీ అనవసరమని, అణుబాంబుల సహాయం అమెరికా చేస్తుందనీ వివరించినట్లు తెలుస్తున్నది.

అమెరికన్ కాంగ్రెసులో సభ్యుడైన క్లారెన్సు లాంగ్ నవంబరు 3 న, వాషింగ్టన్‌లో ఒక ప్రకటన చేస్తూ అమెరికా అస్త్రాలను, అణుబాంబు సహాయం స్వీకరించక, స్వంతంగా అణుబాంబులను తయారు చేయాలని భారతదేశం ప్రయత్నిస్తే, భారతదేశానికి చేసే ఆర్థిక సహాయాన్ని అమెరికా నిలిపి వేయవలసి వస్తుందని బెదిరించారు.

అణుబాంబు తయారీపై, దేశంలోని మితవాద వర్గాలవారే రెండు రకాల వాదనలు చేస్తున్నారు.

భారతదేశమే అణుబాంబు తయారుచేసుకోవాలనేది ఒక వాదన.

ఆ శ్రమ లేకుండా అమెరికా అణుబాంబు సాయాన్ని తీసుకోవాలనేది మరొక వాదన

మొదటివాదనను జనసంఘంవంటి అభివృద్ధి నిరోధకపార్టీలు ప్రచారం చేస్తుండగా, రెండో వాదనను కాంగ్రెసులోనిమితవాద శక్తులకు నాయకుడైన పాటిల్‌వంటివారు స్వతంత్రపార్టీ వంటి అభివృద్ధి నిరోధక పార్టీలుప్రచారం చేస్తున్నాయి

భారతదేశమే అణుబాంబు తయారుచేసుకోవటం అంటే ప్రణాళికలకు స్వస్తి చెప్పటమే అవుతుంది తటస్థ విదేశాంగ విధానాన్ని విసర్జించి అణుబాంబు తయారీపందెంలో పాల్గొనటం అవుతుంది ఇది ఆత్మహత్యాకరమైన ప్రయత్నం

భారతదేశమే అణుబాంబు తయారుచేసుకోవాలనే వాదనను రక్షణమంత్రి చావన్ ప్రధానమంత్రి శాస్త్రిగారలు తమ ప్రసంగాలలో ఖచ్చితంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది సుదావహం,

కాని, అమెరికా అణుబాంబు సహాయం తీసుకోవాలని మెల్లమెల్లగా అమెరికా సైనిక కూటమివైపు మొగ్గుచూపాలని పాటిల్‌లాంటి కాంగ్రెసు నాయకులు, స్వతంత్రపార్టీ చేస్తున్న సూచనలను, ఇస్తున్న సలహాలను మాత్రం వీరు ప్రస్తావించటంలేదు.

ఇది అత్యంత ప్రమాదకరం.

చైనా అణుబాంబు పరీక్షను బెదురుగా చూపి మెల్లమెల్లగా భారత తటస్థ విదేశాంగ విధానాన్ని ప్రక్కదారిన పట్టించాలని పాటిల్ లాంటివారు ప్రయత్నిస్తున్నారు. సోవియట్ నాయకత్వ మార్పుల ఫలితంగా ఇక ముందు సోవియట్‌పై భారతదేశం ఆధారపడరాదని వీరంటున్నారు

అక్టోబరు 24 న బొంబాయిలో భారత జాతీయ వర్తక మండలి సమావేశంలో ప్రసంగిస్తూ, పాటిల్ ఇలా అన్నారు: 'చైనా అణుబాంబు ప్రయోగం కృశ్చేవ్ నిష్క్రమణ ఒకేసారి జరిగాయి ప్రపంచ పరిణామాలలో ప్రమాదకర చిహ్నాలు గోచరిస్తున్నాయి'

## శ్రీమతి ఇందిరాగాంధీ స్పష్టీకరణ

ఈ ధోరణికి వ్యతిరేకంగా ఇటీవలనే మాస్కోనుండి తిరిగివచ్చిన శ్రీమతి ఇందిరా గాంధీ భారతదేశ పట్ల సోవియట్ వైఖరిలో ఏట్టిమార్పూ ఉండబోదని స్పష్టంచేస్తూ పదేపదే ప్రకటనలను చేశారు భారతదేశానికి ఆర్థిక, సైనిక సహకారం, ఇదివరకటివలె కొనసాగటమేగాక, మరింతగా హెచ్చే అవకాశం ఉన్నదనికూడా శ్రీమతి గాంధీ వివరించారు.

చైనా సోవియట్‌లో వచ్చిన మార్పులను సాకుగా తీసుకొని భారత విదేశాంగ విధానాన్ని మరింత మితవాదంవైపు మళ్ళించాలని, అణుబాంబు పరుగుపందెంలో భారతదేశంకూడా పాల్గొనాలనే వత్తిడి, గుంటూరులో జరిగే కాంగ్రెసు కమిటీ చర్చలలో తప్పక లేగలదు

ఈ వత్తిడిని తట్టుకొని భారతప్రభుత్వ తటస్థ విదేశాంగ విధానం మూలసూత్రాలను పునరుద్ఘాటించటమేకాక, మరింత ముందుకు తీసుకుపోయేందుకు కృషిజరగవలసి ఉంటుంది.

చైనా అణుబాంబు పరీక్ష వలన చైనాకు అదనంగా చేకూరిన మిత్రులులేరు. చైనా శక్తివంతమైన రాజ్యంగా రూపొందిందనే గుర్తింపు తద్వారా కొంతభయం కొన్ని దేశాలలో ఏర్పడి ఉండవచ్చు కాని ఈనాటి ప్రపంచంలో బలప్రదర్శనద్వారా, ఇతర దేశాల అండదండలు చేకూరవు చిత్తశుద్ధితో సూత్రబద్ధమైన ప్రాతిపదికపై శాంతి తటస్థ విధానాలకు కట్టుబడి ఉండటమే నిజమైన ఆత్మరక్షణ.

కనుక అణుబాంబు తయారీ వ్యామోహాన్ని అమెరికా అణుబాంబు సాయం తీసుకోవాలనే ప్రమాదకరమైన ధోరణిని గుంటూరు సమావేశం ఖచ్చితంగా తిరస్కరించవలసి ఉంటుంది.

## స్వదేశీ, విదేశీ గుత్త వర్గాలతో మంత్రుల లాలూచీ

ప్రణాళికల ఫలితంగా, ఆర్థిక వ్యత్యాసాలు తగ్గకపోగా హెచ్చుతున్నాయి స్వదేశీ, విదేశీ గుత్తవర్గాలకు ఇతోధిక సౌకర్యాలను కల్పించాలనే ధోరణిని కేంద్ర ఆర్థిక మంత్రి కృష్ణమాచారిలాంటివారు, తదితరులు అనేక సందర్భాలలో ప్రదర్శిస్తున్నారు.

విదేశీ గుత్తవర్గాలకు ప్రభుత్వం ప్రదర్శించే లొంగుబాటుకు సంబంధించిన తాజా ఉదాహరణలు కొన్ని ఇటీవలనే వెల్లడైనాయి.

పశ్చిమ జర్మనీ ప్రభుత్వం భారత దేశంలో స్థాపించే ఏ పరిశ్రమనైనా భారతదేశం భవిష్యత్తులో జాతీయం చేయదలిస్తే ఆ పరిశ్రమలకు నష్ట పరిహారం చెల్లించవలసిన పద్ధతిని, మొత్తాన్ని, నిర్ణయించే అధికారం పశ్చిమ జర్మనీ ప్రభుత్వానికే ఉండాలని ఆప్రభుత్వం షరతు విధించింది అవమానకరమైన ఈ షరతును భారత ప్రభుత్వం ఆమోదించింది. ఇట్టి షరతులను ఆమోదించటమంటే నయావలస విధానాన్ని మనం ఆహ్వానించటమే అవుతుంది. విదేశీ ప్రయివేటు పెట్టుబడులకు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్రను కల్పించటమే అవుతుంది.

బ్రిటిష్ పెట్టుబడిదారులపట్ల మన ఆర్థిక మంత్రిగారి మమకారాన్ని గురించిన మరొక ఉదంతం వెల్లడైంది.

మద్రాసులో స్థాపించదలచిన నూనెశుద్ధి కర్మాగారానికి ఇరానియన్ నూనెకంపెనీ సహాయం స్వీకరించాలనా, లేక బ్రిటిష్ పెట్టుబడిదారులకు చెందిన బర్మాషెల్ కంపెనీ సహాయం తీసుకోవలెనా అని దీర్ఘ కాలం చర్చలు జరిగాయి.

ఇరానియన్ కంపెనీ సహాయం తీసుకోవలెనని నూనెశాఖ మంత్రి కబీర్ వాదించగా బ్రిటిష్ కంపెనీ ఐన బర్మాషెల్ కంపెనీ సహాయం తీసుకోవాలని ఆర్థికమంత్రి వత్తిడి తేసాగాడు తన శాఖలో ఆర్థికమంత్రి అనవసరంగా జోక్యం కల్పించుకుంటున్నారని కబీర్ ప్రధాని శాస్త్రికి ఒక లేఖ వ్రాసినట్లు కూడా తెలుస్తున్నది.

చివరకు ఇరానియన్ కంపెనీతో ఒప్పందం కుదిరింది. కాని బర్మాషెల్ కంపెనీని ఆర్థిక మంత్రి వదలలేదు హాల్దియాలో స్థాపించనున్న నూనె శుద్ధి కర్మాగారంలో బర్మాషెల్ కంపెనీకి ప్రవేశం కల్పించాలని ఆర్థికమంత్రి యత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

బర్డ్ అండ్ కంపెనీ అనే విదేశీసంస్థ చట్టానికి విరుద్ధంగా పెద్దమొత్తున విదేశీ మారకాన్ని నిల్వచేసినట్లు ఇటీవల వెల్లడైంది. కాని కేవలం 67 వేల రూపాయల స్వల్ప జరిమానాతో ఆ కంపెనీని ఆర్థికమంత్రి వదలివేశారు

ఇందుకు కారణం లేకపోలేదు,

బర్డ్ అండ్ కంపెనీకి లాభం కలిగించే దృష్టితో బొగ్గు ధరలను లోగడ కృష్ణమాచారి పెంచారు ఆ సందర్భంలో బర్డ్ అండ్ కంపెనీ యజమానులతో కృష్ణమాచారికి ఒక సమావేశానికి ఏర్పాటుచేసిన వెనుకటి ఆడిటర్ జనరల్ చాందా వ్రాసిన ఒక లేఖ ప్రతిని ఇటీవలనే కమ్యూనిస్టు సభ్యుడు గోవిందన్ నాయర్ రాజ్యసభలో ప్రదర్శించారు పాపం ఆర్థికమంత్రి ఏమనగలరు తెల్లబోయారు.

విదేశీ, స్వదేశీ గుత్తవర్గాలకు కాంగ్రెసు మంత్రులకు గల సన్నిహితసంబంధాల కిది ఒక ఉదంతం మాత్రమే.

కనుక గుత్త ధోరణులకు వ్యతిరేకంగా, పోరాడాలంటే ఆ ధోరణులతో పెనవేసుకుని ఉన్న కాంగ్రెసు నాయకుల పట్లకు వ్యతిరేకంగా కాంగ్రెసులోని అతివాదులు తీవ్రంగా పోరాడవలసి ఉంటుంది.

తటస్థ విదేశాంగ విధానాన్ని విసర్జించి, అణుబాంబు పోటీలో పాల్గొనాలనే వర్గాలే, ఆహార సమస్యపై కంట్రోళ్ళను రేషనింగును వ్యతిరేకిస్తున్నారు. టోకుధాన్యవ్యాపారం ప్రభుత్వం స్వీకరించరాదంటున్నారు. బ్యాంకుల జాతీయకరణవంటి గుత్త వ్యతిరేక చర్యలను ప్రతిఘటిస్తున్నారు

కాంగ్రెసులోని ఈ అభివృద్ధి నిరోధక వర్గాలకు వ్యతిరేకంగా కాంగ్రెసులోని అతివాద శక్తులు శక్తివంతమైన ప్రతిఘటనచేయగలవా? కాంగ్రెసు వెలుపలగల ప్రజాతంత్ర శక్తులతో చేతులు కలిపి ఐక్యపోరాటాలకు, ఉద్యమానికి సంసిద్ధత వెలిబుచ్చగలుగుతాయా?

ఈ ప్రశ్నలకు సరియైన సమాధానాల కొరకు ప్రజలు, ప్రజాతంత్రవాదులు గుంటూరులో జరుగుతున్న కాంగ్రెసు కమిటీ సమావేశ చర్చలను శ్రద్ధగా పరిశీలించగలరు

బలరామమూర్తి

# ఇటలీలో గుత్తపెట్టుబడిదారీ వ్యతిరేకసంఘటన నిర్మాణం

**గత సెప్టెంబరులో బెర్లిన్‌లో జరిగిన ప్రథమ అంతర్జాతీయ కమ్యూనిస్టుసంస్థ శతవార్షికోత్సవంలో పాల్గొనటానికి వచ్చిన ఇటలీ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గ నాయకులు శ్రీ ఎమిలియో సెరెనీని 'న్యూ ఏజ్' విలేకరి అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ సమస్యలపై అడిగిన ప్రశ్నలకు ఆయన యిచ్చిన సమాధానాలు దిగువ పొందుపరచబడ్డాయి. సెరెనీ ఇటలీ కమ్యూనిస్టు పొలిటికల్ బ్యూరో సభ్యుడు, మార్క్సిస్టు తత్వవేత్త ఇటలీ పార్లమెంటు సభ్యుడు**

(ప్రశ్న : ఇటలీలో గుత్త పెట్టుబడిదారీ వ్యతిరేక సంఘటనను నిర్మించడంలో మీరు గడించిన అనుభవం నుండి నేర్చుకోవాలని భారతదేశంలోని కమ్యూనిస్టులం చాలా కుతూహలపడుతున్నాము. మీ దేశంలోని గుత్త పెట్టుబడిదారీ వ్యతిరేక ఐక్య సంఘటన స్వభావ స్వరూపాలెటువంటివి ?

సెరెనీ : గుత్త పెట్టుబడిదారీ విధానం ప్రభుత్వ గుత్తపెట్టుబడిదారీ విధానం వీటి దుష్ట లక్షణాల ప్రభావంవల్ల ఇటలీ ప్రజల జాతీయ ప్రయోజనాలు దెబ్బ తిన్నాయి ఈ కారణాన ఐక్య సంఘటనను విస్తరింప చేయడానికి అందులోనికి గుత్త పెట్టుబడిదారులకు సామ్రాజ్యవాదులకు వలసవాదులకు వ్యతిరేకంగానూ శాంతియుత సహజీవనం కోసం, ప్రజా స్వామ్యం కోసం సోషలిజం కోసం ప్రజా కార్యాచరణకు పూనుకొన్న శక్తులను ఆకర్షించడానికి నూతన అవకాశాలు మాకు లభించాయి.

1956 లో జరిగిన ఎనిమిదవ మహాసభచే ఆమోదింపబడిన ఇటలీ కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం ఏమి చెప్పుతున్నదంటే మా ప్రజా స్వామిక సామాజిక నవనిర్మాణానికి చోదకశక్తిగా కార్మిక వర్గాన్ని, సేద్యపు కూలీలను మాత్రమే కాక శ్రమజీవులైన రైతాంగమూ పాటూ కొత్త శక్తితో పాల్గొంటున్న మధ్య తరగతి ప్రజలు పట్టణ ప్రజలు మేధావులూ వీరినిగూడా చోదకశక్తిగా పరిగణించదాలి గుత్త పెట్టుబడిదారీ విధానవ్యతిరేక పోరాటాల్లోనికి తీసుకరావలసి దానికి వీలున్న గుత్త పెట్టుబడిదారేతర బూర్జువావర్గంకూడా కొంతవుంది.

ఈ సంఘటన వృద్ధిచెంది, తన జాతీయ కర్తవ్యాలను నెరవేర్చేకొద్దీ యావత్తు ప్రజలు గుత్త పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా విప్లవ స్థితికి వస్తారు. సంఘటనలోనికి ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు సమీకృతులవుతారు. సాంఘిక వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు కొనితేగల క్రియాశీలమైనశక్తిగా ఈ సంఘటన రూపొందుతుంది

* * *

(ప్రశ్న : ఇటలీ ఎన్నికల్లో విస్పష్టమైన విధంగా వామపక్షం వైపు మొగ్గు వచ్చినట్లు మేము గమనించాము ఈ మొగ్గులోని ముఖ్యాంశాలను వివరిస్తారా?

సెరెనీ : గత ఎన్నికలను బట్టిగా పరిశీలిస్తే మాకు 80 లక్షల ఓట్లు రావడానికి కారణం ప్రజలలో ముఖ్యంగా ఉత్తర ఇటలీలోని పెద్ద పారిశ్రామిక కేంద్రాలలోని కార్మిక వర్గంలోకి మా పార్టీ చొచ్చుకుని విస్తరించడమేనని తెలుస్తుంది. ఈ కేంద్రాలలో లోగడ మా పార్టీ పలుకుబడిలో కొంత స్తబ్దత వుండేది రాజ్యాంగ యంత్ర సంబంధమైన సంస్కరణల కోసము గుత్తపెట్టుబడిదారీ వ్యతిరేక సంస్కరణల కోసం ఇటలీ కమ్యూనిస్టు పార్టీ నడిపిన పోరాటాల మూలంగా ఉత్తర ఇటలీలోని ఈ స్తబ్దతను తొలగించ గలిగాము. తక్షణ సంస్కరణల కోసం జరిగే పెద్ద ప్రజా పోరాటాలు విజయవంతం కావటానికి స్పష్టమైన విశిష్టమైన అవకాశాలు ఏర్పడ్డాయి

ఈ పోరాటాలకు సోషలిస్టు దృక్పథాన్ని జోడిస్తున్నాము రాజ్యాంగయంత్రంలో తక్షణ సంస్కరణల కోసం మేము జరిపే పోరాటాలను చూసి కొందరు హేళన చేస్తున్నారు మార్క్సిస్టు లెనినిస్టు లెన్నటికీ ప్రజల తక్షణ కోర్కెలను విస్మరించరాదు

మేము బాగా పురోగమించిన మరొకరంగం మధ్యతరగతి రైతాంగం వ్యవసాయ కార్మికులలోను పేదవ్యక్తులలోను చాలకాలంనుండి ఇటలీ కమ్యూనిస్టుపార్టీకి నిర్ణాయకమైన పలుకుబడి వుంది మతవాదులకు, క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీకి మధ్యతరగతి రైతాంగం సాంప్రదాయకమైన పునాదిగా వుండేది.

ఈ రంగంలోనూ మాకు అనుకూలమైన మొగ్గు వచ్చింది వెనుకబాటుకు వీలున్న మా వంటి గుత్త పెట్టుబడిదారీ వ్యతిరేక వ్యవసాయ సంస్కరణలకోసం మేము సాగించిన పోరాటాలూ ఇందుకు కారణం. ప్రధానంగా మేము తీసుకరాగల మొగ్గులివి.

* * *

(ప్రశ్న : ప్రభుత్వ యంత్రాంగంలో సంస్కరణలు తీసుకరావలెననే మీ విధానాన్ని చైనా నాయకులు రివిజనిస్టు పెడధోరణి అని అంటున్నారు ఈ విధానం మూలంగా ఇటలీ కమ్యూనిస్టుపార్టీ పలుకుబడి బాగా కోల్పోతుందని చైనా నాయకులు తమ 7వ, 8 వ వ్యాఖ్యలలో గట్టిగా చెప్పారు ఇందుకు మీరేమంటారు?

సెరెనీ : మా రాజకీయ పంథాను చైనా నాయకులు అంగీకరించరని మాకు తెలుసు రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకోనేందుకు, ఇటలీ సమాజం ప్రజాస్వామ్య సోషలిస్టు పరివర్తన చెందేటందుకు, గుత్త పెట్టుబడిదారీ వ్యతిరేక రాజ్యాంగ సంస్కరణలకై పోరాటంముందు అవసరం మా ఈ రాజకీయ విధానాన్ని విధానంలో మార్పును చైనా కామ్రేడ్లు అంగీకరించరని మాకు తెలుసు

మా రాజకీయ విధానంతో వారు బాహాటంగా తమ అనంగీకారాన్ని వ్యక్తం చేసిన మొదట్లోనే ఇటలీ నిర్దిష్ట పరిస్థితుల్ని పరిశీలించడానికి తమ పార్టీ తరఫున ఒక ప్రతినిధివర్గాన్ని పంపమని కోరాం మా రాజకీయ విధానం వెనుకగల అవగాహనను, మా రాజకీయప్రచారం ఆందోళనోద్యమం పట్ల ఇటలీ ప్రజలు ప్రదర్శించుతున్న వైఖరిని ప్రత్యక్షంగా చూడటానికి అటువంటి ప్రతినిధివర్గాన్ని పంపితే మంచిదని సూచించాం కాని ఇంత వరకు చైనాపార్టీ అటువంటి ప్రతినిధి వర్గాన్ని పంపలేదు చైనా నాయకులే గనుక మా సహేతుక ప్రతిపాదనలు వినటానికి శ్రద్ధవహించివుంటే మేము పంపమన్న ప్రతినిధి వర్గాన్ని వారు పంపివుంటే, మా దేశంలో వున్న రాజకీయ పరిస్థితిని అర్థం చేసుకోవడానికి వీలయ్యేది ఫలితంగా మా రాజకీయ విధానం తేలిగ్గా వారికి మింగుడుపడేది.

మేము ప్రజల్లో పలుకుబడిని కోల్పోతున్నామన్నమాట వాస్తవంకానేకాదు గత సాధారణ ఎన్నికలలో ఇదివరకటికంటే 10 లక్షల ఓట్లు ఇటలీ కమ్యూనిస్టుపార్టీకి అదనంగా వచ్చాయి, నూతన ప్రాంతాలలోకి, వర్గాలలోకి మాపార్టీ పలుకుబడి విస్తరించింది ప్రజలలోనూ, ప్రజాఉద్యమాలలోనూ మాపలుకుబడి క్రమంగా పెరుగుతూంది ఇది వాస్తవం ఇటలీలో మా ప్రత్యర్థులయిన క్రిస్టియన్ డెమొక్రట్లు కూడా ఇటీవల జరిగిన వారి పార్టీమహాసభలో అంగీకరించారు. మా ప్రత్యర్థులు అంగీకరించిన సత్యాన్నిసైతం చైనా వారు అంగీకరించక పోవటం మాకు విచారాన్ని కల్గిస్తున్నది

* * *

(ప్రశ్న : అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీల మహాసభను జరపడానికి ఇటలీపార్టీ ఎందుకు వ్యతిరేకిస్తున్నది ? మహాసభ జరగటం ఆలస్యమయిన కొద్దీ జాతీయ పార్టీలలో అంతర్జాతీయ ఉద్యమాలలో చీలికలు ఎక్కువవుతాయే ప్రమాదాన్ని మీరు కానటంలేదా? అదే చైనా వారి ఆశయంగా కన్పించటం లేదా?

సెరెనీ : మీ మొదటి ప్రశ్న సరైందికాదు. అంతర్జాతీయ కమ్యూనిస్టు వర్కర్ల పార్టీల మహాసభకు ఇటలీ పార్టీ వ్యతిరేకించడంలేదు అటువంటి అంతర్జాతీయ సమావేశాలన్నింటిలో మా పార్టీ పాల్గొంటున్నది ఉభయ పార్టీల మధ్య అంతకంటే ఎక్కువ పార్టీల సమావేశాలు – ప్రాంతీయ మహాసభలు – అలాగే అంతర్జాతీయ మహాసభ జరుపుకోవటం మన అభిప్రాయానుభవాలను పరస్పరం తెలియపరచుకోవడానికి సమిష్టి కార్యక్రమాన్ని రూపొందించుకోవడానికి సరియైన పద్ధతి అంతర్జాతీయ శ్రామిక వర్గ ఉద్యమ సాధారణ సమస్యలపై ఒకరి అనుభవాన్ని మరొకరు తెలుసుకోవడానికి ఇదిసరియైనపద్ధతి

ప్రస్తుత పరిస్థితిలో, ముఖ్యంగా వెంటనే ప్రపంచ కమ్యూనిస్టు, వర్కర్ల పార్టీ మహాసభ జరిపే విషయంలో మాకు కొన్ని అనుమానాలున్నాయి ప్రపంచ పార్టీల మహాసభ ఐక్యం ఫలితంగాకాక ప్రపంచకమ్యూనిస్టుఉద్యమంలో అలాగే ఆయాదేశాల కమ్యూనిస్టుపార్టీలలో చీలికలు వచ్చే ప్రమాదాన్ని నివారించటం. కాని, ప్రస్తుత పరిస్థితిలో 1960 లో మాదిరిగా ఒక సాధారణ ప్రకటనరూపంలో ప్రపంచ ఉద్యమంలో ఐక్యత తీసుకరావటం సాధ్యమని మేము విశ్వసించటం లేదు

అటువంటి సూత్రీకరణలు నిజమైన విభేదాలను ఆపుచేయలేవని అనుభవం ఋజువు చేసింది చీలికలు పోవాలని మేము కోరుతున్నాం, అది మన కర్తవ్యం, చీలికలు కాని సూత్రాలు, ఐక్యత ప్రకటనలు కాని, ఏదో ఒక పార్టీని బహిష్కరించటమో, ఖండించటమో కాని సాధారణ సూత్రం కాదు

అందువల్లనే ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంపై తమ విధానాన్ని రుద్దాలనుకునే చైనా వైఖరిని మేము ఆమోదించం తమ వైఖరిని కాదన్నవారిని రివిజనిస్టులని, బూర్జువా లోకలని ఇంకా ఏమో అని వారంటున్నారు

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ అనుభవానికి మార్గదర్శి మేము సమకూర్చుతాము. అయితే ఏదో ఒక పార్టీయొక్క ప్రతి అనుభవం అన్ని దేశాలకు, అన్ని పరిస్థితులలో సరిపోతుందని మేము అనం అంతర్జాతీయ ఉద్యమంలో చీలికకు కారణమయిన అంశాలను కుదిరిపెట్టడానికి మార్గాన్ని మనం కనుగొనాలి మన నిజమైన శత్రువులు సామ్రాజ్యవాదులు, వలసవాదులు గుత్త పెట్టుబడిదార్లకు వ్యతిరేకంగా అన్నిశక్తులను ఏకం చేయాలి అందుకు వీలుగా ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయిలలో అవసరమయిన చొరవను ప్రదర్శించాలి.

అటువంటి చొరవను ప్రదర్శించడంవల్ల చైనాపార్టీ అలాగే ఇతర పార్టీలను సమిష్టి పోరాటంలోకి తీసుకు రాగలుగుతాం. మన దారి ప్రతి సమిష్టిలక్ష్యాల సాధనలో వారు ఎవరి వంతు కర్తవ్యాన్ని వారు నిర్వర్తించగలుగుతారు

సోవియట్ పార్టీ 20 వ మహాసభ చూపించిన దారిలో ఈ లక్ష్యం సాధ్యమని మేము పూర్తిగా విశ్వసిస్తున్నాం శాంతి, సహజీవన విధానాన్ని నమ్ముతున్నాం. శాంతియుత సహజీవనమంటే పెట్టుబడిదారీ ఉన్నట్లు ఇప్పటి పరిస్థితి యథాతథంగా వుండాలనటం కాదని స్పష్టంగా తెలియచేస్తున్నాం. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 22 వ మహాసభలో 1960 ప్రపంచ పార్టీల మహాసభ నిర్ణయాలలో మరింత స్పష్టీకరించబడిన నయా వలసవాదానికి, సామ్రాజ్యవాదానికి, వలస విధానానికి వ్యతిరేకంగా, ప్రతి దేశంలో గుత్త పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాడి సాధ్యమయినంత త్వరలో ప్రజాస్వామ్యం, సోషలిజం కమ్యూనిజాలను సాధించటం సాధ్యమని మేము దృఢంగా నమ్ముతున్నాం. ప్రపంచ పార్టీల మహాసభను ఏర్పాటు చేయటం పట్ల మా వైఖరి టోగ్లియాట్టి మెమొరాండంలో పేర్కొన్నాం.

టోగ్లియాట్టి మెమొరాండం ఇదివరకే విశాలాంధ్ర అక్టోబరు 25 వ తేదీ సంచికలో ప్రచురించాం. (సం॥)

(ప్రశ్న : కామ్రేడ్ సెరెనీ చాలా సూటిగా సమాధానాలు యిచ్చినందుకు అభినందనలు నా ఈ చివరిప్రశ్నకు కూడా సమాధానం చెప్ప కోరను కుంటున్నాను

ఒక కమ్యూనిస్టుపార్టీ మరో సోదరపార్టీలో చీలిక తీసుకువచ్చిన్న నూతన పరిణామాన్ని గురించి మీ అభిప్రాయం ఏమిటి?

సెరెనీ: చీలికలు తెచ్చే అన్ని కార్యకలాపాలను మేము తీవ్రంగా ఖండిస్తాం. అంతర్జాతీయంగా చైనాపార్టీ నాయకులు చీలికలు పెట్టే కార్యక్రమాలు సాగించినప్పటికీ, టోగ్లియాట్టిపై వ్యక్తిగతంగా దాడిచేసినప్పటికీ ఇటలీ పార్టీ ఐక్యతను విచ్ఛిన్నంచేయటంలో కృతకృత్యులు కాలేకపోయారు. టోగ్లియాట్టి మృతి సందర్భంలో వ్యక్తమయిన బాధ దుఃఖం మా పార్టీ ఐక్యతకు అంతర్జాతీయ సంఘీభావానికి చిహ్నం.

చైనానాయకుల ప్రోత్సాహంతో సాగే విచ్ఛిన్న చర్యలను మేము తీవ్రంగా ఖండిస్తాం, భారత కమ్యూనిస్టు పార్టీతో సహా యితర సోదర పార్టీల విషయంలో అయినా మా వైఖరి అదే

సోదర పార్టీల అంతరంగ వ్యవహారాలలో జోక్యం కలిగించుకోకపోవటం సోదర పార్టీల మధ్య పరస్పర సంబంధాలకు సహకారానికి, ఐక్యతకు పునాది

ఈ సూత్రాన్ని ఇటలీపార్టీ పాటిస్తున్నది. సోదర పార్టీలన్నింటితోనూ తన సంబంధాల విషయంలో చైనాతోసహా ఇదే వైఖరిని అవలంబిస్తోంది.

## సోవియట్ చైనాల మధ్య సంబంధాలు

### మెరుగవుతున్నందుకు ఇటలీ పార్టీ సంతృప్తి

రోమ్ నవంబరు 8

సోవియట్ యూనియన్, చైనాల మధ్య సంబంధాలు మెరుగవుతున్న సూచనలపట్ల ఇటలీ కమ్యూనిస్టుపార్టీ నేటి రాత్రి సంతృప్తిని వ్యక్తం చేసింది.

25 మంది సభ్యులుగల పార్టీ కార్యవర్గ సమావేశానంతరం ఒక ప్రకటన వెలువడింది.

కృశ్చేవ్ రాజీనామాకు గల కారణాలు, ముఖ్యంగా ఈ మధ్య దశలో ఆయన కావించిన కార్యకలాపాలపై సాగిన విమర్శలో కన్పించుచున్నాయని ఆ ప్రకటనలో ఉంది.

20 వ మహాసభతో ప్రారంభమయిన విదేశాంగ విధానాన్ని అభివృద్ధి పరచటంలోను మెరుగుపరచటంలోను కామ్రేడ్ కృశ్చేవ్ చేసిన నిర్మాణాత్మక కృషి విస్మరించబడలేదు

ఈ మధ్య ఆయన కార్యకలాపాలలో పొడచూపిన దోషాలకు ఆయన ఆరోగ్యం క్షీణించటం కారణమయి వుండవచ్చునని ఆ ప్రకటనలో ఉంది.

## కృశ్చేవ్ లోపాలు

### మితిమీరిన వ్యక్తిగత చర్యలేనని ఫ్రెంచి పార్టీ తీర్మానం

పారిస్, నవంబరు 8

కృశ్చేవ్ యొక్క లోపాలు ప్రధానంగా మితిమీరిన ఆయన వ్యక్తిగత పని విధానాలకు సంబంధించినవని ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ నేడొక తీర్మానంలో వివరించింది

ముఖ్యంగా సోవియట్ ఆంతరంగిక విధానంపై దాని దుష్ఫలితాలు పొడచూపాయని ఆ తీర్మానం తెలిపింది.

మాస్కో సందర్శించి వచ్చిన ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గ నివేదికను కేంద్రకమిటీ ఆమోదించింది సోవియట్ నాయకులతో ప్రతినిధివర్గం జరిపిన సంభాషణలపట్ల కార్యవర్గం సంతృప్తిని వ్యక్తం చేసింది. రెండు పార్టీలకుగల పరస్పర విశ్వాసాన్ని ఆ సంభాషణలు దృఢీకరించాయి అని కేంద్ర కమిటీ పేర్కొంది.

## సోవియట్ ఉపాధ్యక్షుడు ఢిల్లీ రాక

న్యూఢిల్లీ నవంబరు 8

మాస్కోనుండి కాంబోడియా వెళ్తూ రేపు శనివారం ఉదయం సుప్రీం సోవియట్ ప్రసీడియం డిప్యూటీ చైర్మన్ ఎన్ జి. ఇగ్నటోవ్ ఢిల్లీలో మూడు గంటలసేపు ఆగుతారు.

వీరు ఢిల్లీలో వున్న ఈ కొద్ది సమయంలో రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణను కలుసుకుంటారు

రాజఘాట్ శాంతి వనాలకువెళ్ళి మహాత్మా గాంధీ, జవహర్‌లాల్‌నెహ్రూ సమాధులపై పుష్పగుచ్ఛాలు వుంచి, వారికి తమ శ్రద్ధాంజలి ఘటిస్తారు.

## ఈజిప్టుఉపాధ్యక్షుడు మాస్కో పయనం

### రష్యా 47 వ విప్లవ వార్షికోత్సవంలోపాల్గొనుటకు

కైరో నవంబరు 8

రష్యా 47 వ విప్లవ వార్షికోత్సవంలో పాల్గొనటానికి ప్రత్యేక మాస్కో విమానంలో అరబ్ రిపబ్లిక్ ప్రధమ ఉపాధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ అబ్దుల్ హకీమ్ అమర్ నేడిక్కడి నుండి బయల్దేరి మాస్కో వెళ్ళారు

## జపాన్‌కు నూతన భారత రాయబారి

న్యూఢిల్లీ నవంబరు 8

అలీఘర్ ముస్లిం విశ్వ విద్యాలయ వైస్‌ఛాన్సలర్ శ్రీ బి ఎఫ్ హెచ్ బి. త్యాబ్జీ జపాను దేశానికి, భారత రాయబారిగా నియమితులైనారు.

వీరు తమ రాయబార పదవిని 1965 మార్చిలో స్వీకరిస్తారని భావింపబడుతూ వున్నది.

## మార్షల్ చెన్‌యీ మాస్కో వెడతారా ?

కైరో నవంబరు 8

చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్‌యీ ఆఖరు క్షణంలో తన కార్యక్రమాన్ని మార్చుకొని గతరాత్రి సరాసరి పెకింగ్‌కు బయలుదేరి వెళ్ళడాన్నిబట్టి బహుశా ఆయన మాస్కో వెళ్ళవచ్చునని ఊహాగానాలు బయలు దేరాయి.

చౌ ఎన్ లైతో పాటు మార్షల్ చెన్‌యీ కూడా మాస్కోలో సోవియట్ నాయకులతో జరిగే సిద్ధాంత చర్చలలో పాల్గొంటారని ఇక్కడ ఊహిస్తున్నారు.

---

నవంబరు 8-వ తేదీనాడు [illegible] 1248 మంది విద్యార్థులను ప్రభుత్వం జైళ్ళ నుండి విడుదల చేసింది.

చర్చా వేదిక:

# భారత కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంత రంగంలో చొరవ, సాహసాన్ని ప్రదర్శించాలి

## నూతన శకంలోని తాజా పరిణామాలను గాఢంగా అధ్యయనం చేయాల్సిన ఆవశ్యకత

**భారతకమ్యూనిస్టుపార్టీ సిద్ధాంత రంగంపై సమర్పించనున్న ముసాయిదాలో చేర్చవలసిన మరికొన్ని అంశాలగురించి రచయిత యీ వ్యాసంలో చర్చించారు పార్టీ ఎక్కువ స్వతంత్ర ధోరణిని ప్రదర్శించాలని నూతన పరిణామాల అధ్యయనం చేసి సాహసంతో పురోగమించాలని సూచించారు వివిధ పార్టీల మధ్య సంబంధాలకు కొన్ని సూత్రాలను రూపొందించాలని స్వతంత్ర వైఖరి అవలంబించుతూనే ప్రధాన అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో భాగంగానే ఉండాలనీ పునరుద్ఘాటించుతున్నారు**

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో సిద్ధాంత వివాదం అనేక దశలను అధిగమించింది. చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన్ని 1957 1960 మాస్కో ప్రకటనలను ఉల్లంఘించినందుకు ఖండించడం ఇంతకు పూర్వపు దశ. మాస్కో ప్రకటనల విధానాన్ని నిజంగా నిలబెట్టింది తామేననే చైనావారి వాదనను బట్టబయలు చేయాలి

ఈ కర్తవ్యాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ బాగానే నిర్వర్తించింది 1964 జూన్ జాతీయ సమితి సిద్ధాంత సమస్యలపైన తయారు చేసిన ముసాయిదాలో ఈ విషయం బాగా ద్యోతకమైంది, అందులో చైనా పిడివాదాన్ని ఖండంగా విమర్శించింది. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం సాధారణంగా అంగీకరించిన నూతన ధోరణినుండి పూర్తిగా చైనా ధోరణి భిన్నంగా వున్నదనినిర్ధారణచేసింది ఇంగ్లీషులో లభ్యమైన చైనాపత్రాలనుబట్టి ఇంతకంటె బాగా పొందికతోకూడిన చర్చలు, చైనాధోరణిని ఖండించడం అవసరముందని స్పష్టమౌతున్నది. ఈవిషయంలో భారత కమ్యూనిస్టుపార్టీ తన కృషికి గర్వపడవచ్చు

చైనా పిడివాదానికి వ్యతిరేకంగా సిద్ధాంత పోరాటం సాగించడంలో భారత కమ్యూనిస్టు పార్టీ ముందుంది. అనేకరకాలుగా మార్గదర్శకంగా వుంది. చైనా నాయకత్వం జాతీయ (సంకుచిత) ధోరణులను ఆలోచనారహితమైన దుస్సాహస విధానాన్ని ప్రదర్శించడం, ట్రాట్స్కీ సిద్ధాంతాలవైపు మొగ్గడం, అందుచే నూతనంగా అంతర్జాతీయ మహాసభ జరగవలసిన ఆవశ్యకత — వీటినన్నిటినీ మన పార్టీ గుర్తించింది. ఈ సమస్యలన్నిటిపైన భారత కమ్యూనిస్టు పార్టీ ఎంతో ముందుగానే సోవియట్ యూనియన్‌తోసహా అనేకమంది కమ్యూనిస్టులు అధికారరీత్యా తమవైఖరులను నిర్ణయించకముందే- ఒక నిశ్చిత వైఖరిని అవలంబించింది

భారత కమ్యూనిస్టుపార్టీ ఎక్కువ స్వతంత్రంగావ్యవహరించాలని చిత్తశుద్ధితో భావించేవారు ఈ విషయాలను గుర్తుపెట్టుకోవడం మంచిది భారత కమ్యూనిస్టుపార్టీని నిందించడమే తమ వృత్తిగా పెట్టుకొన్నవారిని సోవియట్‌కు వ్యతిరేకంగా ఉన్నప్పుడు మాత్రమే భారత కమ్యూనిస్టుపార్టీ స్వతంత్రంగా ఉంటుందని అనేవారిని మనం వదలివేద్దాం

సిద్ధాంత సమస్యలపైన ముసాయిదాలో ప్రధాన వైఫల్యం ఈ విషయాలను అది మరింతలోతుగా చర్చించక పోవడమే ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ సిద్ధాంత వివాదంలోని నూతన దశలోకి అది ఇంకా చొరబడలేదు. ఇంతకు పూర్వం దశలో కూడా చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వ వ్యతిరేక ధోరణిని బట్టబయలు చేయడం ఒక్కటే చాలదు ఇప్పుడది పూర్తిగా చాలదు పైగా వెనకబడుతున్న ధోరణికూడా నూతనదశలో అన్నిటికన్నా కావలసింది మార్క్సిస్టుపద్ధతిని సిద్ధాంతాన్ని సృజనాత్మకంగా వివరించడం, నూతన సమస్యలను ధైర్యంగా ఎదుర్కోడం, కొత్త భవిష్యదవకాశాలను తెలియచేయడం.

నిస్సందేహంగాఇందుకు మేధస్సునుపయోగించిఎంతోకష్టపడికృషిచేయాలి తీవ్రమైన చర్చ ఎక్కువ కాలాన్ని వినియోగించాలి క్రింద ఉదహరించిన కొన్ని అంశాలను ముసాయిదా నివేదికలో చేర్చాలి. సుదీర్ఘమైన కొటేషన్లను తీవ్రంగా కత్తిరించవచ్చు మరి కొన్నిటిని ప్రత్యేక అధ్యాయంలో ఇవ్వవచ్చు ఈ అధ్యాయంలో ఇదమిత్థంగా తేల్చలేని తాత్కాలిక ఊహా సమస్యలనుఉంచాలి వీటిని గురించి మరింత ఆలోచన అవసరం ఐతే భవిష్యత్తు పరిశోధన ఏ ధోరణిలో నడవాలో ఇందులో సూచించాలి.

### నూతనపరిస్థితుల పరిశీలన అవసరం

మొట్టమొదట సోషలిస్టు శిబిరంలో ఉన్న పరిస్థితుల గురించి కొంత పరిశీలన జరగాలి నూతన శకంలో ప్రపంచ పరిణామాల ధోరణులను దిద్ది తీర్చే నిర్ణాయకాంశం సోషలిస్టు శిబిరమే అవుతున్నది ఇంతేగాక సోషలిస్టు దేశాలలో భౌతిక వాస్తవ పరిస్థితులు చాలా రకాలుగాను క్లిష్టంగా ఉన్నాయి అందుచేత ఈ పరిశీలన మరీ అవసరం

ఆ దేశాలలో జరిగే వాటినన్నింటినీ ప్రచారం చేయడం సమర్థించడం అనేది పాత ధోరణి మనకే సంతృప్తి కలిగించని విషయం ఎప్పుడైనా అనుకోని ఘటన సంభవించితే ఆశ్చర్యాన్ని నిరాశావాదాన్ని పెంపొందించుతుంది

చారిత్రక పూర్వ వృత్తాంతం, భౌగోళిక ఉనికి, భిన్నమైన అభివృద్ధి స్థాయీలు రాజకీయ అధికార రూపాలు అంతర్జాతీయ హోదాల ఫలితంగా సోషలిస్టు శిబిరంలోనే దేశాలకు భౌతిక పునాది ఉందని గమనించాలి ఆర్థికవిధాన మూల సమస్యలగురించి చర్చలు ప్రయోగాలు కొనసాగుతున్నవి.

లీబర్‌మాన్ సూచనలను సోవియట్ యూనియన్ ఇంకా చర్చించుతూనే వుంది. కాని జర్మన్ డెమాక్రటిక్ రిపబ్లిక్ ధైర్యంగా వాటిని అమలు పరచింది వీటిని గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. గాఢంగా అధ్యయనం చేయాలి సోషలిస్టు దేశాలలో మూల ఐక్యత ఉన్నప్పటికీ దీర్ఘకాల లక్ష్యాలు ఏకీభవించుచున్నప్పటికీ ఆ దేశాల మధ్య తీవ్రమైన వివాదాలు, తాత్కాలికంగా ప్రయోజనాల ఘర్షణలుకూడా తలయెత్తవచ్చు ఈ విషయాన్ని మనం ఒడిదుడుకు లేకుండా ఎదుర్కొనక తప్పదు. రుమేనియా ప్రత్యేక పరిస్థితిలో ఇది తక్షణ సమస్య అయింది

పరిస్థితులను అర్థం చేసుకోడానికి మనం సోషలిస్టు దేశాలకు అప్పుడప్పుడు ప్రతినిధి వర్గాలను పంపాలి, సోవియట్ కమ్యూనిస్టు పార్టీతోసహా వివిధపాలకవర్గ పార్టీల నాయకులతో ద్విపక్షసంభాషణలుసాగించాలి వ్యక్తులుగా వెళ్ళడం, తొందరపాటు సంభాషణలవల్ల లాభంలేదు నిర్మొగమాటమైన రిపోర్టులను పార్టీకి తెలియజేయడం సాధ్యమైనచోట్ల సాధారణ ప్రజానీకానికికూడా తెలియచేయడం మన సిద్ధాంత కృషిలో నిత్య విషయం కావాలి. ఈ సందర్భంలో "న్యూఏజ్" విలేకరుల్ని ఇంకా ఎక్కువ ఉపయోగించుకోవాలి

సోషలిస్టుదేశాలలో చాలా వాటిలో ఇంకా పూర్తిగా పరిష్కరించవలసిన ప్రధాన సమస్యలలో ఒకటి రాజకీయ ప్రజాస్వామ్యం వృత్తిలో ప్రజాతంత్రం (ఫంక్షనల్ డెమోక్రసీ) నెలకొల్పబడింది సోషలిస్టు రాజకీయ ప్రజాతంత్రానికి ఆర్థిక పునాదికూడా నెలకొల్పబడింది అయినా పై నిర్మాణభాగం ఇంకాపూర్తికాలేదు. సోషలిస్టువిప్లవంద్వారాదానంతటదేప్రజాతంత్రం రాదనీ, సోషలిస్టుదేశాలలో ప్రజాతంత్రానికి వ్యవస్థల తరఫున గ్యారంటీలు అవసరమనే థీసిస్‌ను అజయ్‌ఘోష్ ఇదివరలో వ్రాశారు. దీనిని భారత కమ్యూనిస్టు పార్టీ ముందుకు తీసుకు పోవాలి.

### యుగోస్లావియాపట్ల వైఖరి

అలాంటి పరిశీలన, అధ్యయనం లేకుండా వ్యక్తిపూజ" కాలమని ఖచ్చితంగా పిలువబడే యావత్ చారిత్రక కాలాన్ని అర్థం చేసుకోడం సాధ్యంకాదు, చైనా కామ్రేడ్‌లు అంత ఘోరంగా తప్పు దారి పట్టడానికి కారణాన్ని అర్థం చేసుకోడం సాధ్యంకాదు వర్గం లేక వర్గాల కలయిక స్థానే పార్టీని స్థాపితం చేయాలనే ప్రత్యామ్నాయ భావనను గమనించి నిశ్చితంగా తిరస్కరించాలి యుగోస్లావియా విషయంలో భారత కమ్యూనిస్టు పార్టీవైఖరి అసందిగ్ధంగా స్పష్టంచేయాలి యుగోస్లావియా సోషలిస్టు రాజ్యమనీ ఆ దేశంలోని పార్టీ (లీగ్ ఆఫ్ కమ్యూనిస్ట్స్) సోదర మార్క్సిస్టు లెనినిస్టు పార్టీలలో ఒకటిగా చూస్తామని స్పష్టంగా ప్రకటించాలి ఇప్పటికి ఉన్న సమాచారాన్ని బట్టి ఆలాంటి నిర్ధారణకు రావచ్చు ఇక మిగిలిన వున్న విభేదాంశాల విషయంలో మనం ఇంకా అధ్యయనం చేయాలి ద్విపక్ష సంభాషణలు సాగించాలి యుగోస్లావియా కార్యక్రమంలో రివిజనిస్టు అని ముద్రవేసిన చాలా భాగాన్ని కమ్యూనిస్టుపార్టీలలో అధికసంఖ్య ఇపుడు అంగీకారయోగ్యమనిభావించడమో లేక కనీసం చర్చించడానికి యోగ్యమని భావించడమో జరిగింది ఇంతేగాకుండా కొన్ని అంశాలపైన యుగోస్లావియా నాయకత్వంకూడా తన వైఖరిని మార్చుకొన్నదని భావించడానికి ఆధారం వుంది

ఆ అంశాలివి: ప్రణాళికా బద్ధమైన ఆర్థిక విధానంలో నియమాలు నిబంధనలు ఏ స్థాయిలో ఉండాలి కమ్యూనిస్టులనాయకత్వపాత్ర, సిద్ధాంత కృషి ప్రాముఖ్యత ప్రపంచ సోషలిస్టు శిబిరంతోను అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంతో సన్నిహిత సమైక్యత యుగోస్లావియా కామ్రేడ్‌లతో పూర్తిసోదర సంబంధాలనుతిరిగి నెలకొల్పుకోడంలో చొరవ తీసుకోడానికి జంకడం, అంతర్జాతీయ క్రమశిక్షణ అనే పొరపాటు అభిప్రాయాన్ని తెలియచేస్తుందితప్ప, మరో విధమైన కారణం కనపడదు

మూడవది: నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో అభివృద్ధిని అర్థం చేసుకొనడంలో మన పార్టీ చాలా వెనకబడివుంది. ఆ కొరతను పూర్తిచేసుకోవాలి ఆఫ్రికా - ఆసియా సంఘీభావ ప్రకటనతో మనంసంతృప్తి పడ్డాం ఇపుడు లాటిన్ అమెరికాకుకూడా ఈ సంఘీభావాన్ని విస్తృతంచేశాం బర్మా ఐక్య అరబ్ రిపబ్లిక్ ఆఫ్రికాలపై సోవియట్ ప్రముఖ వ్యాసాలను కొన్నింటిని పునర్ముద్రించుతున్నాం ఈ మూడు ఖండాలల్లో పరిణామాలను గురించి మనం ఏమీ అధ్యయనం చేయలేదనే చెప్పాలి. ఇవి మాత్రమే కాదు కొత్త పరిణామాలు, భారతదేశానికి కీలకంగా అనువర్తించే అంశాలుకూడా మరికొన్ని వున్నాయి

**శ్రీ మోహిత్ సేన్**

### కొత్త పరిణామాలు

ఉదాహరణకు అల్జీరియాను తీసుకొందాం మార్క్సిస్టు - లెనినిస్టుపార్టీలేకుండానే శ్రామిక వర్గ నియంతృత్వం లేకుండానే ఆ దేశం సోషలిస్టు మార్గాన ముందుకు వెళుతున్నది ఈజిప్టు పెట్టుబడిదారులలో గుత్తపెట్టుబడిదారులు పెంపొందినప్పటికీ కార్మికవర్గం నాయకత్వ పాత్ర వహించకపోయినప్పటికీ ఐక్య అరబ్ రిపబ్లిక్ పెట్టుబడిదారీ యేతర పంథాను చాలాదూరం పయనించింది, బర్మాలో పెట్టుబడిదారీయేతర జాతీయ ప్రజాతంత్ర కార్యక్రమం అమలుపరచబడుతూ వుంది ఘనా, గినీ, మాలీ దేశాలు ఉన్నతమైన నిర్ణీత నూతనరూపాలలో సోషలిజంవైపు పురోగమించుతున్నాయి

ఇండొనీషియాలో గణనీయమైన పరిణామాలు జరుగుతున్నాయి. సింహళంలో తీవ్ర పరిణామాల సూచన లున్నాయి

భారత కమ్యూనిస్టుపార్టీ ఆమోదించే ఏ సిద్ధాంత పత్రంలోనైనా ఈ చారిత్రక వాస్తవాల ప్రతిధ్వని కనిపించాలి శ్రామికవర్గ నాయకత్వానిదే ప్రత్యేకంగా బాధ్యత అని ఇదివరలో భావించబడిన కర్తవ్యాలను కొన్ని దేశాలల్లో ఇపుడు పూర్తి చేస్తున్న విప్లవ ప్రజాతంత్రవాదులపాత్రను గురించి కొంత ఆలోచించాలి

నాలవది సామ్రాజ్యవాద ఉనికినిగురించీ చివరకంటా దానికి వ్యతిరేకంగా నిరంతర పోరాటం సాగించవలసిన అవసరాన్ని గురించీ అనిర్దిష్టంగా మాట్లాడటంవల్ల లాభంలేదు ఈ శత్రువును అర్థంచేసుకోడానికి మనం కొంత కాలాన్ని వినియోగించాలి నేటి ప్రభుత్వగుత్త పెట్టుబడిదారీవిధానాన్ని పరిశీలించ ప్రయత్నించనిదే సామ్రాజ్యవాదంపనిచేసే యంత్రాంగంలో అది తెచ్చిన మార్పులను పరిశీలించనిదే అలాంటి అవగాహన సాధ్యంకాదు ఈ సమస్యపై కావలసినంత భోగట్టా వుంది, సమష్టి అధ్యయనం చర్చ మాత్రమే ఇప్పుడు అవసరం సామ్రాజ్యవాద శక్తుల కలయిక బలాబలాల్లో వచ్చిన మార్పులు, అసమాన అభివృద్ధి సూత్రం ఇంకా కొనసాగడం, ఈ విషయాలలో కూడా ఇదే వర్తించుతుంది.

రాజ్యాంగ యంత్రంలో సంస్కరణల కోసం గుత్త పెట్టుబడిదారీ వ్యతిరేక సంఘటనను పెంపొందించడానికి సాగించే పోరాటంలో మనం ఏం నేర్చుకోగలమో చూడాలి

రాజ్యాంగ విధుల మార్పును గురించిన థీసిస్ తమ వర్గ పెత్తనాన్ని ప్రత్యేకంగా నిలబెట్టుకొనడానికి ఉపయోగించుకొనేదే రాజ్యాంగం అని లెనిన్ నొక్కి చెప్పిన అంశాలను గురించి తిరిగి అంచనా కట్టడం, పెట్టుబడిదారీ రాజ్యాంగంలోనే కార్మికవర్గం అధికార పదవులనుకైవసంచేసుకోడం ఇతరసోషలిస్టు ధోరణులతో వారు సోషల్ డెమోక్రాట్లయినా క్రిస్టియన్ సోషలిస్టులైనా-సాధ్యమయ్యే తప్పనిసరిగా అవసరమయ్యే మైత్రియొక్క నూతన రూపాలు, భవిష్యత్ సోషలిస్టు సమాజం-వీటి అన్నిటి గురించి ఇటలీ కామ్రేడ్‌లు చెప్పే విషయాల ప్రస్తావనైనా కనీసం ఎక్కడైనా తీసుకురావాలి. మరింత అధ్యయనం చేయడానికైనా ఇది అవసరం.

ఐదవది: వివిధ కమ్యూనిస్టు పార్టీలమధ్య సంబంధాలు ఎలా వుండాలి అంతర్జాతీయ ఐక్యతను ఎలా సాధించాలి, ఎలా కాపాడాలి అనే విషయమై కొన్ని సూత్రాలగురించి భారత కమ్యూనిస్టు పార్టీ పత్రంలో వుండాలి

అన్నిపార్టీలకు పూర్తిస్వతంత్రం సమానత అనే ప్రధానసూత్రాలలో ఒకటిగా ఉండాలనేది ఇప్పుడు సుస్పష్టమే. నలభైఏళ్ల అనుభవం గల పెద్దదేశానికిచెందిన మనపార్టీకి ముఖ్యంగా దీని అర్థాన్ని పూర్తిగా గ్రహించాలి

స్వతంత్రంఅంటే అర్థం ఇతర కమ్యూనిస్టు పార్టీలతో విభేదాలను గురించి, ముఖ్యంగా సోవియట్ కమ్యూనిస్టు పార్టీతో విభేదాల గురించి బహిరంగ ప్రకటనలు చేయడం అని అర్థంకాదు ఐతే సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ఏదైనా ఒక సిద్ధాంత ముఖ్యాంశంపైన తప్పు చేస్తున్నదని భారత కమ్యూనిస్టు పార్టీభావించితే అది బహిరంగంగా తన విభేదాన్ని చెప్పడం అవసరం. తమ తమ దేశంలోని ఉద్యమ వ్యూహం, ఎత్తుగడలను నిర్ణయించుకొనే స్వాతంత్ర్యం ఆ దేశానికే ఉండటం అవసరమైనప్పటికీ, స్వతంత్రాధికారం గురించి మాత్రమేకాదు ఈ స్వాతంత్ర్యం

తలయెత్తుతున్న ప్రముఖ నూతన వాస్తవాంశాలను అర్థంచేసుకోడానికి ఒక అభిప్రాయాన్ని ఏర్పరచుకోడానికి మార్క్సిస్టు పద్ధతిని స్వతంత్రంగా ఉపయోగించడమే స్వతంత్రం అంటే అర్థం అందుచే పరిశోధన అధ్యయనం నుండి దానిని విడదీయవీలులేదు ఇతర సోదరపార్టీలతో అభిప్రాయాలను అనుభవాన్నితరచుగా పరస్పరం తెలియజేసుకోడాన్ని కొనసాగించడం మానుకోరాదు ఎందువల్లనంటే అంతర్జాతీయ స్థాయిలో ఒకే రకమైన ధోరణి, కార్యాచరణలో ఐక్యతను కాపాడటానికిచేసే కృషి ఈ స్వాతంత్ర్యంతో మేళవించాలి ఇందుకు ద్విపక్ష సంప్రతింపులు ప్రత్యేక విషయాలపైన సమావేశాలు, ప్రాంతీయ సమావేశాలు, కమ్యూనిస్టుపార్టీలన్నీ పాల్గొనే అంతర్జాతీయ సమావేశాలు నిర్ణీత కాలాలో అప్పుడప్పుడు జరపడం అవసరం ఇందుకు భిన్నభిన్న కమ్యూనిస్టుపార్టీల అభిప్రాయాలనుప్రచురించే పత్రిక అవసరం అది ఒకే విధమైన అభిప్రాయాలను రుద్దడానికి ప్రయత్నించరాదు అదే సమయంలో అందరూ అంగీకరించిన అంతర్జాతీయ వ్యూహాన్ని సమర్థిస్తూనూ ఉండాలి

### కమ్యూనిస్టు పార్టీల మధ్య సంబంధాలు

ఇదంతా చేయాలంటే ఒక పార్టీ అంతరంగిక వ్యవహారాలలో మరొక పార్టీ జోక్యం కలిగించుకోరాదన్న విషయంపైన స్వతంత్రంపై నొక్కిచెప్పడం మాత్రమే ఉన్న ప్రస్తుత పరిస్థితి నుండి భారత కమ్యూనిస్టు పార్టీ ముందుకు వెళ్లాలి కమ్యూనిస్టు పార్టీల మధ్య సంబంధాలను ఇకా ముఖ్యమైన సమస్యలను గురించి తన దృష్టిని కేంద్రీకరించుతూ భారత కమ్యూనిస్టుపార్టీ ముందుకుపోవాలి ఏదో రకమైన కేంద్రీకృత ప్రపంచ నాయకత్వాన్ని నెలకొల్పటాన్ని ఒక ప్రక్క గట్టిగా నిరోధించుతూనే ప్రతి పార్టీకి స్వేచ్ఛ సమానత్వం అనే సూత్రాలు కావాలని చివరిదాకా సమర్థించుతూనే ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతనుబలపరచే కొత్త రూపాలను పద్ధతులను రూపొందించడానికి అవి సహాయపడాలి

ఆరవది: 1960 మాస్కో స్టేట్‌మెంటులోని ఒక కీలక భావన విస్తృతి వివరణ గురించి భారత కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంతపత్రం తగినంతగా గమనించాలి పెట్టుబడిదారీ విధానం నుండి సోషలిజానికి పరివర్తనచెందే శకం మనది అన్నది ఈ భావన ఈ శకంలో ప్రపంచ సోషలిస్టు విధానం పరిణామాల ప్రధాన ధోరణులను ఎక్కువగా నిర్ణయించుతుంది. అపుడు దీనిని శ్రామికవర్గ నాయకత్వం ప్రపంచ వ్యాపితంగా నెలకొల్పడం అని తార్కికంగా స్థూలంగా అర్థం చెప్పుతున్నారు కొన్ని వెనుకబడిన దేశాలలో ఆ ప్రత్యేక దేశంలో శ్రామికవర్గ నాయకత్వం లేకపోయినా దానిని ఇది పూడ్చడమేగాక సమాజంలోని శ్రామికవర్గేతర భాగాలు కొన్ని - ముఖ్యంగా పెటీబూర్జువా మేధావులు - చొరవ ప్రదర్శించడానికి ప్రోత్సహించుతుంది వారిని సోషలిజం అనే సాధారణ దిశవైపు మళ్ళించుతుంది మార్క్సిజానికి పునాదివేసిన మార్క్స్ ఎంగెల్స్‌ల గొప్పభావం - కార్మికవర్గం తను విముక్తి చెందడమేగాక దోపిడీచేయబడే మానవాళినంతటినీ విముక్తి చేస్తుందన్న భావం - నెరవేరడంమనం కొత్తపద్ధతిలో చూస్తున్నాం దీని అర్థం కార్మిక వర్గం బాధ్యత అపారంగా హెచ్చింది: ఇతర దేశాలతో పోల్చితే తక్కువ అభివృద్ధి చెందిన కార్మికవర్గమూ దానిస్వంత రాజకీయ నాయకత్వమూ ఉన్న భారతదేశం లాంటి దేశాలలో కార్మికవర్గ మిత్రులు ఎక్కువవుతారు: ఇది వరకు అంచనా కంటె ఎక్కువ చైతన్య స్థాయి వుంటుంది, దీని అర్థం అలాంటి దేశాలలో కార్మికవర్గం ఇతోధిక సిద్ధాంత రాజకీయ ఐక్యతనూ ఎక్కువ మెసులుబాటునూ ప్రదర్శించాలి

ఏడవది: ప్రపంచ ఉద్యమంలోని సిద్ధాంత విభేదాల విషయంలో, భారత కమ్యూనిస్టు పార్టీ సృజనాత్మక మార్క్సిస్టుశక్తుల పక్షాన భారత కమ్యూనిస్టుపార్టీ దృఢంగా నిలబడుతుందని ఆ పత్రంలో చెప్పాలి చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వ పిడివాద దాడికి వ్యతిరేకంగా సాగించినపోరాటంలో తనవిజయాలను ఆధారం చేసుకొని భారత కమ్యూనిస్టుపార్టీ మనప్రపంచ ఉద్యమాన్ని ఐక్యపరచే విషయంలో ధైర్యంగా స్వతంత్రంగా చొరవతీసుకొని ముందుకు పోవాలి చైనా నాయకత్వం విచ్ఛిన్న కార్యకలాపాలు వారి ధోరణి ప్రమాదం గురించి తక్కువ అంచనావేయరాదు

దానినిసిద్ధాంతరీత్యా రాజకీయంగా నిర్మాణరీత్యా తీవ్రంగా ఎదిరించవలసిన అవసరం ఇంకా వుంది, కాని కొన్ని రాజకీయ చొరవలను ప్రదర్శించాలి ఉదాహరణకు ఐక్యరాజ్యసమితిలో చైనాకు స్థానం ఇవ్వాలని ప్రపంచవ్యాపిత ఉద్యమం ప్రారంభించాలి అలాగే నూతనంగా స్వతంత్రంపొందిన దేశాలకు అభివృద్ధిచెందినదేశాలు తమ జాతీయ ఆదాయంలో కొంతభాగం కేటాయించాలని ప్రపంచ వ్యాపిత ఆందోళన సాగించాలి అంగోలాకు ఆయుధాలు పంపాలనీ దక్షిణాఫ్రికాలో జాతి వివక్షకు వ్యతిరేకంగానూ ప్రపంచ వ్యాపిత ఉద్యమం సాగించాలి

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం ఒకేసారి అన్ని దేశాలలోను ఇలాంటి ఉద్యమం ప్రారంభించితే చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం తన పిడివాదదుస్సాహస విధానాన్ని కొనసాగిస్తూనే పై ఉద్యమానికి దూరంగా కూర్చోడంగాని అందులో చేరడంగాని సాధ్యంకాదు

భారత విప్లవ ముఖ్య సమస్యలను ప్రపంచ చర్చలో పాల్గొనకుండా 'గైర్‌హాజరయ్యో' లేక తటస్థంగా ఉండో పరిష్కరించుకొనడం సాధ్యమని నటించే విచ్ఛిన్నకులవలెగాక భారత కమ్యూనిస్టుపార్టీ ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలోభాగంగా పని చేసింది ఇకముందుకూడా పనిచేస్తుంది. ప్రపంచ ఉద్యమ భవిష్యత్తుతోనే దాని భవిష్యత్తుకూడా ముడివడివుంది.

---

## అదిగదిగో అభ్యుదయం

అదిగదిగో అభ్యుదయం
అలరుచున్న దనతిదూరమున
రైతు కూలి పెద్దలార
యోచించే యోధులార
ఎన్నాళ్లీ దీనస్వరం
మనకున్నది మధురయుగం ॥అది॥
భోగభాగ్యముల రాగ
నృత్యముల్
అటువైపూ,
అన్నార్తుల ఆక్రందనల్
యిటువైపూ,
వలసవాద విలాసాల
వల లవిగో కనుడూ
స్వేచ్ఛకొఱకు స్వేదమోడ్చు
మనుజరవం వినుడూ
నిరాశయిక నిలువలేదు
నిర్భాగ్యపు పీడ వీడు
తుదివిజయం మదినెంచుడు ॥అది॥
అణు యుద్ధపు రణధ్వనులు
అణగట్టగ అదనిదెగా
శాంతిశిబిర కాంతిలోన
సమర తిమిర మంతరించు
నవసమాజ మవనియందు
గెలుపొందగ వెలుగొందగ॥అది॥
దోపిడీ కిది అవసానం
ప్రజాసమర పర్యవసానం
విభేదాల విస్మరించి
చేయి చేయి నందుకొనిన
రేయి పోయి వెలుగుకలుగు
అరుణోదయ తరుణమ్మిది
సామ్యవాద సమయం బిది
భయం తొలగు మనుజాళికి
జయంకలుగు న్యాయానికి
అదిగదిగో అభ్యుదయం
అదిగదిగో అభ్యుదయం
అభ్యుదయం ..

—కొడాలి ఉమామహేశ్వరరావు

---

### మాతృమూర్తి

— రెడ్డిబోయిన వెంకటేశ్వర్లు

---

విశాలాంధ్ర

# చారిత్రక ప్రాముఖ్యం గల ప్రాచీన కట్టడాల సంరక్షణ

ఒక ప్రాచీన పాశ్చాత్యదేశంలో చారిత్రక ప్రాముఖ్యత గల ఒక పట్టణంలో శిథిలమైన వ్యాపారస్థుడొకడు 16 వ శతాబ్దంలో నిర్మించబడి శిథిలావస్థలో వున్న ఒక చతుర ప్రాకారపు భవనంలో ఒక భాగాన్ని కొన్నాడట కళాప్రియుడైన స్థానిక యువరాజు ఆర్థిక సహాయంతో నాటి వాస్తు శిల్ప ప్రమాణాలను చాటే సుందర భవనం అది రాజాస్థానంలో ఉన్నతోద్యోగులు ఎంతో విశాలమైన ఆ భవనంలోని వరుసలలో నివసించేవారు క్రింది అంతస్థులో దుకాణాలు వుండేవి మత సంబంధమైన ఉత్సవాలూ వీధుల మల్లయుద్ధాలూ యితర పోటీలూ ఆ చతురప్రాకారపు భవనం మధ్యలోగల ఖాళీ ప్రదేశంలో జరిగేవి మూడు శతాబ్దాలపాటు ఆ భవనం ప్రసిద్ధి అది రాను రాను ఆ ఖాళీ ప్రదేశంలో సుందరోద్యానవనం ఏర్పాటయింది

19 వ శతాబ్దం నాటికి ఆ భవనం శిథిలావస్థలోకి వచ్చింది. ఆ పట్టణంలో జనాభా ఎంతో హెచ్చింది పట్టణం మధ్యలో వున్న ఆ శిథిల భవనాన్ని ఖరీదు చేయడంలో ఆ వ్యాపారి ఉద్దేశం ఆ భవనాన్ని పూర్తిగా నేలమట్టం గావించి, మరో మహా ప్రాసాదాన్ని నిర్మించి దుకాణాలకూ, వసతులకూ అద్దెకిచ్చి లాభం గడించాలనే

ఈ విషయం గ్రహించిన పట్టణ వాసులు ఒక పౌర సంఘంగా ఏర్పడి చారిత్రక ప్రాముఖ్యం గల ఆ భవనాన్ని నేల మట్టం గావించే చర్యను నిరోధించ వలసిందని ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారు పురావస్తు శాఖ సహాయంతో ఆ భవనాన్ని చారిత్రక ప్రాధాన్యం గల ప్రాచీన కట్టడంగా పరిగణించి, సంరక్షించేందుకు ప్రభుత్వంచే ఒక చట్టం చేయించారు ఆభవనాన్నిఖరీదుచేసినవ్యాపారికి ఆ భవనాన్ని నేలమట్టం చేయవద్దనీ దానిని పునరుద్ధరించ వలసిందనీ తాఖీదు పంపారు వారికి అందుకు తగు సహాయం చేశారు ప్రాచీన శిల్పం చెడిపోకుండా మరమ్మతులు గావించారు ఖాళీ ప్రదేశంలో మొక్కలునాటి ఉద్యానవనాన్ని తిరిగి ఏర్పరిచారు వినోద యాత్రికులను ఆకర్షించే సుందర కేంద్రమయ్యింది ఆ భవనం

చరిత్రలో ప్రముఖ [illegible]

అలాంటి ప్రాచీన కట్టడాల పునరుద్ధరణ పరిరక్షణలకు జరిగే కృషి చరిత్రకారులకూ కళాప్రియులకూ ఎంతో హర్షదాయకం. అయితే, పౌరులే చొరవ తీసుకుని ప్రభుత్వానికి నచ్చచెప్పి, ప్రాచీన చారిత్రక నిర్మాణాలను పరిరక్షించేందుకు దోహదం చేకూర్చడం అరుదుగా జరిగే సంఘటన మానవుని అశ్రద్ధవల్ల చారిత్రక ప్రాముఖ్యం గల నిర్మాణాలు శిథిలమై నాశనమై పోవడం విచారకరమైన అంశం

ఐరాస విద్యా వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ చారిత్రక ప్రాముఖ్యంగల ప్రాచీన కట్టడాల సంరక్షణాబాధ్యతను కూడ వహిస్తోంది ప్రభుత్వాలూ పురావస్తు శాఖల కృషి ద్వారానే యిది సాధ్యపడదు దేశ పౌరులందరూ గూడా వీటి ప్రాముఖ్యాన్ని గుర్తించి, వాటి పరిరక్షణకు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను తోడ్పడాలి

చారిత్రక ప్రాముఖ్యం గల నిర్మాణాల అంతర్జాతీయ సంఘం ఈ సంస్థకు ఈ విషయంలో సలహాలిస్తుంది. ఆ సంఘంలో ప్రపంచ దేశాలలో చాలా వాటికి ప్రాతినిధ్యం వుంది చారిత్రక ప్రాముఖ్యంకలకట్టడాల సంరక్షణపట్ల ప్రజలు యితోధిక శ్రద్ధవహించేందుకు వీలుగా అంతర్జాతీయోద్యమాన్ని నిర్వహించాలని ఈ సంఘం ఐరాస విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థను కోరింది. ఆ సంస్థలో సభ్యత్వంగల దేశాలకు ఈ శరత్కాలంలో ప్రాచీన కట్టడాల సంరక్షణోద్యమాన్ని నిర్వహించాలని ఆ సంస్థ సూచించింది

**డాక్టర్ గ్రేస్ మోర్లీ**
(డైరెక్టర్ నేషనల్ మ్యూజియం)

భారత దేశంలో ఈ ఉద్యమం నవంబరు 1 వ తేదీ నుంచి 15 వ తేదీ వరకూ జరుగుతుంది ఈ సందర్భంగా భారత పురావస్తు శాఖ అనేక కార్యక్రమాలను ఏర్పాటుచేస్తోంది. భారతదేశంలో చారిత్రక ప్రాముఖ్యం గల చిహ్నాలు కొల్లలుగా వుండటంతో ఈ దేశంలో యీ ఉద్యమానికి ప్రత్యేక ప్రాధాన్య ముంది

ప్రాచీన కట్టడాలు, నిర్మాణాల పరిరక్షణ విషయంలో అనేక సమస్యలు ఎదురౌతున్నాయి కొన్ని అంతర్జాతీయమైనవి అజాగ్రత్త, మూర్ఖత్వం, స్థానిక భవన నిర్మాణ పద్ధతులు వాతావరణం ప్రకృతి వైపరీత్యాలు భూకంపాలు వరదలు అగ్ని ప్రమాదాలు, కొట్లాటలు, యుద్ధాలు మరికొన్ని.

ప్రాచీన కట్టడాల సంరక్షణ పరిరక్షణలకు ఏ దేశానికి కాదేశం పరిష్కార సూత్రాలను నిర్ణయించుకోవాలని ప్రపంచ వైజ్ఞానిక సంస్థ అభిప్రాయపడుతున్నది అయితే యీ విషయాలలో ప్రవీణులైన ప్రపంచ విజ్ఞాన సంస్థ ఉద్యోగులు యిందుకుసంబంధించిన సమాచారం అన్ని దేశాల వారు పరస్పరం తెలియచేసుకోడంవల్ల ప్రయోజనముంటుందనుకుంటున్నారు ఈసమస్యలన్నీ దేశాల ఉమ్మడి సమస్యగాపరిగణించి పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తే ఉభయ తారకంగా వుంటుందని వారు భావిస్తున్నారు ఈ విషయంలో ప్రపంచ విజ్ఞాన సంస్థ నిర్వహించే అంతర్జాతీయ ఉద్యమానికి బలం చేకూరి విలువ పెరుగుతుంది. ప్రపంచ సంస్థ శాఖకు ప్రాచీన కట్టడాల పరిశీలన [illegible] దించి ఆ ఉద్యమానికి చేయూత నిచ్చింది.

భారత దేశానికి సంబంధించినంత వరకూ, సువ్యవస్థీకృతమైన, సమర్థవంతమైన భారత పురావస్తుశాఖ ఆధ్వర్యం క్రింద యీ ఉద్యమం సునాయాసంగా నిర్వహించబడవచ్చును. ఆ శాఖలో సమర్థులైన ఉద్యోగులున్నారు. రాష్ట్ర పురావస్తుశాఖల కూడా యీ విషయంలో సహకరించ వలసిందిగా కోరడమైనది. ఈ ఉద్యమాన్ని సమర్థవంతంగా కొనసాగించ దానికి భారతదేశానికి గల అవకాశాలు యితర దేశాలకు లేవు.

ఈ విషయంలో నిర్వహించ తలపెట్టిన అంతర్జాతీయ ఉద్యమం దానికి తోడుగా నిర్వహించే అనుబంధ చర్యలూ ప్రజలలో ఎక్కువ ఆసక్తి కలిగించేట్లుగా వుండాలి తమ దేశ చరిత్ర సంస్కృతుల పట్ల విశేష శ్రద్ధవహించడం, అట్టి శ్రద్ధాసక్తులతో ఈ ఉద్యమాన్ని నిర్వహించడం దేశప్రజలందరికి ప్రీతి పాత్రమైన విషయం ప్రాచీనకట్టడాల ప్రాముఖ్యాన్ని ప్రజలందరూ గుర్తించాలి ప్రతి పౌరుడూ తన ప్రాంతంలోని ప్రాచీన కట్టడాల సంరక్షణకు శ్రద్ధ వహించాలి

పురావస్తు శాఖ లేని దేశాలలో ప్రాచీన కట్టడాలను గౌరవించడం సంరక్షించడం ఎంతో కష్టం. ఎంతో ముఖ్యం. భారత పురావస్తుశాఖ ఆధ్వర్యంలోవున్న ప్రాచీన కట్టడాల ముందు అవి పాడుచేసిన వారిపై చర్యతీసుకుంటారని హెచ్చరిస్తూవుండే నీలి ఎనామిల్ బోర్డులకు తోడు, ప్రతి భారతీయుడూ, భారత దేశానికి వచ్చే విదేశీయులూ అందుకు శక్తి వంచన లేకుండా కృషిచేస్తే యీ సమస్య తేలికగా పరిష్కారమౌతుంది, శిలా శాసనాలు, ప్రాచీన కట్టడాలు దేశ ప్రజల చరిత్రను వివరిస్తున్నాయి ఆ విషయాన్ని గుర్తించి అందరూ వాటి పరిరక్షణకు సహకరించాలి. ఈ ఉద్యమం ప్రజా సహకారాన్ని సాధించ

(మిగతా 8 వ కాలంలో)

(8 వ కాలం తరువాయి)

దంలో కృతకృత్యురాలైతే, దేశానికి, ప్రతి పౌరునికి విశేష ప్రయోజనం చేకూరగలదు, దేశసౌభాగ్యాన్ని సాధించ గలుగుతాం. ప్రాచీన కట్టడాలు శాసనాలవల్ల దేశ ఆదాయం పెంపొందే పద్ధతులను ఇటలీ ఫ్రాన్సు గ్రీసు ఈజిప్టు చాల ముందడుగు వేశాయి భారత దేశం కూడ యీ కృషిని యిప్పుడే ప్రారంభించింది ప్రాచీన కట్టడాల పరిరక్షణ అత్యవసరమనేందుకు బలమైన కారణాలు అనేకం వున్నాయి వాటిని అర్థం చేసుకోవాలేగాని సవాలు చేయడానికి వీలులేదు. ప్రపంచ వైజ్ఞానిక సంస్థ యీ విషయంలో ప్రారంభించిన కార్యక్రమం సభ్యదేశా లన్నింటికీ తోడ్పడగలదని ఆశిస్తున్నారు. ఇది భారత దేశానికికూడా ఎక్కువ ప్రయోజనాలు చేకూర్చ గలదు. అంతర్జాతీయ రంగంలో గూడ దీనికి మంచి నాయకత్వమే లభించింది.

ఎ బి సి సి శుభసమయమున
మా అభివందనములు
Lex
మోహన్ షూ కంపెనీ (ఇండియా)
గాంధీనగరం విజయవాడ-3



సోల్ సెల్లింగ్ ఏజంట్లు
నోగి సేల్సు కార్పొరేషను
177 జగన్నాథ్ శంకర్ సేట్ రోడ్, బొంబాయి 4



MECHANIC'S TOOLS
WRENCHES SPANNERS
SCREW DRIVERS
PERCUSSION TOOLS
BENCH VICES
HAND DRILLS AND BRACES
CHUCKING TOOLS
AND MANY OTHERS
ON RUPEE PAYMENT
Exported by
V/O STANKOIMPORT
MOSCOW
TRADE REPRESENTATION OF THE USSR IN INDIA
New Delhi Nyaya Marg
Calcutta 1 Bishop Lefroy Road
Bombay 4G Peddar Road
Madras 150-A St Mary's Road

# అభివృద్ధి ఎట్టిదో ఎరుగక, ఆదిమ యుగ పరిస్థితిలో వున్న ఏజెన్సీ ప్రాంతాలు

## శ్రీ హనుమంతు సత్యనారాయణ

(అడ్డతీగల పంచాయతీ సమితి సభ్యుడు)

భారతదేశంలో గ్రామ పరిపాలన గ్రామసేవ అను పేరుతో బ్రిటిష్ పరిపాలనకు పూర్వమే నిజాయితీగల పంచాయతీ రాజ్యం అభివృద్ధి చెందింది

వైదికయుగంలో "జనపదము" అను పేరుతో రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఏకరాజ జనపదాలు సంఘములు ఈ కాలపు రిపబ్లిక్కుల వంటివి. ఏజెన్సీ ప్రజల స్థితిగతుల దర్శనకు ముందుగా కొంత పూర్వ భారత పంచాయతీ పాలన వ్యవస్థ నాటి పరిస్థితులను స్మరించితే నేటి 'అభివృద్ధి' అనబడే దానిని అర్థం చేసుకో వీలుంటుంది

బౌద్ధ జైనయుగంలో గ్రామ, నిగమ, ఖేట, నగరక, ఘోష శేట కర్వట, పల్లీ పట్టణ సంవాహ అనుపేర్లతో వృత్తులవారిగా 'వర్తకుల' గ్రామాలు 'కమ్మరుల' గ్రామాలు, 'కుమ్మరుల' గ్రామాలు బ్రాహ్మణపల్లెలు ప్రత్యేకంగా వుంటూ ప్రతిగ్రామం స్వయం పరిపాలితంగా యుండేది

గ్రీకుల పరిపాలనలో కూడా గ్రామ పరిపాలన అభివృద్ధి చేయుటమే గాక అప్పటి పండితులు భూములన్నీ గ్రామస్థుల సమిష్టి శ్రమచే పండింపబడతాయని చాలా భాగం సమిష్టిక్షేత్రాలుగా ఉంటాయని వ్రాశారు

మౌర్యచక్రవర్తుల పరిపాలనలో కౌటిల్యుడు రచించిన అర్థశాస్త్రము సంగ్రహణ, కర్వటిక, ద్రోణముఖ మహాగ్రామ, అనకూటములుగా సంఘటిత పరచబడ్డాయి. ప్రతి గ్రామమునకు "అధ్యక్ష" అను గ్రామ ముఖ్యుడు సంఖ్యాయక అను లెక్కలు వ్రాసే ఉద్యోగి, స్థానిక, అంప కార్మిక, చికిత్సకుడు అను ఉద్యోగులుండెడివారు. ప్రతి గ్రామము స్వయం పరిపాలితమై యుండెను న్యాయసభ, ధర్మసభ, సంఘసభ శాసనసభ అను పేర్లతో గ్రామ మధ్యమున పెద్ద చెట్టుక్రింద చుట్టూ గుండ్రముగా కట్టబడిన అరుగుమీద కూర్చుని దర్బారు జరుపుచుండెడివారు దుష్టులను గ్రామమునుండి వెళ్ళగొట్టుటకు, సజ్జనునికి గ్రామములో రక్షణ ఇచ్చుటకు గ్రామాధ్యక్షునికి అధికారముండెడిది. ఒక రైతు వ్యవసాయమునకు అప్పుతీసుకుని దానిని సద్వినియోగము చేయక మరియొక దానికి ఉపయోగించిన మొదల మూడింతలు వడ్డీ విధించెడివారు. అదే విధముగ అన్ని శాఖలలోను ఆనాడు పీఠ. నియమాలతో ప్రభుత్వ పాలన సాగినట్లు తెలుస్తున్నది.

గుప్తయుగంలో గ్రామసభ అధ్యక్షుని 'గణశ్రేష్ఠి' అని గ్రామసభను 'పరిషత్' అనిపిలిచేవారు. నేటి మనజిల్లా పరిషత్తు ఆకాలమున 'అధికరణము' అనబడుచుండెను. 'పంచమండలి' అనుపేరుతో మన పంచాయతీ ఉండేదిది. దక్షిణాపథమును పాలించిన చాళుక్యులు, రాష్ట్రకూటులు కాకతీయులు గుప్తపరిపాలనా పద్ధతి నేత్రమతను రాజ్యములందును ప్రవర్తింపజేసిరి.

## ఎన్నికలు

చోళులు దక్షిణ భారతమును పరిపాలించిన మూడున్నర శతాబ్దములు గ్రామమును ముప్పది వార్డులుగా విభజించి ఎన్నికలు జరిపేవారు. తాటియాకుల ముక్కలమీదపేర్లువ్రాసి, కుండలో ఓటువేయించి చిన్న బాలునిచేత తీయించి లెక్కించెడివారు. అనాటి ఎన్నికలలో ఏ రకమైన మోసాలులేవు. మహాసభ సభ్యత్వము కంటె కమిటీ సభ్యత్వమునకు ప్రత్యేకమయిన అర్హతలు అవసరమయ్యేవి శీలము, విద్య, వయస్సు వంశగౌరవము, కుటుంబగౌరవము మొదలైన అర్హతలుండవలెను. కేంద్ర ప్రభుత్వము ఏమి చేయదలచుకున్నను గ్రామసభ అనుమతి పొందాలి. ఈ గ్రామసభ కొన్ని తప్పులకు గాడిదను ఎక్కించి ఊరేగించుట, కొన్ని తప్పులకు శాశ్వతంగా దేవాలయంలో దీపం వెలిగించుట శిక్షగా ఉండేవి. అసాధారణ పరిస్థితులలో తప్ప కేంద్ర ప్రభుత్వము గ్రామ పరిపాలనలో జోక్యము కలుగ జేసుకొనెడివికాదు చోళ రాజ్యంలో శిక్షలు కఠినంగా లేకుండా, గ్రామములు స్వయం పాలకరాజ్యములుగా మండెను

చాళుక్యుల పరిపాలనలో వెయ్యి మంది సభ్యులుగల 'మహాజనసభ' ఉండేవి

కృష్ణుడు తనపరిపాలనలో గ్రామఉద్యోగుల దౌర్జన్యాలను లంచగొండి విధానాన్ని అరికట్టుటకు, చోరుల నుండి ప్రజలను రక్షించుటకు "గ్రామవ (ఏంటీకరప్షన్) అను ఉద్యోగిని నియమించారు గ్రామ నేత అను (ఈనాటి విలేజ్ లీడర్ లాటి) ఉద్యోగిని, లేఖకుడు, అను పేరుతో విలేఖరులను ఆ నాడు కృష్ణుడు నియమించాడు 'క్షేత్రకుడు' అను పేరుతో ఫీల్డుమెన్, 'దశగ్రామికుడు' అను పేరుతో వి. యల్ డబ్ల్యులకూడా అనాడే ఉన్నారు.

ముస్లిం చక్రవర్తులు 12 వ శతాబ్దంలో మన దేశంలో సామ్రాజ్యం స్థాపించారు ఎన్నో రాజవంశాలు మారాయి, ఎందరో రాజులు మారారు. ఎన్నెన్నో దండయాత్రలు జరిగాయి కాని అవి సామ్రాజ్య కాంక్ష తప్ప ప్రజా విప్లవం ద్వారా గ్రామ పంచాయతీలలో ఏ రకమైన మార్పులేదు.

బ్రిటిష్ పరిపాలనకు మూలకారణమైన ఈస్టిండియా కంపెనీ భారతదేశంలో ప్రవేశించి తన వర్తక వ్యాపారాన్ని, దోపిడీ విధానాన్ని రక్షించుకొనుటకై సైన్యాలను తయారు చేసి రాజ్యాలనే జయించి పన్నులు వసూలు చేయటమే ప్రధాన వృత్తిగా పెట్టుకుని పెల్లడి (మైదాన) ప్రాంతాలలో జమీందారీ విధానాన్ని ఏజెన్సీ ప్రాంతాలలో ముఠాదారీ విధానాన్ని రాదరణాలుగ తయారు చేసి పన్నులు వసూలు చేసిపెట్టేవాళ్ళను, మన నెత్తిమీద పెత్తనమిచ్చి సృష్టించారు. 1793 ఇంగ్లాండులో 'ఇంటలెమెన్ ఫార్మర్సు' అని ఒక తరగతి జమీందారులుండేవారు వాళ్ళను నమూనాగా పెట్టుకుని వేసిన ఏర్పాటే ఇది ఈజమీందారీ, ముఠాదారీ పరిపాలనలవల్ల పంచాయతీపాలన రైతాంగము హక్కులుకూడా నశింపసాగాయి

గ్రామ స్వపరిపాలన ధ్వంసమైన తరువాత ఈ జమీందార్లకు ముఠాదార్లకు, దోపిడీ గాళ్ళకూ గ్రామాలు వేటభూములుగా మారి పోయాయి తరవాత రైతువారీ భూమిపద్ధతి కూడా గ్రామ స్వపరిపాలనా పద్ధతిని నాశనమొనర్చి ది భూమి బజారులో క్రయవిక్రయములకు లోనైన ఒక వస్తువుగా తయారైంది భూమిని బంజరుగా ఉంచవచ్చు, అమ్మేయ్యవచ్చు తాకట్టుపెట్టవచ్చు పై ఊరువాడు వచ్చి భూమిపై స్వామ్యం సంపాదించవచ్చు గ్రామానికి అందులో జోక్యమేలేదు గ్రామం ఒక బజారు అందులో అమ్మే ఒక వస్తువు భూమి ఈ రకంగా గ్రామ పంచాయతీలు బ్రిటిష్ పాలనలో నాశనమయ్యాయి రెండు వందల సంవత్సరాలు వెనుకకు వెళితే ప్రతి పరిపాలనలోను వెనుకబడిన గ్రామీణ వ్యవస్థను ప్రభుత్వాలు ఎంతో కొంత మార్పు చేస్తూ వచ్చాయి

మనకు స్వాతంత్ర్యం వచ్చి 17 సంవత్సరాలైంది. పంచాయతీలు, సమితులు, జిల్లా పరిషత్తులుకూడా ఏర్పడ్డాయి దేశాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేయుటకుగాను, ఆర్థిక అసమానత్వాన్ని రూపుమాపి ప్రతివానికి తిండి, బట్ట ఇల్లు విద్య వైద్యం స్పెద్ధ్య గ్యారంటీ చేయాలని రాజ్యాంగంలో వ్రాసుకున్నాం పంచవర్ష ప్రణాళికలు వేసుకున్నాం. కోట్లకొలది రూపాయలు ప్రణాళికల ద్వారా ఖర్చు చేస్తున్నాం.

కాని ఈ 17 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలోను శ్రీకాకుళం విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలకు చెందిన ఏజెన్సీ మన్యపు ప్రాంతాలు అతి హీన దీన జీవన పరిస్థితులతో మధ్య యుగాలనాటి బానిస పరిస్థితులతో దిష్టిబొమ్మల్లా కనిపిస్తూ వున్నాయి. ప్రభుత్వం పై జిల్లాలోని గిరిజన సమితులకు ప్రత్యేక అనుభవం కలిగిన ఉద్యోగులను నియమిస్తూ సమితి 1కి పది లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం అదనముగా యిస్తున్నది. అయినప్పటికి ఏజెన్సీ గిరిజనుల ఆర్థిక పరిస్థితులు సాంఘిక పరిస్థితులలో తగినంత మార్పు రాలేదనే చెప్పాలి దీనికి కారణాలు ఏమిటో ప్రభుత్వం, ఉద్యోగులు, సమితి సభ్యులు ప్రజలలోకి వెళ్ళి వారి సలహాలను పాటించి ఆ ప్రకారం సమితులను నడిపిందనియెడల కడకు సమితి ఆఫీసులు ఉద్యోగస్థులే మిగులుతారు తప్ప 'పంచాయతీ రాజ్యం' మాత్రం విఫలమౌతుంది.

## వ్యవసాయం

మన దేశంలో అధిక సంఖ్యాకుల ప్రధాన వృత్తి అయిన వ్యవసాయము ఏజెన్సీ ప్రాంతాలలో చాలా అధోగతిలో నున్నది ఈ ప్రాంతాలలో వున్న భూములకు చెప్పదగిన నీటి పారుదల సౌకర్యములు ఏమీ లేవు. చాలినన్ని చెరువులుగాని, బావులుగాని లేవు కర్షకుల వ్యవసాయము దాదాపు వర్షాధారము మీద ఆధారపడుచున్నది ఆర్ యస్. మలయప్పన్ కమిటీ ఏజెన్సీలోని ఐదు జిల్లాలు పర్యటించి 600 నీటి పారుదల స్కీములను తయారుచేసి ఆ రిపోర్టు ప్రభుత్వానికిచ్చి సుమారు పది సంవత్సరాలు దాటింది. అయినప్పటికి ఏ పంచాయతీ సమితిలోను కూడా ఆ రిపోర్టును బయటకుతీసి సమితి సభ్యులద్వారా ప్రజలకు అందించటం జరగలేదు ఏజెన్సీలోయున్న జీవనదులకు అనేకచోట్ల ఇరువైపుల కొండలున్నవి. తక్కువ ఖర్చుతో ఎక్కువ భూమి పారగల స్కీములు చాలా ఉన్నవి ఉదాహరణకు అడ్డతీగెల సమితిలో 'కెట్టివల్లిడాం' నాలుగు లక్షల రూపాయల ఖర్చుతో ఎనిమిది వేల యకరాలు పారుతుంది. దీనినిగురించి సమితిసభ్యులు అర్జీలుపెట్టి మూడోసంవత్సరం నడుస్తున్నా ఇంతవరకు అలనా పాలనాలేదు

సెటిల్‌మెంటు కానటువంటి ముఠాసేరి యారో భూములు మరమ్మత్తుకుగాని వ్యవసాయ పెట్టుబడులకుగాని నద్దిలేని నూతులకు గాని, (మైనర్ ఇరిగేషన్ స్కీములకుగాని) చిన్న నీటిపనరులు, పాతచెరువులు మరమ్మత్తుకాని ఒక్క నయాపైస ఖర్చు పెట్టకుండా ప్రభుత్వదట్టమే అర్థమవుతుంది ఉదాహరణకు అడ్డతీగెల సమితిలోయున్న 52 పంచాయతీలలోను 34 పంచాయతీలకు పైపన్నీ నున్న ఉదాహరణకు కొయ్యలగూడెం సమితిలో 38450 ఎకరాల భూమిబంజరుగా పడివుంచే రు 1,12 680/- లు భూమి మరమ్మత్తుకు మంజూరుచేయుటద్వారా 7488 యకరములు భూమి రైతాంగము అదనపుసాగులోకి తెచ్చారు దీనినిబట్టిచూస్తే సారవంతమైన ముఠాభూములు అభివృద్ధి ఎంత కుంటుబడి పోతున్నదో అర్థమౌతుంది

ఆదేరకంగా మేలురకం విత్తనాలుగాని రసాయనపు ఎరువులుగాని, ఆధునిక వ్యవసాయ పనిముట్లుగాని ఆయిలు ఇంజనులు గాని పండ్లతోటలు, కూరగాయలతోటలు పెంచుటకు తగిన సహాయంగాని నోరులేని గిరిజన రైతాంగానికి నూటికి నూరుపాళ్లు లేదనే చెప్పాలి ఒకవేళ 25% 50% కంటే బ్యాంకుసులమీద ఎప్పుడైనా అవకాశం దొరికిన అది కూడా కట్టగలిగిన ఆర్థికస్తోమతు గిరిజన రైతాంగానికిలేదు

అనేక చిన్న విషయాలలోకూడా ప్రభుత్వ అనుమతి కొరకు సమితులు ఎదురుచూడటం కూడా ఒక దురదృష్టం అనే అనాలి.

## పశుపోషణ

మన్యం ప్రాంతములో మనుష్యులకుగాని పశువులకుగాని ఏదైనా అంటువ్యాధి సోకిందంటే చాలా ఉధృతంగానే ఉంటుంది సాధారణంగా ఏజెన్సీలో అంటువ్యాధులైన దొమ్మ, జబ్బవాపు గాళ్ళు కింకవ్యాధులు, కోళ్ళకు వచ్చు కొక్కెరరోగము స్ఫోటకము మొదలైన వ్యాధులు నివారణార్థమై ఇంజెక్షనులు అప్పటికప్పుడు చేయించుకోవాలి అనేవిజ్ఞానాన్ని రైతాంగానికి కలుగజేసిన యెడల ప్రతిగ్రూపు సెంటరుకు ఒక పశువైద్య కేంద్రం అవసరమవుతుంది. ఇంత పశుసంపద జరగదు ఈ అంటువ్యాధులు ఒకేసారి అన్ని గ్రామాలలోను గందరగోళం చేస్తూఉంటాయి అప్పుడు వైద్యులు కొరత ఏర్పడుతుంది. మందుల కొరత ఎప్పుడూ ఉన్నది.

పశుగణాభివృద్ధికి ప్రతిపంచాయతీకి ఒక ఆబోతును సప్లయి చేస్తుదానిపోషణ ఆదాయ లేని పంచాయతీల మీద రుద్దకుండా సమితులే దానిని గురించి ఆలోచించాలి.

ఏజెన్సీ ప్రాంతాలు ఎక్కువ వర్షప్రాంతాలు అవుటవల్ల నెల్లూరు గొర్రెలు మన్యం రైతాంగం పెంపకే ఇక్కడ అన్ని ప్రాంతాలకంటే బాగా పెరగటానికి అవకాశాలున్నవి

యార్క్‌షైరు పందులు : దీని మాంసము, పిల్లలు మంచి అదాయము నిచ్చును ఇది మామూలు పందివలెకాక తవుడు, దుంపలు అవరాల పొట్టు తినును దీనికి లక్ష్యమగు దుంప పదార్థములు అడవులలోనే ఎక్కువగా దొరుకును అయినప్పటికీ కొన్ని ఏజెన్సీ సమితులు నామమాత్రమైనా రైతాంగానికి ఈ పందుల సప్లయికియ్యించి నట్టులేదు

అలాగే లెగహారన్ కోళ్ళు, రోడయిలెండ్ రెడ్డు వీటికు తినుటకు పనికివచ్చే పురుగులు కూడా మన్యంలో దొరుకును ఇవి అన్నియు రైతాంగానికి, గిరిజన బ్లాకుల మట్టుకు ముందుగా సప్లయిచేసి బాయిదాలమీద డబ్బు కట్టుకునేటట్టుచూడాలి కాని ముందుగానే పెట్టుబడి పెట్టాలంటే రైతాంగం వీటన్నింటికు దూరంగా వుంటారు ప్రస్తుతం ముందు డబ్బుకట్టించే పద్ధతే జరుగుతోంది.

## సహకారోద్యమం

గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి ముఖ్యమయిన సంస్థలు మూడు పంచాయతీ సహకార సంఘం, పాఠశాల ఇవి ప్రజాసంస్థలే కనుక ఒకదాని కొకటి తోడుగా గ్రామీణ సాంఘిక, ఆర్థిక అభివృద్ధి సాధనకు దోహదకరంగా పనిచేస్తూ ఉంటాయి గ్రామస్థాయిలో ముఖ్య కార్యక్రమమంతా వీటిద్వారా జరుగుతుంది. సహకార సంఘాలు ప్రజాస్వామ్య పద్ధతిలో నడిచే స్వతంత్ర సంస్థలు. ఇటువంటి సహకారాలు ఏజెన్సీప్రజానీకానికి లేకపోయినా అదనపు దోపిడీపద్ధతిని మాత్రం ప్రభుత్వం ప్రజలమీద రుద్దుతుంది.

గిరిజన కార్పొరేషన్ : ఇది ఏజెన్సీ అన్ని ప్రాంతాలలో ప్రవేశ పెట్టారు. ఏజెన్సీ ప్రజలను షావుకార్ల దోపిడీనుండి, తప్పుడు తూకాల నుండి రక్షించటంకొరకు మలయప్పన్ గారు యిచ్చినరిపోర్టులో యిది ఒకటి. ఆయన వ్రాసిన ప్రకారం కార్పొరేషన్ గిరిజనులకు ఉపయోగపడితే ఇది ఉండటం చాలామంచిది. దీనివల్ల గిరిజనులకు ఏవిధమైన సహకారంలేదు సరిగదా షావుకార్లను మరిపించే దోపిడీ ప్రభుత్వమే చేస్తుంది. ఈ దోపిడీని తెరవెనకాల ఉండి ఉద్యోగస్థులను బలపరచే పెద్దలకు మాత్రమే పండుగ. వేలు అప్పులు ఇస్తున్నారు దౌర్జన్యంగా రైతాంగం తెచ్చే చింతపండు కట్టం రు. 30 లు చేసి కొని రు 60/లు చేసి కాకినాడలో అమ్మి రు 40లు అమ్మినట్లు ఖమాఖర్చులు వ్రాస్తున్నారు ఈ చింతపండుకు చీటీ పద్ధతి మీద పోటీమార్కెట్టు కావాలని ఏజెన్సీరైతుసంఘం ఉపవాసదీక్షలు చేయటమేగాకుండా, గోకవరం రైతాంగం రైతు దగ్గరనుండి బలవంతాన తీసుకునే గుత్తాధికారం ప్రభుత్వానికిలేదని కోర్టులోదావా వేసి హైదరాబాదు వరకు వెళ్ళి చీటీ పద్ధతి సంపాదించిన తరువాత ఒక నెలరోజులు చీటీ ఇచ్చినట్లే ఇచ్చిమరల ఆపుచేశారు. ఈ కార్పొరేషన్ద్వారా తక్కువ ధరలకు జీవితావసర వస్తువులు ప్రజలకు అందించాలి ఏకొద్దిమందికో బియ్యం సప్లయిచేస్తున్నారంటే అదికూడా నూటికి 10 మందికైనా అందుటలేదు. ప్రభుత్వం ఈ కార్పొరేషన్ను సక్రమంగా నడిపించుటకు ప్రయత్నమూ చెయ్యటంలేదు పోనీ పంచాయతీ సమితులకు వప్పగించటమూలేదు ఏజెన్సీలో వెదురు పుల్లా కూపుల వల్ల లక్షల కొలది అదాయం ప్రభుత్వానికి వస్తుంది. ఇవి సహకార సంఘాలు పెట్టి ఏజెన్సీ ప్రజలచే పనిచేయిస్తే వారి ఆర్థిక పరిస్థితుల మార్పుకు చాలా తోడ్పడుతుంది ఇదికాదా ముందే ప్రజల దగర నుండి ఆర్థిక సహకారం కోరితే ఏ నాటికి జరిగేది మాత్రంకాదు

సహకార ఉద్యమాలంటే ప్రజలు ఎంతో ఉత్సాహంతో సహకరించేవిధా ఉండాలి పీడింపబడి ఉంటే ప్రజలు అనాటి కానాడు దూరపోతూ ఉంటాయిగాని, ఈ ఉద్యమాలు ముందుకుసాగవు ప్రజల పరిస్థితులు మారవు.

## పరిశ్రమలు

ఏజెన్సీలో పరిశ్రమలకు తగిన అవకాశాలు లేనట్లుగా చాలా సమితులలో నిర్లక్ష్యం జరుగుచున్నది, పరిశ్రమలకు కేటాయించిన డబ్బు ఏ విధంగా ఖర్చు చేయాలా ? అని ఆలోచిస్తున్నారు తప్పితే, పరిశ్రమల స్థాపించుటద్వారా గిరిజనుల ఆర్థిక పరిస్థితులు మార్చవచ్చునని ఆలోచించుటలేదు

ఏజెన్సీలో ముఖ్యంగా వడ్రంగం కమ్మరం, కుట్టుపరిశ్రమ, చర్మాల పరిశ్రమలు, నూనె గానగలు, కుండలు (కుమ్మరి), చేనేత, వెదురు బుట్టలు చాపలు అడ్డాకు పరిశ్రమ తాటాకు చేసే పరిశ్రమ, నవారునేత మొదలయిన పరిశ్రమలను స్థాపించి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయంతీసే సావకాశం అన్ని ప్రాంతాలలోకంటే ఏజెన్సీలలో ఎక్కువ యున్నది ఇవి స్థాపించుటలో ప్రజలయొక్క ఆర్థిక పరిస్థితులు ఏమాత్రం గుర్తించటం లేదు సరిగదా, ఉద్యోగులకు సమితి సభ్యులకు ఉండే మొహమాటములు, సంబంధాలను దృష్టిలో పెట్టుకుని స్థాపించటం జరుగుచున్నది. ఆ పరిశ్రమలనుస్థాపించిన తర్వాతవాటియొక్క ఫలితాలనుకూడా గుర్తించకుండా ఆ డబ్బును ఏదో రూపంలో ఖర్చు చేసే ఆ పని పూర్తి అయినట్లుగానే తృప్తిపడటం మరీ ఘోరం ఏ సెంటరులో ఏ పరిశ్రమను ప్రోత్సాహించాలి అనేది దృష్టిలో పెట్టుకుని, పారిశ్రామిక సహకారసంఘములను స్థాపించి, పరపతి సౌకర్యములు కలుగజేయ్యాలి. ప్రకృతి సంపదలైన యినపరాయి అభ్రకం, మెరుగుమట్టి, పెచ్చులరాయి మొదలైన అనేక ఖనిజాలు కూడా ఏజెన్సీలో యున్నవి.

ఉదాహరణకు : అడ్డతీగల సమితికిచెందిన భీమవరం ఇసరాయి క్వారీలో 1952 లో రెండువేలమంది కూలీలు పనిచేసి జీవించేవారు అమ్మ పెట్టాపెట్టదు. అడుక్కు తిననీయదన్నట్టుగా ప్రభుత్వం ముఠాదారులీజు రద్దుచేసి ప్రయివేటుగా మరియొక కాంట్రాక్టరుకిచ్చింది ఇంతవరకు ఆ కాంట్రాక్టరు పని మొదలు పెట్టలేదు సరిగదా ఆ రాయి త్రవ్విన గొయ్యికి ప్రమాదాలు జరగకుండా చుట్టూ కంచె కూడా వెయ్యలేదు ఇటువంటి పెద్ద అదాయం వచ్చే పరిశ్రమలనే ప్రభుత్వం

(మిగతా 6 వ పేజీలో)

పొలంనుండి

— పి. యన్. ప్రభాకర రెడ్డి

# నేటి ప్రపంచం

# పచ్చి యుద్ధోన్మాదానికి తాము విముఖులమని నిరూపించుకున్న అమెరికా ప్రజలు

**అమెరికా చరిత్రలో ఎన్నడూ లేనంత గొప్ప మెజారిటీతో డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి జాన్సన్ అధ్యక్ష ఎన్నికలలో గెలుపొందారు. ఇంత అసాధారణ విజయం ఆయనకు చేకూరడానికి కారణం ఏమిటి ?**

కెన్నెడీ హత్యానంతరం అధ్యక్ష పదవిలోకి వచ్చిన తరువాత జాన్సన్ పాలన పానతీరు అంతర్జాతీయ రంగంలో ఆయన ప్రభుత్వం కృషి ఇందుకు కారణమని అనుకోవడం పొరపాటు అమెరికా సామ్రాజ్యవాద ప్రభుత్వాలకు భిన్నంగా ఆయనేమీ వ్యవహరించలేదు నిజానికి కెన్నెడీ హయాములో కొంత తగ్గుముఖం పట్టిన అంతర్జాతీయ ఉద్రిక్తతను జాన్సన్ ప్రభుత్వం తిరిగి తీవ్రస్థాయికి తీసుకెళ్ళింది. ఉత్తర వియత్నామ్‌పై ప్రత్యక్ష సాయుధ చర్యలకు ఒడిగట్టింది క్యూబాపై కవ్వింపు విధానాన్ని తిరిగి తీవ్రంచేసింది సైప్రస్‌పై టర్కీ దురాక్రమణ చర్యలను పురిగొల్పింది. కాంగోలో సైనిక జోక్యాన్ని తీవ్రంచేసింది. హిందూ మహాసముద్రంలోకి తన నౌకాదళాన్ని పంపడానికి ఉద్దేశించింది అణ్వస్త్ర పాటవపరీక్షల పాక్షికనిషేధపు ఒప్పందంపరిశీలకి విరుద్ధంగా అంతరిక్షంలో అణ్వాయుధ పరీక్షలను తిరిగిప్రారంభించడానికి తనకుగల శక్తి సామర్థ్యాలను పరీక్షించుకోవాలనికూడా అనుకుంది ఇవి జాన్సన్ ప్రభుత్వ వ్యవహారాల్లో కొన్ని ముఖ్యాంశాలు ఇక దేశంలో నీగ్రోలకు పరిమితంగా పౌరసత్వాలను కలిగిస్తూ కెన్నెడీ తలపెట్టిన చట్టాన్ని ఒక వైపున ఆమోదిస్తూనే మరో వైపు నీగ్రోలపై పోలీసు జులుంకాండను తీవ్రమొనర్చింది.

ఇవన్నీ చూచే అమెరికా ఓటర్లు జాన్సన్‌కు ఇంత అపూర్వమైన మెజారిటీతో విజయం చేకూర్చారనుకోవడం హాస్యాస్పదమవుతుంది ఆయన విజయం మామూలు స్థాయిలోనేఉండేది

అయితే, ఇంత పెద్ద విజయం ఆయనకు చేకూర్చిన దేమిటి ? ఆయన ప్రత్యర్థి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి అయిన బారీ గోల్డువాటర్ ఆయనకు చరిత్రాత్మకమైన ఈ విజయం చేకూర్చి పెట్టారు విడ్డూరంగా ఉన్నా ఇది కటిక సత్యం

పచ్చి అణు యుద్ధోన్మాది.— కరడుగట్టిన జాత్యాహంకారి, అమెరికా ప్రజలే 'ఉన్మాదు'లనే వారిలో మొనగాడూ అయిన బారీ గోల్డువాటర్ ఎన్నికల ప్రచారం ధోరణి మొదట ఆయనను బలపరచ దలచుకున్నవారిని సయితము హడలగొట్టి జాన్సన్ వైపు తిప్పింది

ఆ ఎన్నికల ప్రచారం ప్రారంభంలోనే ఉత్తర వియత్నామ్‌పై అణుబాంబులను ప్రయోగించి అయినాసరే దక్షిణ వియత్నామును దక్కించుకోవాలని ఆయన పలికిన సుభాషితం మిగతా ప్రపంచ ప్రజలమాట అటుంచి, అమెరికాలోనే దిగ్భ్రాంతి కలిగించింది రోత పుట్టించింది. ఈ యుద్ధోన్మాద స్థాయిని గోల్డువాటర్ రానురాను పెంచుకొంటూ వచ్చారు జాన్సన్ ప్రభుత్వం గట్టిగా వ్యవహరించడం లేదని విమర్శించారు ఈయన ఎన్నికలలో నెగ్గినట్లయితే శాంతికి, అమెరికా శ్రేయస్సుకేఅత్యంత ప్రమాదకరమనే ఆందోళన అమెరికాలోనే రోజురోజుకి తీవ్రమవుతూవచ్చింది కొందరుముందు రిపబ్లికన్‌పార్టీ ప్రముఖులుకూడా ఈ ఆందోళనను వ్యక్తం చేశారు గోల్డ్‌వాటర్ ఎన్నికల ప్రచారం సాగినకొలదీ జాన్సన్ విజయము - ఘనవిజయం ఖాయమని తేలిపోనారంభించింది. ఈ విధంగా జాన్సన్‌కి ఇంతపెద్ద మెజారిటీతో విజయాన్ని చేకూర్చింది ముఖ్యంగా బారీ గోల్డ్‌వాటరే

జాన్సన్ విజయాన్ని అభినందిస్తూ సోవియట్ నాయకులు ప్రకటించిన సందేశంలో అన్నట్లు ఈ విజయంలో ఒక విషయం ప్రస్ఫుటంగా వెల్లడయింది అణుయుద్ధానికి అమెరికా ప్రజలు విముఖులనీ ప్రచ్ఛన్న యుద్ధ విధానాలతో వారు విసుగెత్తి పోయారనీ ఈ ఎన్నికల ఫలితాలు వ్యక్తం చేస్తున్నాయి ఈ ప్రజాభిప్రాయాన్ని జాన్సన్ ఇకమీదట తన కార్యాచరణలో ఎంతవరకు ప్రతిబింబిస్తారో చూడాలి.

ఎన్నికల ఫలితాలు వెలువడగానే ఇక కెన్నెడీ రూపొందించిన విధానాలకు విజయమనీ తాను ఆ విధానాలనే అనుసరిస్తాననీ సుస్థిరశాంతికై తన సర్వశక్తులు కృషిచేస్తాననీ, జాన్సన్ అమెరికా ప్రజలకు వాగ్దానం చేశారు ఈ వాగ్దానాన్ని ఆయన ఎంతవరకు నిలబెట్టుకుంటారో చూడాలి.

## అమెరికా గడ్డపైనే ఒక అమెరికన్ వలస

సామ్రాజ్యవాద దేశాలు విదేశాలను ఆక్రమించుకుని వాటిని తమ వలసదేశాలుగా మార్చుకొని దోచుకోవడం మనమెరుగుదుము కాని, ఈ విధమయిన వలస విధానానికి రోజులు నిండడంతో సామ్రాజ్యవాద దోపిడీదారులు తమ పద్ధతులను మార్చుకుంటున్నారు. సామ్రాజ్యవాద శిబిరానికి నాయకత్వం వహిస్తున్న అమెరికావారే ఈ కొత్త పద్ధతులకు చక్కని ఉదాహరణనుకూడా చూపుతున్నారు.

అమెరికాలోని న్యూ మెక్సికో రాష్ట్రంలో రెడ్ ఇండియన్ల రిజర్వేషన్ (ప్రత్యేక ప్రాంతం) ఒకటుంది దట్టరిక్కా అటువంటి రిజర్వు ప్రాంతాల్లోని సంపద అక్కడిప్రజలదే ఈ న్యూ మెక్సికో రిజర్వులో ఐర్నెల్ అండ్ కంపెనీ అనే అమెరికా వర్తక సంస్థ 4½ లక్షల డాలర్ల ఖర్చుతో ఒక ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీ పరిశ్రమను నెలకొల్పింది ఇందులో విశేషం ఏమంటే - ఈ డబ్బులో పైసాకూడా ఆ కంపెనీది కాదు అదంతా అక్కడి రెడ్ఇండియన్ తెగదే. అంతేకాదు ఆ కంపెనీకి ఆ తెగ దీర్ఘకాల రుణం కూడా ఇచ్చింది. ఇదంతా ఆ తెగ ఐశ్వర్యానికి ప్రతిబింబమని అనుకోవడం పొరపాటు. తక్కిన తెగల్లాగానే ఇక్కడి తెగదీ గర్భ దరిద్రపు బ్రతుకే

అయితే కొద్ది సంవత్సరాల క్రితం రిజర్వులోని తెగపై ప్రకృతి చల్లనిచూపు చూచింది అక్కడ యురేనియమ్ లభిస్తుందని వెల్లడయింది దేముడయితే వరమిచ్చాడు కాని మధ్యలో పూజారి ఉంటాడుమరి. ఆ యురేనియమ్‌ని ఉపయోగించే పరిశ్రమ నెలకొల్పే లైసెన్సు ఒక పెద్ద అమెరికా సంస్థ కొట్టేసింది ఆ తెగకు కొద్దిపాటి 'రాయల్టీ' ముట్టింది ఆ డబ్బును ఎలా ఉపయోగించాలని ఆ రెడ్ ఇండియన్ తెగనాయకులు ఆలోచించారు సొంతంగా ఒక ఫ్యాక్టరీ నిర్మించుకుంటే, తమ

(మిగతా 6 వ పేజీలో)

# ఏమైనా సరే, దిగనన్న బొలీవియా అధ్యక్షుని పలాయనం

ఏలాంటి ప్రదర్శనలూ సమ్మెలూ జరిగినాసరే తన అధ్యక్షపదవికి రాజీనామా ఇచ్చేది లేదని మొన్న మొన్నటి దాకా పలికిన బొలీవియా అధ్యక్షుడు (మాజీ) పాజ్ ఎస్టెన్ సోరో, నేడు పెరూ దేశంలో ఒక కాందిశీకుడుగా తలదాచుకున్నారు విద్యార్థులూ కార్మికులూ ఇతర సామాన్య కష్టజీవులూ కలిసి ముప్పేటగా సాగించిన పోరాటం ఎదుట ఆయనకు తోకముడిచి పలాయనం చిత్తగించక తప్పలేదు

ప్రభుత్వసైన్యంలోనే పెద్దభాగం ప్రభుత్వ వ్యతిరేక పోరాటంలో చేరడంతో పాజ్ఎస్టెన్ సోరో ప్రభుత్వం పతనం కాకతప్పలేదు.

కొన్నాళ్ళు వైమానిక దళాధిపతిగానూ ఆ తర్వాత మొన్నటివరకూ ఉపాధ్యక్షుడుగానూ ఉన్న జనరల్ రెనిబారియన్ టోస్ ఇప్పుడు ప్రభుత్వాధినేతగా అధికారం స్వీకరించారు ఈయన ఉపాధ్యక్షుడుగాఉన్నప్పటికీ ప్రజాపోరాటం పక్షం వహించారు

బొలీవియాలో ఈ పోరాటం ఆ సమయంలో అమెరికా సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంగానే సాగింది అసలు విద్యార్థుల ప్రదర్శనలు ముందుగా ప్రారంభమయినది అమెరికా రాయబార కార్యాలయమూ అమెరికా ప్రచార శాఖాధికారి కార్యాలయంవద్దనే అనేక చోట్ల విద్యార్థుల ప్రదర్శకులు అమెరికా సామ్రాజ్యవాద వ్యతిరేక నినాదాలు చేశారు. పాజ్ ఎస్టెన్ సోరో ప్రభుత్వం, అమెరికా వారి కంటూగా వ్యవహరించి ఆ ప్రదర్శకులపై దారుణంగా పోలీసు కాల్పులు సాగించింది. అనేకులు ఆ కాల్పుల్లో మరణించారు. ఇంకా ఎందరో గాయపడ్డారు.

అదే సమయంలో దేశంలోని బొగ్గు గని కార్మికులు కూడా విద్యార్థుల పోరాటానికి అండదండగా సమ్మె ప్రారంభించారు గని కార్మికపోరాటమూ విద్యార్థిపోరాటమూ నిర్వీర్యం కాకుండా చేయడానికి పాజ్ ఎస్టెన్ సోరో ఎత్తో ప్రయత్నించారు గని పరిశ్రమ కేంద్రమయిన ఒరురోనగరానికి ఇందుకోసం అదనపు సేనల్ని కూడా పంపారు

ఈ ఘటనలకు కొంత కాలం ముందుగా జరిగిన పరిణామాలను కూడా తెలుసుకోవడం బొలీవియా ప్రజల పోరాట స్వభావాన్ని అర్థం చేసుకోడానికి తోడ్పడుతుంది.

జూలై మాసంలో వాషింగ్టన్‌లో జరిగిన "అమెరికా రాజ్యాల సమితి సమావేశం, సభ్యదేశాలు క్యూబాతో దౌత్య సంబంధాలను తెంచుకోవాలని తీర్మానించినప్పుడు మెక్సికో చిలి ఉరుగ్వేలతో పాటు బొలీవియా కూడా, ఆ తీర్మానాన్ని బలపరచడానికి నిరాకరించింది. ఆ వైఖరిని దేశదేశాల్లోని అభివృద్ధి కాముకులంతా మెచ్చుకొన్నారు

కాని అమెరికా సామ్రాజ్యవాదులుఅంత తేలికగా వదిలిపెట్టలేదు ఆ దేశాలపై— ముఖ్యంగా చిలి ఉరుగ్వే బొలీవియాలపై విపరీతంగా ఒత్తిడి తేవడం ప్రారంభించారు ముందు చిలి, ఆ తరువాత ఉరుగ్వే, ఆ పైని బొలీవియాప్రభుత్వాలు లొంగిపోయాయి బొలీవియాలోని పాజ్ ఎస్టెన్ సోరో ప్రభుత్వం లొంగిరాక తప్పదని "న్యూయార్క్ టైమ్స్ పత్రిక అగస్టు 18నాడే బాహాటంగా ప్రకటించింది.

బొలీవియా అమెరికా సహాయంపైని ఆధారపడింది. అందుచేత వాషింగ్టన్ తీర్మానానికి బొలీవియా కూడా అంగీకరిస్తుందనే అనుకుంటున్నార'ని ఆ పత్రిక రాసింది. అలాగే జరిగింది.

కాని ఈ మూడు దేశాల ప్రభుత్వాలూ ఈ విధంగా ద్రోహం చేసినప్పటికీ, ఆ దేశాల నుండి క్యూబారాయబార ప్రతినిధులు స్వదేశానికి వెళ్ళిపోతున్నప్పుడు అక్కడి ప్రజలు ప్రేమపూర్వకమూ వీరోచితమూ అయిన వీడ్కోలు ఇచ్చారు అగస్టు28నబొలీవియారాజధానిలాపాజ్ విమానాశ్రయంలో ట్రేడ్‌యూనియన్ల ప్రతినిధులేకాకుండా మేధావులు కూడా అసంఖ్యాకంగావచ్చి క్యూబా దౌత్యప్రతినిధులకు ఘనమైన వీడ్కోలిచ్చారు

అమెరికా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా దక్షిణ అమెరికా దేశాల్లో సాగుతూన్న పోరాటాన్ని వాషింగ్టన్ తీర్మానమూ, ఆ తరువాత జరిగిన ప్రతిఘటనా రూపాలూ నిజానికి మరింత తీవ్రం చేశాయి అగస్టు, సెప్టెంబరు మాసాల్లో ఇంచుమించు దక్షిణ అమెరికా దేశాలన్నిటిలోనూ పెద్దఎత్తున ప్రదర్శనలూ రాజకీయ సమ్మెలూ సాగాయి

అమెరికా ఎంత ఒత్తిడి తెచ్చినా లొంగకుండా నిలబడిన మెక్సికో ప్రభుత్వం దక్షిణ అమెరికా దేశాల ప్రజలందరి మన్ననల నందుకుంది.

వాషింగ్టన్ తీర్మానానికి కారకులయిన అమెరికా సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడడం దక్షిణ అమెరికా దేశాల రక్షణకై పోరాడడమే అనే భావం దక్షిణ అమెరికా ప్రజల్లో బలంగా నాటుకొంది.

బొలీవియా ప్రజా పోరాటానికి మూలం ఈ పరిణామాలే.

విద్యార్థుల ప్రదర్శనలూ గని కార్మికుల సమ్మెలుగా ప్రారంభమైన ఈ పోరాటం నానాటికీ సంఘటితరూపం తీసుకుంది.

దేశంలోని వివిధ కార్మిక సమాఖ్యలూ, విశ్వ విద్యాలయ విద్యార్థుల సమాఖ్య సెకండరీ పాఠశాలల విద్యార్థుల సమాఖ్య అన్నీ కలిసి "ప్రజాతంత్ర స్వాతంత్ర్య రక్షణ కమిటీ గా ఏర్పడ్డాయి ప్రజాపోరాటం ఈ సంస్థ అధ్వర్యాన సాగింది.

ఈ పోరాటాన్ని అణచడంలో ఉపాధ్యక్షుడయిన జనరల్ రెని బారియన్‌టాస్‌ని కూడా వంతు కలుపుకోడానికి పాజ్ ఎస్టెన్‌సోరో ప్రయత్నించాడు. ఆ సమయంలో కొచబాంబానగరంలో వున్న అతనిని రాజధానికి రప్పించడానికి ప్రయత్నించారు. విద్యార్థిపోరాటం మొట్టమొదట ప్రారంభమయినది కొచబాంబానగరంలోనే.

ఈ పోరాటాన్ని అణచడానికి సాధనంగా ఉపయోగించ దలచుకున్న సైన్యంలోనే పెద్దభాగం ఎదురు తిరగడంతో పాజ్ ఎస్టెన్‌సోరో, దేశంవిడిచి పారిపోక తప్పిందికాదు. జనరల్ రెని బారియన్‌టాస్ ప్రభుత్వాధినేతగా అధికారం స్వీకరించారు.

కొత్తప్రభుత్వం రైతులకు భూమిపై హక్కుకు హామీ ఇస్తామనీ దేశ ఖనిజసంపదను పదిలపరుస్తామనీ వాగ్దానాలు చేసింది.

ఇంతటితోనే ప్రజాపోరాటం పూర్తి విజయాన్ని సాధించిందని అనుకోవడం పొరపాటు అవుతుంది కొత్త ప్రభుత్వంలో ఎటువంటివారు ఉంటారో చూచినమీదటే దానిని గుర్తించడమా లేదా అన్న విషయాన్ని నిర్ణయించుకుంటామని అమెరికా ప్రభుత్వం అన్నమాటలు, ఎటువంటి ప్రమాదకర పరిస్థితుల నింకా ఎదుర్కొనవలసివుందో స్పష్టం చేస్తున్నాయి. బొలీవియా ప్రజలు రక్తమోడ్చి సాధించుకొన్న ఈ విజయాన్ని వమ్ము చేసేందుకు అమెరికా ప్రభుత్వంవిశ్వప్రయత్నంచేస్తుందనేదినిస్సందేహం. ఆ కుతంత్రాలను సాగనీయకుండా చేసి తమ విజయాన్ని పటిష్టం చేసుకొని నిజమైన సర్వస్వతంత్ర, ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని నెలకొల్పుకొని విప్లవాత్మక సంస్కరణలను సాధించుకోవలసిన కర్తవ్యం బొలీవియా ప్రజలముందున్నది.

— తాపీ మోహనరావు

# తెలుసుకోతగ్గ విశేషాలు

## అట్లాంటిక్ కూటమి ఉమ్మడి అణ్వాస్త్ర పథకానికి చుక్కెదురు

అట్లాంటిక్ కూటమి ఉమ్మడి అణ్వాయుధ పథకాన్ని, దాని మూలపురుషులు ఏ ముహూర్తాన తలపెట్టారో గాని, మొదటినుండీ దానికి ఏదో ఒక అవాంతరం ఎదురవుతూనే ఉంది. కూటమిలోని తక్కిన దేశాలకన్నా అమెరికా, పశ్చిమ జర్మనీలే ఈ పథకం గురించి గట్టి పట్టుదల చూపుతూ వచ్చాయి బ్రిటన్, ఫ్రాన్సులు తమ సొంత అణ్వాయుధ బలం కలిగిఉండాలనే వైఖరిని మొదటినుండీ కనబరుస్తూనే ఉన్నాయి ఒక దశలో బ్రిటన్, మెత్తబడినా, ఫ్రాన్స్ ఏమయినాసరే సొంత అణ్వాయుధాలు తయారు చేసుకు తీరవలసిందేనని పట్టు బట్టింది — తయారు చేసుకుంది కూడా.

ఇప్పుడు ఈ పథకం మరొకసారి తీవ్రమయిన ప్రతిఘటనను ఎదుర్కొంటూంది.

ఈ పథకం ఎంతవరకు ప్రయోజనకరమన్నది ఇంకా తేలవలసి ఉన్నదని బ్రిటిష్ రక్షణమంత్రి కొద్దిరోజుల క్రితం బహిరంగంగానే సవాల్ చేశారు.

నార్వేకూడా ఇప్పుడీ పథకానికి తీవ్రమైన వ్యతిరేకతను ప్రకటించింది.

అణ్వాయుధాల వ్యాప్తికి తన ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకమని నార్వే ప్రధాని ఐనర్ గెర్హార్డ్సెన్ ఇటీవల నార్వే రాజధాని ఆస్లోలో ఒక పత్రికా గోష్ఠిలో ఖచ్చితంగా ప్రకటించారు, అట్లాంటిక్ కూటమి ఉమ్మడి అణ్వాయుధ పథకం అణ్వస్త్రాల వ్యాప్తితో సమానం కాబట్టి ఆ పథకానికికూడా తాము వ్యతిరేకమని ఆయన స్పష్టంగా చెప్పారు. అట్లాంటిక్ కూటమి కౌన్సిల్ సమావేశంలో ఈ అభిప్రాయాలను ఖచ్చితంగా చెప్పదలచుకున్నామని కూడా ఆయన ఆ పత్రికా గోష్ఠిలో తెలిపారు,

నార్వే ప్రధాని చేసిన ఈ ప్రకటనకు ఒక్క నార్వేలోనే కాకుండా ఉత్తర యూరప్‌లోని ఇతర దేశాల్లో కూడా హర్షామోదాలు వ్యక్తమయాయి

డెన్మార్క్ ప్రభుత్వం కూడా ఇదే వైఖరిని అవలంబించాలని ఆ దేశంలోని 'అణ్వాయుధ విసర్జనోద్యమం' ఒక విజ్ఞప్తిని ప్రకటించింది.

నార్వే ప్రధాని ప్రకటన సరయిన సమయంలో వెలువడిందని స్కాండినేవియా దేశాల (స్వీడన్ నార్వే డెన్మార్క్) పత్రికలు అనేకం వ్యాఖ్యానించాయి. ఉమ్మడి అణ్వాయుధ పథకం త్వరగా అమలుజరగాలని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ఒత్తిడి తెస్తున్న విషయాన్ని అందరూ గమనిస్తున్నారు

అట్లాంటిక్ కూటమి ఉమ్మడి అణ్వాయుధ పథకాన్ని అమలు జరపడం అంటే అణ్వాయుధాలను మరికొంత వ్యాపింప జేయడమే అని అట్లాంటిక్ కూటమిలోని అనేక దేశాలు స్పష్టంగా గ్రహించాయి అని ఈసందర్భంలో 'క్రిస్టెలిగ్ట్ డాగ్బ్లాడ్' అనే డెన్మార్క్ పత్రిక రాసింది

ఉమ్మడి అణ్వాయుధ పథకానికి, కూటమి రాజ్యాల్లోనే వ్యతిరేకత అంతకంతకు పెరగడంతో అమెరికా సామ్రాజ్యవాదులు ఇప్పుడు కొత్తపన్నాగం పన్నుతున్నట్లు కనబడుతూంది. వీరు అట్లాంటిక్ కూటమి ఉమ్మడి అణ్వాయుధ పథకాన్ని చల్లచల్లగా జారవిడిచి పశ్చిమ జర్మనీతో ద్విపక్ష అణ్వాయుధ బలాన్ని ఏర్పాటు చేసుకోవచ్చుననే అభిప్రాయం అంతకంతకు బలపడుతూంది పశ్చిమ జర్మనీ ప్రత్యేకరాయబారి గ్రెవి ఇటీవల వాషింగ్టన్‌లో రహస్యసంభాషణలు జరపడమూ, పశ్చిమజర్మనీ ప్రధాని ఎర్హార్డ్ ప్రసంగాల ధోరణీ ఈ అనుమానాన్ని బలపరుస్తున్నాయి ఇదే గనుక జరిగినట్లయితే పశ్చిమ జర్మనీ సైనికతత్వ ప్రతీకార వాదులకు అణ్వాయుధాలు, ఏ లాంటి ముసుగూ లేకుండా బాహాటంగానే లభించడం ఖాయం

## పశ్చిమ జర్మనీ యుద్ధోన్మాదుల వ్యాప్తి

పశ్చిమ జర్మనీలో తిరిగి చెలరేగుతున్న సైనికతత్వానికీ, అక్కడ సాగుతున్న ప్రతీకార విధానాలకూ అక్కడి బడా పెట్టుబడి దారీవర్గాలే మూలాధారమన్నది అందరికీ తెలిసిన విషయమే

వీరు దేశదేశాల్లో ఎలా చల్లచల్లగా వ్యాపిస్తున్నారో ఇటీవల బయటపడింది. ఆయా దేశాల్లో దివాలాతీసిన భూస్వాముల ఎస్టేట్లను కొనివేయడంద్వారా వీరు తమ స్థావరాలను నేర్పరచుకుంటున్నారు. ఇలా పెద్ద పెద్ద ఎస్టేట్లను కొనివేయగల అవకాశాలు దాగాఉన్న దేశాల్లో ఆ వ్యవహారాలను చూడ్డానికి కొన్ని వ్యాపారసంస్థలు కూడా వెలిశాయి. గ్రీ.సు. ఇటలీ. స్పెయిన్, స్విట్జర్లెండు, ఫ్రాన్స్, కెనడా దేశాల్లోనూ, దక్షిణ అమెరికా దేశాల్లోనూ ఇటువంటి సంస్థలున్నాయి గ్రీసులో ఈ విధంగా వందలకొలది యకరాల ఎస్టేట్లను ఇటీవలనే పశ్చిమజర్మన్ పెట్టుబడిదారులు కొనివేశారు.

ఈ విధంగా ఎస్టేట్లను కొని ఆయా దేశాల్లో నేర్పరచుకొనే స్థావరాలను వీరు ఆర్థిక వ్యవహారాలకు మాత్రమే కాకుండా రాజకీయ ప్రయోజనాలకు కూడా ఉపయోగిస్తారనేది వేరే చెప్పనక్కరలేదు అర్జెంటైనా అంతరంగిక వ్యవహారాల్లో అక్కడి జర్మన్ వలసదారుల పలుకుబడి ఎక్కువగా ఉంది దక్షిణ అమెరికాలోని మరొక దేశమయిన పెరాగ్వే విషయం చెప్పనే అక్కరలేదు అక్కడ జర్మన్ జాతీయుడయిన స్ట్రోస్నర్ నియంతగా ఉన్నారు అక్కడ ఈ జర్మన్ వలసదారులు పాలక జాతిగానే వ్యవహరిస్తున్నారు ఈ విధంగా ఆయా దేశాల్లో స్థావర మేర్పరచుకొంటున్న పశ్చిమ జర్మనీ ధనికవర్గాలు పశ్చిమ జర్మనీ సైనికతత్వ ప్రతీకారవాదుల పందెమాంగ దళాలుగా తయారవుతున్నారు.

## నిజం చెప్పినందుకు ప్రతిఫలం

అమెరికా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు పుట్టినిల్లని కొన్ని వర్గాలవారు అదేపనిగా ప్రచారం చేస్తారు తక్కిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలమాట ఏమోగాని, నిజాయితీ పరులను సర్వనాశనం చేయడానికి మాత్రం అక్కడ కొందరికి సంపూర్ణస్వేచ్ఛ ఉన్నదని ఇదివరకు అనేక సందర్భాలలో రుజువయినదే ఇప్పుడు మరొక సందర్భంలోకూడా ఋజువైత మయింది.

టెక్సాస్ రాష్ట్రంలో డల్లాస్ నగరంలోని వాణిజ్యప్రముఖుల్లో జాక్‌షియాజానియర్ అనే అతను ఒకరు. ఆయనకు రాష్ట్రంలో పెట్రోలు సప్లయి వ్యాపారం పెద్దగా ఉండేది

కాని, ఇప్పు డతను ఇంచు మించు అరి పోయాడు వ్యాపారంలో దెబ్బతిని కారణం కెన్నెడీ హత్యకు కారకులయినవారు క్షమించరాని విధంగా ఉన్నమాట అన్న పాపానికి ఆయనను విలువపూఫ అర్పివేశారు

'డల్లాస్ [illegible]' అని ఆయన ఇటీవల 'లుక్' అనే ప్రముఖ అమెరికా పత్రికలో ఒక లేఖ ప్రచురించారు కెన్నెడీ హత్య జరిగినందుకు డల్లాస్ ప్రముఖులను ఆ లేఖలో ఖండించడానికి ఆయన 'సాహసించారు', ఈ హత్యకు డల్లాస్‌ది మాత్రమేకాదు బాధ్యత ఇంకా చాలామంది మూర్ఖంగా వ్యవహరించారని చెప్పి టెక్సాస్ రాష్ట్రంలోని జాతిద్వేష ఫాసిస్టుసంస్థలన్నిటినీ ఆయన దుయ్యబట్టారు అదే ఆయన చేసిన నేరం.

ఆ లేఖ అచ్చయిన మరునాటినుండి ఆయన పనిపట్టడానికి అందుకు సంబంధించిన వరాలూ, అమెరికా మార్కు 'స్వేచ్ఛ' నంతటినీ ఉపయోగించ నారంభించారు. ఆయనను అన్నిరంగాలలోనూ బహిష్కరించారు. చూస్తుండగానే ఆయనను అర్పివేశారు పైగా 'అదృష్టవంతుడు ఇంతటితోనే పోయింది' అనికూడా అన్నారు

# సాహితీస్రవంతి

## ఎండిన చేపలకథ

శ్రీ "రామారావ్"

గుడిలాంటి బడి

శిధిలమై సగంకూలి పేదలేని చెట్లలో కూరుకుపోయిన గుడిలాంటి బడి.

గుడిప్రక్కనే బడి వెనుకటి జమీందారు ఊరికి ఇచ్చిన ఇంట్లో ఉందాబడి

ఇంటి వంటింట్లో ఇప్పుడు యేదో తరగతి వుంది. పడక గదిలో హెడ్మాస్టరు కుర్చీవుంది

అయిదు సెక్షన్లుగా విడదీసిన ఆరో తరగతి మధ్యహాల్లో తడికెలతో భాగించబడివుంది

నడవా బయట ఇల్లు ఇచ్చిన దాత నిలువెత్తు 'పీటి రంగులబొమ్మ' జమీందారు బొమ్మ చెక్కు చెదరి లేదు

బడి గోడలు పెచ్చులు రాలుతున్నాయి వర్షాని కాగలేక వంగిపోయింది కప్పు కప్పు అడుగున కూలకుండా పట్టుకుంటున్నట్లు బిగించి చుట్టుకుంది బూజు ముసలివాని యెముకల్లా కాలంలో చివికి పెకుపెక్కాయి స్తంభాలు

బడికీ గుడికీ మధ్య పటుసని పడి పూరి గుడిసెల వార వెడల్పులేదు

గుడిలో కూలి సగం విరిగిన గోడలమధ్య, కళ్లులేని గబ్బిలాలమధ్య, సాలెపురుగు దారాల చిక్కులమధ్య వెలుతురు చూడని గర్భ గుడిలో—వెనుక ఉన్నాడట ఒక దేముడు

గుడిలాటిబడి.

ఈ చిన్నబడిలో రేపటి పెద్ద పౌరులు: రేపటి పౌరులు నేటి బాలురు.

రేపటి పౌరుల్లో-ఓ విజ్ఞాని-వెర్రివెధవా-అంతగొంది - లక్షాధికారి దేశనాయకుడూ బొర్బాస్కుడూ అందరూవున్నా రిక్కడఅనవాళ్ళు లేకుండా—

అందర్లో ఒకరు రాంపండు.

బడికీ గుడికీ మధ్య చెదురుగా ఉన్నాయి జిల్లేళ్ళపొదలు

రాంపండు ఇంకా చిన్నప్పుడు పండులా వుండేవాడు.

అది పండులాంటి రంగుకాదు, రక్తంలేక పాలిపోయిన రంగని డాక్టరు చెప్పాడు మందులతో రాంపండు కాస్త తెలుపు విరిగి నల్లబడ్డాడు.

మొదటివాడుకదాని ముద్దుగా ఎనిమిదో యేట బళ్లో వేసిన రాంపండు అన్న మరో పదేళ్ళు గడచినా స్కూలు దాటలేదు పదేళ్ళు దాటని రాంపండు అప్పుడే ఆరో తరగతి క్లాసందుకున్నారు

క్లాసులో రాంపండు తెలుగు మాష్టరుచెప్పే దొంగ కృష్ణుని కథ వినటంలేదు

పోనీ ప్రక్కనున్న పున్నారావులా రెండు బెంచీలవతల - సినిమాలో చిన్న పార్వతిలా వున్న చిట్టిని చూడటంలేదు, అప్పారావులా తెలుగు పండుల్ని పిలకతో సహా క్లాసు ఫ్లోజు"లో లెక్కలకాపీపై మొక్కించటంలేదు

పడగల పానకాల్లా (వాడో రౌడీ) ప్రక్కనున్నవాడితో చుక్కలాట ఆడ్డంలేదు.

మున్సబుగారి పెదగోపాలంలా- 'సిన్మాలో రేలంగారు' ఢబుష్టు ప్రక్కనున్నాళ్ళకు కంఠం ఇదించి చెప్పటంలేదు.

—తెలుగు మాష్టరు కంసుణ్ని చంపుతున్నారు క్లాసు లేచి పోయేలా

చీమ కూడా కుట్టలేదు రాంపండుకు.

కప్పు వంక చూశాడు - బూజు బూజు.

చుట్టూ గోడలవంక చూశాడు - 'నల్లుల నాశనం' 'సత్యమేవ జయతే' 'అహింసా పరమోధర్మః' 'పదులుగావున్న మేకునుంచి బరువుగా వేళ్ళాడుతుంది ప్రపంచ పటం, ప్రక్కనల్లబోర్డు పెద్ద బజారు నామాలెద్దు తన్నుకొచ్చిన పొట్టలావుంది.'

అన్నివేపులాచూసి మాష్టారి వంకచూశాడు రాంపండు

మాష్టారు కంసుడి జుట్టులా పుస్తకాన్ని గట్టిగా పట్టుకుని పొడుస్తున్నారు పద్యాన్ని. అయిపోవచ్చింది

వచ్చేదే లెక్కల క్లాసు - లెక్కల క్లాసు ప్రక్కన వాడు కిసుక్కున నవ్వాడు. ఆ ప్రక్కన వాడు వంగి వంగి విరగబడుతున్నారు

"పోస్టాఫీసు పోస్టాఫీసు"

బిగిన గుండీలు వూడిపోయాయి లాగూకు పెట్టిన చిన్న పిన్నీసు జారిపోయింది. పోస్టాఫీసు, సన్నగా నవ్వుతున్నారు ప్రక్కవాడు ఇంకోప్పుడైతే లేదూసుకో అనేవాడు రాంపండు "పక్కురాలగాడ్దాను జాటుపీకిచేతిలో పెడతాను

ఇప్పుడవేవీ అనలేదు

విడిన లాగూను, మొలత్రాడు కిందవేసి బిగించాడు

టైమవుతుంది వచ్చేదే లెక్కల క్లాసు.

దేముడా దేముడా

వరంపస్తే బాగుండును - లెక్కల మాష్టారుకు జబ్బొస్తే బాగుండును. లెక్కలమాష్టారు చస్తే బాగుండును.

"టైమిస్తున్నా రేపు కంపాసు లేకపోతే పీకనులుముతాను బుర్రకి త్రస పొడిస్తాను విగుతెంది"

చిన్న తనతోపాటు బెంచీ యెక్కిన వాళ్ళు బాకలోరి యెంకటప్పుడు లేదు-

పొటలకాష్ర లేదు-

సవరాలుకట్టే చిన్నమ్మ కొడుకు లేదు-

గొల్ల సుబ్బడు లేదు-

గయాబ్ - గయాబ్

ముందే చెక్కేశారు.

తనే మిగిలాడు - ఒక్కడు.

అందరో అయితే ఆటలో అరటిపండు సంతర్పణలో

అంతో ఇంతో

తనొక్కడే మిగిలాడు తన్నులు తినటానికి

వదిలే టైమయింది ఈ క్లాసు. వచ్చే టైమయింది వచ్చేక్లాసు.

పోనీ పక్కవాడి స్కేలు తీసుకుంటే,

ఊరుకోరు లెక్కల మాష్టరు. అమ్మో! లెక్కల మాష్టరు!

చెప్పి నాలుగురోజులైంది.

"కంపాసు పెట్టె కొనుక్కోండి "కోహినూర్ కంపెనీది. రేపటిను చీ ఆ లెక్కలు మొదలెడతాను. లేనివాడి జాట పలుస్తాము"

—జాట పలుస్తానన్న లెక్కల మాష్టరు తోటకూర కాడలా వుంటారు.

"తుండా మా ద్యుడా. చెబితే అయనే లెక్కలు చెప్పారి"

చెబుతున్న పదువులోనే లెక్కల మాష్టరు వెంట్రుకలు తెల్లబడినాయి

నాల్రోజులైంది చెప్పి

రాంపండు వంటిమీద బెత్తం పెళ్లపెళ్ళున విరిచినట్టయింది-

బెంచిమీద లెక్కంచి మీదమీదికి ఉరికి తిరుగుతున్నట్లు

లెక్కల మాష్టరు ముక్కోపి.

1+1=? రెండు అయిదువందల యేళ్ళ క్రితం అంతే ఇప్పుడూ అంతే!

కంపాస్ తెమ్మన్న రోజు లేవరిసిందే

పిడుగుపడ్డా నిముషం ఆలస్యం కాకూడదు క్లాసుకు.

లెక్కల మాష్టరు ఇంట్లో కూడా లెక్క మరచిపోడు.

క్రమం తప్పని క్రమశిక్షణ-తప్పితే శిక్ష శిక్ష

కొరికే చలైనా గోరెద్దని నీళ్ళుపోసు కుంపి గోళ్లాదగొడ్డారు కొడుతును

వచ్చికప్పైనా రాజుకోక వంట ఓనిముషం ఆలస్యమైనా వంటి టికి విస్తరి పెడతారు

లేక రంగుచీరె మాటపరనతి చుట్టుకున్నా- గుండెలదిరేట్లు తిట్టాడు వెధవ చెల్లెల్ని.

శనివారం రాత్రి అరచిపడ్డినా వస్తుతన్ని దంటాడు పిల్లల్ని

యేమి? యెందుకు? ఆయన నిఘంటువులో లేదు ఇది ఇందుకు అని నిలదీయించుకునిగాడిలో గడితప్పకుండా నడుస్తాడు లెక్కల మాష్టరు.

కాకుంటే.

తనకన్నా సర్వీసు తక్కువైన వాడు హైస్కూలు హెడ్మాస్టరయినా, బాధపడలేదు. మాష్టరు.

మనకింతే రాసి పెట్టుందనుకున్నాడు.

ముసలాడు చచ్చి విధవైన ఇరవై యేళ్ళ చెల్లెల్ని చూసి, కర్మ అన్నాడు

యెదిగొచ్చిన పెద్ద కూతురు పోదాని డివాడితో సరసాలాడుతుంటే - గదిలోవేసి డొక్క చిరిగేలా తన్నాడు కాని. ..

కూడబెట్టని కట్నానికి - దరిద్రం మూల కారణాన్ని లెక్కవేయలేదు

లెక్కల మాష్టరు.

కుండ కుదువబెట్టి భార్య తింటుంటే గుట్టుగా కాపురం చేయటం అన్నాడు.

అప్పుకు ఉన్న చెక్కమ్మి చక్రవర్తి కట్టే కాడు 'ఇవ్వద్దు మరీ' అన్నాడు.

కర్మ కర్తవ్యం తన్ను యెదుగని అనాకంఠి మనిషి లెక్కల మాష్టారు

'జామెట్రీ బాక్సు - లేదూ? అల్లాటప్పా ఆట్టాదికొచ్చావా?

లేవాలి అంతే!

"లెక్క కష్టంగా ఉంది మాష్టారూ? .."

"ఉండదూ - లెక్కంటే అంతే-"

"మొక్కగా వంగనిది మానై వంగుతుందా? కాకుంటే వంచి విరగ్గొట్టాలు."

దణ్ణం పెడ్తాను మాష్టారూ - రేపుతెస్తాను- రేపు తెస్తాను"

"బాబోయ్, అమ్మోయ్" - తను యేడుస్తున్నట్టూహించుకున్నాడు రాంపండు.

యేడుస్తున్న తనని చూసి నవ్వుతున్నాడు పుల్లి ఆముదం చలపతిగాడు. దంతలు గుద్దుకుంటున్నారు పీతిముండ కిచకిచ మంటుంది

క్లాసయిపోయింది. వచ్చేది లెక్కల మాష్టరు. వస్తాడు లెక్కల మాష్టరు

ఒకళ్ళ కంపాసు ఇంకొకళ్ళకి చూపించుకుంటున్నారు పిల్లలు.

"దీనికన్నా ఇదే మంచిది. తుప్పట్టదు. రెండువ్నర"

"హే కొయ్యి కొయ్యి - రెండున్నరట ఇలాటిదే రెండు చెప్పారు మంచిది కాదని ఇదికొన్నాను"

పోవోయ్ బోడి, నీకు తెలవకపోతే"

కొందరు చిట్టిబాబు కంపాసు చూట్టానికి చుట్టారు. వాళ్ళన్నపంపిన స్మోడాసుకంపాసు

లేవి వాళ్ళవని బాకీ - ఇవ్వాళ యెవరు తేలేదో" లేనివాడికోసం వెతుకుతున్నారు చువ్వనాతి సూరిగాడు

సంచి చంకనెట్టుకున్నాడు, రాంపండు.

పోతున్నట్లు యెవరూ గమనించకుండా త్వరత్వరగా గుమ్మం దాటాడు రాంపండు

వరండాలో మాష్టరుకంటబడకుండా ఒక్క పరుగుతీశాడు

మొండిగోడదూకి వీధిలో పడ్డాడు.

* * *

వయస్సుకు మించిన తెలివి" బొమ్మ అంటుంది రాంపండును. 'ఇంత లేదు వెధవ ఎన్ని ఆలోచనలో మనస్సులో" ముద్దుగా పడుతుంది వాళ్ళమ్మ.

వాడిలాంటి వాడు కాదు వీడు చురుకు-వీడే కావాలి అయితే అంటాడు వాళ్లనాన్న

—పాడు గుళ్లో కూర్చున్నాడు రాంపండు

ప్రక్కన గోలీలాడే గొడ్లకాసర్లనుచూశాడు కాసేపు యెగిరే మబ్బుల్లో పులినీ, మేకనూ: రాజునూ రాక్షసుణ్నీ చూశాడు కాసేపు.

కూలిన రాళ్ళమధ్య చిక్కుకున్న దేముణ్ని చూసి దయ్యాంకతలు గుర్తు తెచ్చుకున్నాడు కాసేపు.

యెదురింటి డాక్టరులా - ఆయన సినిమా యాక్టరులా - కారులో తిరిగాడు కాసేపు.

ఇంకా స్కూలు వదల్లేదు యెంతసేపిలా - మట్టిబెడ్డ లేరుకొచ్చి రాళ్ళ కేసి సూటిచూశాడు కాసేపు-

"యెంత సేపిలా"

ఇవ్వాళ తప్పించుకున్నాను రేపో; బచ్చితంగా చెప్పాలి అమ్మకు - యేమైనా సరే తెప్పించి ఇమ్మని.

"ఊరుకోరు. నేను వెళ్ళను లేకపోతే" అన్నాడు రాంపండు.

ఏలోస్లో యేంచెబుతుంది తను. ఇంట్లో బియ్యమే వెలితయ్యాయని "

ఆయన చెప్పు బాగుచేయించుకోటానికి పెట్టుకున మిగిలిన పావలా ఖర్చయింది "

' అరవవద్దని పాలదాని గడ్డంపుచ్చుకు బతిమాలాల్సివస్తుందని"

' దిట్టిమంద బీడీల కెగబడ్తే ఇంట్లో కానీ పెగల్లేదని యెలా చెప్పాలి రాంపండుకు

నే చెప్తాగా ఇవ్వాళ్టి కెళ్ళు - బంగారు కొండవిరగడూ-సాయంత్రం వచ్చేప్పుడు తప్పకుండా తెస్తారు నాన్న"

—ఇవన్నీ తెలియని వయస్సుకాదు పదేళ్ళ రాంపండుకు తెలిసీతెలియనివయస్సు రాజుల కథలు చదవి నమ్మే వయస్సు దయ్యాల కథలు చదివి వున్నవా లేవా అని అనుమానపడే వయస్సు రోడ్డుమీదనడుస్తూ గుడిచూసి దణ్ణంపెట్టే వయస్సు' గుడ్డి వాడ్ని చూసి మాయవుంటే బాగుండును కళ్ళిచ్చేవాడివి-అని కలలుకనే వయస్సు. పాలకోవికళ్ళా - బియ్యంలో రాళ్ళు సినిమాలో పెళ్ళూ-యింటి యెదురువెంబడి మేడా గొంతుకోసం గొంతుకోయటం-దొంగలు కోసం జైల్లు వేయటం.

ఉంటాయని తెలుసు. యెందుకుంటాయి ఉండాలో తెలియని చాలామంది లా రాంపండుకూ తెలియదు

అమ్మ ఇలాగే చెబుతుంది నాల్రోజులైంది-అంతా అబద్ధం, అయినా నమ్మినట్లు 'సరే' -అన్నాడు "

యెందుకంటే అక్కయ్యకుచీరెలన్నప్పుడు.

"నన్నిప్పుడు చావమంటావా నూతులో దూకి " నాన్న అనటం విన్నాడు ఒకసారి

"ఇంకా నాల్రోజులుక్కాని పడదు ముష్టి జీతం ప్రాణాలు కొరుక్కుతింటున్నాడు కొట్టువాడు "

—విన్నాడు.

"ఈనెలా అప్పుమీద బ్రతకాల్సిందే" నాన్నంటాడు ప్రతినెలా - తెలుసు.

చిరిగిన చీరెను జాకెట్టుగా అమ్మకుట్టుకోవటం తెలుసు. అక్కయ్య పేరంటానికి పరికిణీ లేదని కన్నీళ్ళెట్టుకోటం తెలుసు.

జేబులో పేడ యెత్తుకెళ్ళాడని అన్నయ్యను నాన్న విరగ్గొట్టటం తెలుసు

ఇవన్నీ తెలిసిన రాంపండుకు అమ్మ నాన్నతో తన 'కంపాసు' గురించిచెప్పలేదనీ తెలుసు.

తెలిసినా నాన్న దగ్గర కంపాసు కేవటానికి పైసలేదని అక్కయ్య చెప్పినప్పుడు అర్థం చేసుకోగలదు ఆ వయస్సు

—గడిచాయి రోజులు ఒకటి - రెండు - మూడు - నాలుగు.

• • • •

'ఇట్రా' పిలిచారు రాంపండు నాన్న.

'రోజూ బళ్ళోకి వెళ్తున్నావా'

"యేవీ? పుస్తకాలు తీసుకురా చూస్తాను-యేం చెబుతున్నారు లెక్కల్లో?'

" "

ఆ అబద్ధంకోసమే ఎదురుచూస్తున్నాడతను నుదురు తిరుగుతున్న కోపాన్ని కవంటా కక్కాడతను.

రాని జీతంమీద కోపం. వచ్చినా మిగిలే అప్పుల్ని చూసి కోపం. చుట్టూ తిరిగే అప్పుల వాళ్ళమీద కోపం బరువైన బ్రతుకుమీద కోపం.

తెరచిన బుట్టలోంచి పాములాబుసకొట్టింది పిచ్చెక్కిన మనిషిలా బాదాడు ఖర్రాణ్ని, శివమెత్తిన మనిషిలాతిట్టాడు

"పొట్టపగిలేలా తిండెట్టి బడికెళ్ళమంటే గుడిచాటున గోలీలాడ్తావా

రోడుమీదా సంగతి లెక్కల మాష్టరడిగితే తలకొట్టేసినట్లయింది. తిట్టూ తిట్టుతిట్టుకూ కోపాన్ని పెంచుకుంటూ కిదం కొక్కుతున్న మనిషికి అడ్డుపడింది రాంపండు తల్లి

' .. . . "

యేం కంపాసు ఒక రోజాలస్యమైతే ఆయనేం కొట్టి కొరపేస్తాడా? - ఆ బుద్దే వుండాలికాని వీడ్ని క్లాసునుంచి పొమ్మంటాడా? ఆయన కేం పట్టిందని మీవాడు రావటంలేదు కాస్త శ్రద్ధ చూడండని చెప్పేందుకు."

. .

"ముష్టి కంపాసు చెప్పకపోయావా-నావల్ల కాదు పొండి పోయి కలిసికట్టుగా గంగలో దూకండి

చెప్పినా మొక్కడున్నది తెచ్చేవాడో అతనికే తెలియదు. తెలిసి ఆలోచించే తీరిక ఉంటే ఉడికే మనస్సుకు విముక్తి వుండదు.

* * *

కాసేపు యేడ్చి రాంపండు నిద్రపోయాడు

"పగలంతాచేసిచేసి వస్తాను, యేం ఇదియునా వళ్లూపై తెలియదు వెర్రిమనిషికి "

కృంగిన కుక్కి మంచం పడుకునిద్రోతున్న భర్తను చూసి అనుకుంది రాంపండు తల్లి

అతను

ఆరోజు చింపుకున్నకసిని కక్కుకున్నాడు.

పిల్లడిమీద,

కాస్సేపాగి

చేసిన పనికి సిగ్గుపడి జాలిపడ్డాడు.

కాస్సేపాగి

రేపటికి కాసినిఅబద్ధాలు పోగుచేసుకున్నాడు

కాస్సేపాగి

తీర్చవలసిన బాధ్యతల్నిచూసి భయపడ్డాడు

భయపడి కాస్సేపు-

భగవంతుడా నీవే అనుకున్నాడు.

అనుకుని అనుకుని అలసి నిద్రపోయాడు

ఆ వేళకు రాంపండు కూడాపోతే-

అన్నంలో రాయి వున్నందుకు పెళ్ళాన్ని తిట్టేవాడు ఇంటిలో తిరుగుతున్న పిల్లిని తిట్టేవాడు. మంచాన్ని చూసి నల్లులను తిట్టేవాడు. విరిగిన కోడు కుర్చీని తిట్టేవాడు యేం తోచకపోతే కాలాన్ని తిట్టేవాడు.

తిట్టబడే వస్తువులు తప్ప సాయంత్రం అతని కార్యక్రమంలో మార్పుండదు పగలూ అతని కార్యక్రమంలో మార్పు వుండదు.

* * *

రాంపండు నాన్నకూ - లెక్కల మాష్టారుకూ దరిద్రం ఆత్మలో అంకితమయిపోయింది.

అందుకే దయ్యం పట్టిన మనుష్యుల్లా క్రమశిక్షణ - క్రమశిక్షణ అని తనను శిక్షించుకుంటాడు లెక్కల మాష్టరు. తననీడలో బ్రతికే వాళ్ళందర్నీ లైనులో నడిపిస్తాడు

"బ్రతుకు బరువు" నాటకంలో చివర్నవున్న రామదుకాన్న రోజుకో గంట 'అసమర్థుని' యేక పాత్రాభినయంచేసి అలసిపోయి నిద్రపోడు -

యేమిటి? యెందుకు? అడగడు లెక్కల మాష్టారు ఇది నయం లే!

యేమిటి? యెందుకు?

రాంపండు కెవరూ చెప్పరు-బడిలోచెప్పరు-విరిగిన గుడిలో దేముడూ చెప్పడు - మిగిలిన తండ్రీ చెప్పడు.

ఉదయం ఒక రాజుగారు చేపల్ని యెండ వేశారు-

సాయంత్రం.

యెండకుండా మిగిలిన చేప పడిగాడు.

"చేపా చేపా యెందుకెండలేదు'

"యెండ నా మీదకు రాలేదు.

"యెండా యెండా ఈ లావాటి, చేప మీదెందుకు పడలేదు "

'దోవ కడ్డం వచ్చిన దుబ్బు గడ్డి నడుగు"

దుబ్బు గడ్డి నడిగాడు రాజుగారు.

నా చాటున నక్కింది కాబోలు - నీడలో దాక్కుంటే నా కెట్లా కనపడుతుంది? దాకున్న మీ చేపనే అడుగు!"

"చేపా చేపా యెందుకు దాక్కున్నావు?'

చేప పక్కున నవ్వింది. పకపకా నవ్వింది మొగిరి గంతేసింది.

చేప అంది.

తెలివుంది కాబట్టే దాక్కున్నాను "

రాజుగారు యెరలు లేటానికెళ్లారు. ప్లేటులో తెస్తారు

యెండలో పుడి జపం చేయండి అన్నాను

అరడజను చేపలూ అవునన్నాయి

కాళ్ళు కాలుతుంటే-కర్మ అవి యేడ్చాయి కదల్లేదు

వళ్ళు మంటవేసేప్పటికి చిరాకెత్తి ఒకదాని నొకటి కొట్టుకున్నాయి కదలలేక

చివరికి యెండి చచ్చాయని-చావలేక కొన్ని పుడే చస్తున్నాయి.

" .. . "

"రాజా! రాజా! ఆ చివరి చిన్న చేపన్ని నా కింద నా మూలానేగా అవి యెండినవ్, నే తింటాను వాటిని

మిగిలినవి తీసుకెళ్ళు నీవు ఉప్పూకారం కూర్చి కమ్మగా తిను'

•

ప్రభుత్వంలాంటి రాజు యెండని చేప తెలివికి మెచ్చుకున్నాడు. దానిభాగాన్ని న్యాయంగా పంచాడు, శహభాష్ అన్నాడు,

తెలివైన వ్యాపారిలాంటి యెండని చేప ఆరో అంతస్తులో డన్‌లప్ పిల్లోపైన అదృష్టవంతునిలా - దుబ్బుగడ్డిలో దూరి విశ్రాంతిగా నిద్రపోయింది మూడురోజులవరకూ మేలుకున్నా పర్వాలేదు రాజుగారిచ్చిన గ్రాసం కావలసినంతుంది నిల్వలో.

కర్మలో యెండిన చేపలు కావల్సినన్ని చచ్చాయి.

చచ్చిన చేపలు నరకానికెళ్ళాయో - స్వర్గానికెళ్ళాయో తెలియదు.

తెలియదు కనుకనే చావబోతున్న చేపలకు హామీ యేమీ లేదు కర్మ తప్ప!

---

## నవభావ కుసుమాలు

★ శ్రీ "సత్యం"

" నీహృదయ రాజ్యమున
విహరించు స్వార్థమ్ము
నీలోన ఒకవైపు
నెలకొన్న గర్వమ్ము

నీ ఆత్మలో చిందు
లేయు పశు తత్వమ్ము
మానవతనే మరచి
మనెడు కాఠిన్యమ్ము—

వీటన్నిటికి నీవు
దాసోహ మనినపుడు,
వేరెవ్వరో కాదు
నీవె - నరకాసురుడవు!

ఈ దుష్టశక్తులను
ఈ దుష్ప్రవర్తనను
క్రూరమౌ యీ ఘోర
అసుర ప్రవృత్తులను

నిర్జించి దూరముగ
తొలగించి మంచినే
ఎదనింపుకొనినపుడు
నీవె శ్రీ కృష్ణుడవు!

మంచి చెడు లీ రెండు
నీ మనసులో కలవు
మంచి తనమున నీవు
'దేవుడై' మనగలవు!"

అనిచాట యింటింట
వెలిగాయి దీపాలు!
నా మనసులో విరిసె
నవభావ కుసుమాలు!

---

## ఎప్పుడో మరి?

—శ్రీ వి. సి. మౌళి

చౌటిపర్ర మాగాణికి చదునుచేసి దున్నను
సత్యములు జరపలేని సంఘంలో చేరను
లేని వలపులొలికించే సానిదాన్ని కాకను
ప్రజకు మేలు చేయలేని ప్రభువుకు తల ఒగ్గను
ప్రజ్ఞానం కలిగింపని పడుపు చదువు చదవను
బ్రతకలేక బడిపంతులు ఉద్యోగం చెయ్యను
తిమ్మిని బ్రహ్మిని బ్రహ్మిని తిమ్మిచేసి చెప్పను
నిరపరాధి సపరాధిగ నిరూపించి దాటను
నల్లకోటు జేబుల్లో పచ్చనోట్లు దాచను
అపరాధిని రాజైనా అణుమాత్రం వదలను
నా వాళ్ళను చేరదీసి న్యాయమణగ ద్రొక్కను
లంచం దిని దేశానికి కంచం జూపించను
మంత్రిగారి హోదాలో మాటయిచ్చి దాటను
పదవికి గడ్డితినే 'యంత్రబ్రహ్మ'కు 'ఓటి'వ్వను
విస్కీలూ బ్రాండీలూ విందుల్లో తాగను
నిలపలేని మద్యపాన నిషేధాలు పెట్టను
విమానాలమీద తరచు విహారాలు చెయ్యను
ప్రజల డబ్బుతో నిత్యం పరాచకా లాడను
విషం కడుపులోన దాచి వెకిలినవ్వు నవ్వను
కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదను
భార్యపేర ఆస్తిరాసి బాకీ తెగగొట్టను
నమ్మినవాళ్ళను చివరకు నట్టేట్లో ముంచను
వరదకు కొట్టుకుపోయే ప్రాజెక్టులు కట్టను
లేని జబ్బు కలిగించే లేకి మందులియ్యను
చీకటి కొట్లో కత్తి చేసిన నరుకమ్మను
కొబ్బరికాయలు మాపులు గుళ్ళల్లో కొట్టను
వ్యాపారంపేర పగటి దోపిడీలు చెయ్యను
తలబొప్పి మరుపుకట్లు నిలువుదోపు లియ్యను
కాకుల సన్నిటిని గొట్టి గద్దల కర్పించను
నేను నమ్మలేనిదాన్ని నిజమంటూ చాటను
సిరి గలిగినవారి చుట్టు చెక్కభజన చెయ్యను
గొంతులోతు దీపి నీతి గోతుల్లో పాతను
పాడినపాటే మళ్ళా పాచిపళ్ళ పాడను
కొత్త ముంతలో మురిగిన గుమ్మకల్లు తాగను
ఏ గాలికి ఆ చాపలు ఏనాడూ ఎత్తను
ఓటమి వస్తుందంటే ప్లేటు పిరాయించను
లంచం దిని బలిసి కొండ అంచెక్కిన దేవరా!
పిగ్గుంటే నీకు నేను చేతులు జోడించను
హృదయంలో ఈ మాటలు అవగలిగిన ధీరులు
బోరులుగా మనదేశం పాలించే దెప్పుడో?

---

నెహ్రూ - పిల్లలు కథావస్తువుగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీకోసం సినీ నటుడు జగ్గయ్య ఒక సంగీత రూపకాన్ని (డాక్యుమెంటరీ)ని నిర్మిస్తున్నారు.

* * *

రాజ్యం పిక్చర్స్‌వారి 'శకుంతల'లో చిన్న చిన్న పాత్రలకు పెద్దనటులను ఎన్నుకొన్నారు.

---

వ్యంగ్య రచన:

## కథకు నిపాట్లు

—వ్లాదిమిర్ తుమనోవ్

ఎండమావులలాగ ఆకర్షించుతూ మెరుగించుతూ వుండే సాహిత్య రంగంలో మీరెప్పుడైనా మీ అదృష్టాన్ని పరీక్షించుకొని వుంటే ప్రతి రచయిత తన రచన ప్రచురింపబడాలని ఎలా కోరుకుంటాడో మీకు తప్పకుండా అర్థమవుతుంది నా హాస్యపు కథను పూర్తిచేసినప్పుడు నేను కూడా అది ప్రచురింపబడాలని కుతూహలపడ్డాను. నా కథను విన్న బంధుమిత్రులంతా అది చెకోవ్ కథలకు తీసిపోదన్నారు

ఆ తరువాత నేను నాకు తెలియకుండానే ఒక ప్రఖ్యాత పత్రిక సాహిత్య శాఖ సంపాదకుని బల్లముందు నిలబడి, ఆయన నా కథ పేజీలను మెల్లగా తిప్పుతూ వుంటే చూస్తూ వున్నాను పైకి మాత్రం నేను చాలా ప్రశాంతంగా వున్నాను కాని లోపల కుతకుత ఉడుకుతూన్న అన్నపు గిన్నె లాగ వుంది.

పర్వాలేదు ఇంతకు ముందు నీ రచన లేవైనా ప్రకటింపబడ్డాయా? అని అడిగాడు ఆ సంపాదకుడు నా కథను చదవడం పూర్తి అయిన తరువాత

ఇంతవరకేవీ ప్రచురింపబడలేదండీ కాని " అని నేరంచేసిన బాలిక లాగ సిగ్గు పడిలాను

అర్థమైందిలే, అయినా పర్వాలేదు మంచి కథను రాయడమే మనకి ముఖ్యం నీ కథలో వున్నభావం నాకు నచ్చింది ఇప్పుడు దీనిని తిరిగి తీసుకెళ్ళు బాగా ఆలోచించు. కథను సగానికి తగ్గించిరాయి ఆ తరువాత నాదగ్గరకు తీసుకురా మా డిపార్టుమెంట్ అధిపతికి చూపిద్దాం" అన్నాడా సంపాదకుడు.

ఒక వారం రోజులు కష్టపడి ఆ కథను తిరగరాసి మళ్లీ ఆ సంపాదకుని వద్దకు తీసుకెళ్ళాను ఆ డిపార్టుమెంటు అధిపతి దాన్ని చదివాడు పోలీసువాడి పిస్టలు కోసం ఎదురు చూస్తున్న ఖైదీవలాగ నేను ఆయన కేసి చూస్తూనున్నాను.

ఇంతకుముందు నీ రచనలేవైనా ప్రచురింపబడ్డాయా?" అనడిగాడు నా కథ చదవడం పూర్తి అయ్యాక,

"లేదండి. ఇంతవరకేవీ కాలేదు కాని"

"చూడండి, మీ కథ బాగానే వుంది మీరు మరింత కృషిచేసి దాన్ని సగానికి తగ్గించండి ఇంకా ఎక్కువ హాస్యం వచ్చేటట్లు చూడండి అప్పుడు మా సహాయ ప్రధాన సంపాదకునికి చూపిద్దాం" అన్నాడు

మరో వారం రోజులు కూర్చుని కొన్ని మార్పులు చేసి కథను మరికొంత తగ్గించాను

సహాయ ప్రధాన సంపాదకుడు నా కథను చదువుతూ వున్నప్పుడు ఆయన చేతిలో నున్న పెన్సిలు దానిమీద చాలా సేపు కదలాడింది.

విపరీతమైన పంటినొప్పితో బాధపడేవాడు పన్నుపీకే పట్టకారు నోటిదగ్గరకు వస్తూంటే ఎలా చూస్తూ వుంటాడో అలాగే నేను ఆయన కేసి ఆత్రంతో చూస్తూ వున్నాను,

"ఇంతకుముందు మీ రచనలేవైనా ప్రచురింపబడ్డాయా?" అని అడిగాడు చివరకు.

"లేదండి కాని . ."

"నిజంగా మీ కథలో ఒక కొత్త రకమైన హాస్యం వుంది కాని దాన్నుంచి ఒక జోక్ తయారు చేస్తే బాగుండదూ? నాలుగు ముక్కల్లో రాస్తే చాలు అది మన పాఠకుల కడుపులు చెక్కలు చేసేటట్లుండాలి, లేదా కనీసం వారిని నవ్వించేటట్లయినా వుండాలి అలా రాసుకు రండి, అప్పుడు మన ప్రధాన సంపాదకులకు చూపిద్దాం,"

మరో వారం రోజులు బుర్ర బద్దలు కొట్టుకున్నాను, ఆ చిన్న కథను పాఠకుల కడుపులు చెక్కలు చేసేది లేక కనీసం వారిని నవ్వించేదిగాను వుండే జోక్‌గా మార్చడం ఎలాగని.

చివరకు దానిని తయారుచేశాను సహాయ సంపాదకుడు దానిని ప్రధాన సంపాదకునికి అందజేశాడు

రెండు వారాల తరువాత నాకు దారివద్ద నుంచి ఒక జాబు వచ్చింది కవరు తెరచి జాబు చదువుతూవుంటే నా చేతులు వణక నారంభించాయి.

ప్రియమైన కామ్రేడ్ రచయితగార్కి-

"ఇంతకంటే ముఖ్యమైన విషయాలు ఎన్నో వుండడంచేత మీరు పంపిన జోక్‌ను ప్రచురించజాలమని తెలియజేయడానికి చాలా విచారిస్తున్నాం క్రింద ప్రధాన సంపాదకుని సంతకంవుంది.

నా పరాజయానికి చాలా సేపు బాధపడ్డాను కాని పెద్దలు చెప్పినట్లు కీడులోకూడా మేలు కలుగవచ్చు నా దురదృష్టం మరో కొత్త కథకు కథావస్తువును ఇచ్చింది.

ఆ కథను నేను ఒక పత్రికా సంపాదకుని వద్దకు తీసుకువెళ్ళినప్పుడు ఆయనకూడాదానిని "సగానికి తగ్గించు మని, ఆ తరువాత మరో సగం తగ్గించమని సలహా యిచ్చాడు

ఇంకా హాస్యం వచ్చేటట్టు చూడండి దీనినుంచి ఒక జోక్ తయారు చేయండి"అని కూడాఅంటాడేమో' అనుకున్నానుమనస్సులో

"లేదండీ నేను అందులో ఒక్క మాట కూడా తొలగించ దల్చుకోలేదు" అన్నాను ఠీగా.

నా కథలు చాలా పత్రికలలో ప్రచురించబడినట్టు మామూలు ధోరణిలో సూచించాను ఫలిత మేమిటో తెలుసా? నా కథ ఒక్క ముక్కకూడా తొలగించబడకుండా ఆ పత్రికలో ప్రచురింపబడింది

---

## అమెరికన్ వలస

(4 వ పేజీ తరువాయి)

యువకులకు ఉద్యోగాలూ తమ బ్రతుకులకు ఒక దారీ కనబడుతుందని ఆశించారు ఆ నిర్ణయం ఫలితమే ఎలక్ట్రానిక్ ఇంజనీయరింగ్ ఫ్యాక్టరీ ఇది పేరుకు ఆ తెగ ఆస్తి బర్నెల్ కంపెనీ కౌలుదారులు మాత్రమే కాని ఈ కౌలు షరతులు నిర్ణయించినది ఆ తెగవారు కాదు - కంపెనీయే

ఇదేవిధంగా ఇంకా అనేక రెడ్ ఇండియన్ రిజర్వుల్లోకూడా అమెరికా గుత్త పెట్టుబడిదారీ సంస్థలు ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశాయని పెట్టుబడిదారీ వర్గాల పత్రిక 'వాల్‌స్ట్రీట్ జర్నల్" తెలుపుతూ ది. తమ ఇష్టంవచ్చిన షరతులను విధించగలగడమూ కాదనవుటకగా పనివారిని పొందగలగడమూ ఈ రెండూ వీటిని బాగా ఆకర్షిస్తున్నాయి వలస దోపిడీకి మూలాధారం ఈ రెండు అంశాలు ఈ విధంగా ఇప్పుడు అమెరికా గడ్డ మీదనే అమెరికన్ వలసలు పెరుగుతున్నాయి.

---

## డీగాలీకి ఆక్లండు ప్రజల తీవ్ర నిరసన

### అణ్వస్త్ర పాటవ పరీక్షలు తలపెట్టినందుకు

న్యూజిలాండ్, నవంబర్ 8

పసిఫిక్ మహాసముద్రంలో ఫ్రెంచి ప్రభుత్వం అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరపదలచినందుకు ఆక్లండు నగరంలోని 127 సంస్థలు నేడు అధ్యక్షుడు డీగాలీకి తమ తీవ్ర అసమ్మతి వ్యక్తపరుస్తూ నిరసన తెలియజేశాయి

డీగాలీకి నిరసన తెలియజేసిన ఈ 127 సంస్థల్లోను, చర్చికి సంబంధించిన సంఘాలు, జిల్లా తాలూకా సమితులు, కార్మిక సంఘాలు, విద్యా సంస్థలు, మహిళా సంఘాలు తదితర మొదలైనవి గలవు

ఈ సంస్థల అధ్యక్షుడు డీగాలీకి ఒక బహిరంగ లేఖను వ్రాశాయి

---

బారాబతి రాఫిల్

( ఒరిస్సా ప్రభుత్వంవారిచే అనుమతించబడినది )

ఒరిస్సారాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ, బారాబతి స్టేడియం సహాయార్థం మరియు దేశరక్షణనిధికి విరాళం.

పెద్ద సంఖ్యలో మరియు ఎక్కువ మొత్తములలో గ్యారంటీ ప్రైజులు యిచ్చే రాఫిల్.

'దీపావళి గ్రీటింగ్స్ _ 1964' డ్రా :

'దీపావళి గ్రీటింగ్స్ - 1964' డ్రా, ఒరిస్సా వర్క్సుమంత్రి శ్రీ హెచ్ యస్ మరద్‌రాజ్ చే ప్రారంభించబడింది.

ఒరిస్సా హైకోర్టు రిజిస్ట్రారు ఉత్కళ యూనివర్సిటీ ప్రొఛాన్సలర్ అయిన శ్రీ జి సి దాస్, ముగురు రిజిస్ట్రారు పోలీసు సూపర్నెంటెండెంట్లు ఒక రిజిస్ట్రారు జిల్లా మేజిస్ట్రేటు మరి యితర ప్రముఖులు డ్రాకు జడ్జీలుగా వ్యవహరించారు.

1-11-1964 న జరిగిన "దీపావళి గ్రీటింగ్స్" డ్రాలో పెద్ద బహుమతులు గెలుపొందినవారు.

2 మొదటి బహుమతులు రు. 1,10,000 ఒక్కొక్కటి

| | గెలుపొందినవారు | కలెక్టరు పేరు |
|---|---|---|
| ZS 5880 | యం. సరస్వతి<br>39 P A కోయిల్‌వీధి,<br>అయినవరం, మద్రాసు 23 | వి. రాజు<br>నెం. 39 పకృ అండవార్ కోయిల్‌వీధి. అయనవరం - మద్రాసు-23. |
| YC 8895 | యస్ యన్ మిత్రా<br>రఫి గస్టేట్ మిల్<br>పి. ఓ. బరన్‌పూర్<br>బర్ద్వాన్ జిల్లా<br>పశ్చిమ బెంగాల్. | శ్రీ లేస్‌చంద్ర హెన్<br>షీట్ మిల్స్ ఆఫీసు<br>బి బి & కో లిమిటెడ్<br>బరన్‌పూర్, ప. బెంగాల్. |

మూడుద్వితీయ బహుమతులు రు. 27,500 ఒక్కొక్కటి

| | గెలుపొందినవారు | కలెక్టరు పేరు |
|---|---|---|
| QS 5207 | పూకక్కొనె<br>ఇడియ పట్టి<br>ధర్మపట్టి<br>రామనాడ్, మద్రాసు | యస్ రాజునాయుడు<br>వైరింగ్ కంట్రాక్టరు<br>కొట్టంపట్టిపోస్టు<br>మదురై జిల్లా, మద్రాసు |
| JF 4460 | వి అబ్రహాన్<br>కేంకస్టోర్<br>పి. వో మున్నార్<br>కేరళ | [illegible]<br>నెం. 11 బజార్<br>న్యూ మున్నార్, మున్నార్<br>కొట్టాయంజిల్లా, కేరళ |
| DM 7251 | మోహన్‌లాల్ కాన్‌సోటియా<br>2999/39, బీడన్‌పురా<br>కరోల్‌బాగ్<br>ఢిల్లీ - 5 | మోహన్‌లాల్<br>C/o పి. దబ్బు ఇంపెక్స్<br>ఆర్ నెం. 280 రైల్‌భవన్<br>రైసానారోడ్, న్యూఢిల్లీ |

3 తృతీయ బహుమతులు రు. 13,750 ఒక్కొక్కటి

| | గెలుపొందినవారు | కలెక్టరు పేరు |
|---|---|---|
| XE 7685 | యం. ముత్తునాయర్<br>హోటల్<br>పటకొట్టై రోడ్<br>దిండిగల్, పి.వో. మద్రాసు | యం. మహ్మద్ షరీఫ్<br>యస్ సి. సి సైకిల్ కం.,<br>175 ఏ మెయిన్‌రోడ్<br>దిండిగల్ మద్రాసు. |
| KN 2908 | దినకర్ మాల్<br>మేనేజర్<br>లక్ష్మీప్రెస్<br>మిడ్నపూర్. ప. బెంగాల్ | దినకర్ బిశ్వాస్<br>హెడ్ టీచరు<br>కోతేబజారు<br>దారుకిల్లా ప్రైమరీస్కూలు<br>మిడ్నపూర్ ప. బెంగాల్ |
| NB 2569 | కళావతి<br>W/o దోరే<br>వి విజోరా<br>సీతాపూర్ పి.వో & జిల్లా<br>యు. పి. | టి ఆర్ శర్మ<br>లాటరీ ఏజంటు<br>సిహోర్<br>హార్దోయ్‌జిల్లా యు. పి. |

వచ్చినలాభాలలో దేశరక్షణనిధికి రు. 24 127, నెహ్రూ మెమోరియల్ ట్రస్టుకు రు. 5 000, ఆంధ్రప్రదేశ్ వరదసహాయక నిధికి రు. 5,000 యివ్వబడుతుంది

అచ్చుబహుమతి లిస్టుకొరకు స్వంత చిరునామా కల్గిన కవరు పంపండి

'నూతన సంవత్సర కానుక - 1965" ఫిబ్రవరి 1965 లో జరుగునని ప్రకటించు చున్నాము

రు 4.47 535 లు 1013 గ్యారంటీ బహుమతులలో పంచబడును

| | | | | |
|---|---|---|---|---|
| 2 | మొదటి బహుమతులు | రు | 1,10,000 | ఒక్కొక్కటి |
| 3 | ద్వితీయ బహుమతులు | రు | 27 500 | ,, |
| 3 | తృతీయ బహుమతులు | రు | 13 750 | ,, |
| 3 | నాల్గవ బహుమతులు | రు. | 5 500 | ,, |
| 3 | అయిదవ బహుమతులు | రు | 2,750 | ,, |
| 9 | బహుమతులు | రు | 1,100 | ,, |

రు 550 రు 275, రు 110; రు 55 ల చొప్పున మరి యితర 990 బహుమతులు

మొదటి బహుమతి మినహా ఇతర బహుమతులు ఇండియన్ యూనియన్‌లోని వివిధ రాష్ట్రములు ప్రాంతములను మూడు మండలములుగా విభజించి మూడు యూనిట్లుగా పంచబడును. ఈ పద్ధతివలన అన్ని రాష్ట్రములు, ప్రాంతములవారు బహుమతులు గెల్చుకొనుటకు సమానావకాశము యిచ్చినట్లగును రెండు మొదటి బహుమతులు మొత్తము 3 మండలములకు సమానమే. అయితే ఏ మండలముకూడ ఒక మొదటి బహుమతికంటె ఎక్కువ పొందదు,

ముగింపు తేదీ : 13-1-1965 డ్రా తేదీ 21-2-1965

ఫారములు, టిక్కెట్లు యిప్పుడు దొరకును.

* చందా *

ఒకటిక్కెట్టుఖరీదు రు 1/- 18 టిక్కెట్లుగల ఒకఫారము రు. 12/

ఒకే మొత్తముగా నాలుగుఫారముల సెట్టు రు. 40/-

మీ స్థానిక డిస్ట్రిబ్యూటర్లవద్ద మరియు కలెక్టర్లవద్ద మరియు దిగువవారివద్ద దొరకును.

ప్రత్యేక ఆకర్షణ

కలెక్టర్లకు: గెలుపొందిన బహుమతి మొత్తములో 11 వ వంతు మొత్తము కలెక్టరు పొందును ఉదా: మొదటిబహుమతి అయినచో రు. 10,000/- ద్వితీయ బహుమతి అయినచో రు. 2,500/- పొందుదురు

డిస్ట్రిబ్యూటర్లకు మంచి ఆకర్షణీయమైన షరతులు. వివరాలకు వ్రాయండి.

భైరాబ్ చంద్ర మహంతి,
గౌరవ కార్యదర్శి,
బారాబతి రాఫిల్ కమిటీ కటక్-8,

రిపబ్లిక్ ప్రొడక్షన్సువారి 'బొబ్బిలియుద్ధం లో ఒక దృశ్యం

## ఇవి మీకు తెలుసా?

వెండితెరపై నిర్జీవమైన వాటిని సజీవంగా ఆడుతున్నట్లు చూస్తాం దానిని సినీ భాషలో "కార్టూన్" అంటారు "కార్టూన్" అంటే కాగితంపైన వ్రాసిన చిత్రం అని అర్థం ఇలాంటి అనేక చిత్రాలను తయారుచేసి చిత్రీకరిస్తే 'కార్టూన్' ఫిల్ము తయారౌతుంది.

క్రాంతిచూపునుబట్టి కంటి ఛాయాగ్రహణ శక్తినిబట్టి చలనచిత్రం తయారుచేయబడుతున్నది. ఒక సెకండులోని పదియవ వంతు కాలంలో కంటిలోనున్న రెటినా (కనుగ్రుడ్డు లోపలిపొర) ఒక దృశ్యాన్ని మాత్రమే గుర్తిస్తుంది. మరో దృశ్యాన్ని గుర్తించాలంటే మరో 1/10 వ సెకండుకాలం తీసుకుంటుంది

ఒక నిముషానికి 1440 ఫ్రేములు వెండితెరపై ఫోకస్ చేయబడతాయి అంటే సెకండుకు 24 ఫ్రేములు ప్రతి ఒక్క ఫ్రేమునూ స్టిల్‌ఫోటో అని పిలువవచ్చు ఈ లెక్క ప్రకారం 1/24 సెకండులో ఒక ఫ్రేము చూపబడుతుంది మన కంటిలోని రెటినా 1/10 సెకండులో ఒక దృశ్యాన్ని చూడగలుగుతుంది. కాబట్టే మనం సినిమాలో ప్రతి కదలికనూ స్పష్టంగా చూడగలుగుచున్నాం

"కార్టూన్ చిత్రాన్ని నిర్మించేందుకు ప్రధానంగా కష్టపడేది చిత్రకారుడే ఉదహరణకు అయన ఒక కార్టూన్ చిత్రానికి డ్రాయింగ్ కళాకారుడుగా పనిచేసున్నాడనుకుందాం ఆ చిత్రంలో అయనచే డ్రాయింగు వేయబడిన మనిషి ఒక సెకండు కాలంలో తుమ్మినట్లు చూపాలి, అందుకని కళాకారుడు 24 డ్రాయింగులనువేసి వాటిని 24 ఫ్రేములుగా వరుస క్రమము తప్పకుండా ఫోటోగ్రాఫ్ చేయించాలి, సినీప్రొజెక్టరులో సెకండుకు 24 బొమ్మలే నడుస్తాయి కాబట్టి కళాకారుని ధ్యేయం నెరవేరినట్టే కళాకారుడు ఒక సంగీత వాణినికట్టి, నిర్జీవమూ నిరుత్సాహమూ కలిగిన మామూలు డ్రాయింగు బొమ్మలకు ప్రాణంపోసి నృత్యంచేయిస్తాడు

భారతదేశ బాలల చలన చిత్ర నిర్మాణ సంఘం సుగర్ డాల్" (పంచదార బొమ్మ సాహసాలు) అను 15 నిమిషాల కార్టూన్ చిత్రంనిర్మిస్తోంది 1965 జనవరిలో ఇది విడుదలవుతుంది ఢిల్లీలోగల ఈ సంఘానికి పద్మా పిక్చర్సువారు ఆంధ్ర దేశానికి డిస్ట్రిబ్యూటర్లు

15 నిముషాల ఈచిత్రానికి నలుపు తెలుపు రంగులు గల పెన్సిలు డ్రాయింగు బొమ్మలు 20 000 గీయాల్సి వుంటుంది ఆ గీయటంలో జాగ్రత్త అవసరం పాత్రల స్వభావాలు మంచి చెడ్డలు చెడేందుకు వీలులేదు వాటిని పక్కవైపునుంచి చూసినా ఎదుట వైపునుంచిగాని చూసినా వాస్తవికత ఉట్టిపడుతుండాలి క్లోజప్‌లో షూటింగు జరిపినా లాంగ్ షాట్‌లో షూటింగు జరిపినా ఒకే విధంగా కనుపించాలి

20 000 డ్రాయింగులనూ కెమేరాలోనుంచి నలుపు తెలుపు రేఖలను పరీక్ష చేయాలి, పరీక్ష జరిగేప్పుడు డ్రాయింగు బొమ్మ ఒక ప్రక్క కామెంటరీకి, మరోప్రక్క ప్రొజెక్టరు వేగానికి సౌండ్ రికార్డింగు వేగానికి సరిపడే విధంగా ఉన్నదోలేదో చూసుకోవాలి ఏమాత్రం తేడావచ్చినా మరో ప్రయత్నం చేయాల్సిందే.

20 000 డ్రాయింగులనూ పారదర్శక సెల్యులాయిడ్ షీట్లపై ట్రేస్ తీస్తారు.

20 000 సెల్యులాయిడ్ షీట్లనూ అనేక రంగుల్లో పెయింట్ చేయాలి ఉదాహరణకు అయిదు రంగుల్లో పెయింట్ చేయాలనుకుందాం, 20 000 షీట్లన్నిటినీ 5 సార్లు పెయింట్ చేయాలి అంటే 1 00 000 సార్లు వాడాలన్నమాట.

20 000 పర్యాయాలు కెమేరాతో ప్రతి కలర్ స్టిల్‌నూ చిత్రీకరించాలి 20 000 ఫ్రేములు తెరపై చూపించబట్టే పాత్రలు సజీవంగా కదలడాన్ని గంతులేయడాన్ని, మాట్లాడడాన్ని చూస్తున్నాం

ఈ పదిహేను నిముషాల చిత్రంకోసం 30, 000 గంటలపాటు చిత్రకారులు, కళాకారులు ఎడిటర్ ఛాయాగ్రాహకుడు, సంగీత దర్శకుడు కామెంటరీ చెప్పువారు ఇతర సాంకేతిక నిపుణులు - శ్రమించాలి. నిజానికి సజీవ నటులున్న చిత్రాన్ని నిర్మించేకంటే నిర్జీవనటులున్న చిత్రాన్ని నిర్మించటం బహుకష్టం అదువల్లనే 'కార్టూన్' నిర్మాణం అంటే చాలా మంది నిర్మాతలు వెనుకంజ వేస్తారు

ఈ కొద్దిపాటి 15 నిముషాల చిత్రాన్ని నిర్మించడానికే (సౌండ్ రికార్డింగ్‌తో సహా) దాదాపు 25 000 అడుగుల తెలుపు నలుపు, మరియు కలర్ ఫిల్మ వాడాలి (రెండు గంటలపాటు నడిచే తెలుగుచిత్రానికి ఈ 25 000 అడుగుల ఫిల్మ చాలా ఎక్కువ).

యథార్థానికి 15 నిముషాల చిత్రానికి 21 600 ఫ్రేములు కావాలి పాఠకుల సౌలభ్యంకోసం 20 000 ఫ్రేములను ఆధారం చేసుకొని సంఖ్యలివ్వబడ్డాయి

ఉత్తమ కార్టూన్ చిత్రాలనూ పపెట్ (కర్రబొమ్మ) చిత్రాలనూ నిర్మించడంలో సోవియట్ రష్యాదే అగ్రస్థానం.

కార్టూన్ చిత్రాలను నిర్మించడంలో వాల్ట్ డిస్నీ (అమెరికా) అందెవేసిన చెయ్యి

## జనవరిలో 'పాండవ వనవాసం'

మాధవీ ప్రొడక్షన్సువారు తీస్తున్న భారత గాథ 'పాండవ వనవాసం' 1965 జనవరి 1 వ తేదీన విడుదల కాగలదని ఇప్పుడు తెలుస్తున్నది. ప్రస్తుతమిది 12 రీళ్ళు పూర్తి అయింది శ్రీ కమలాకర కామేశ్వరరావు దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో చాలమంది నటీనటులు నటిస్తున్నారు

ఇందులో వివిధ పాత్రలను క్రిందివారు ధరిస్తున్నారు ధర్మరాజు - గుమ్మడి భీముడు - రామారావు అర్జునుడు-బాలయ్య, శ్రీకృష్ణుడు- కాంతారావు అభిమన్యుడు - హరనాథ్, దుర్యోధనుడు - రంగారావు కర్ణ - ప్రభాకర రెడ్డి, విదుర - నాగయ్య, దూర్వాస - ముక్కామల, సైంధవ-రాజనాల, లక్ష్మణకుమారుడు- పద్మనాభం, ఘటోత్కచ - సత్యనారాయణ ద్రౌపది - సావిత్రి, శశిరేఖ - యల్ విజయలక్ష్మి, భానుమతి - సంధ్య గాంధారి- ఋష్యేంద్రమణి సత్యభామ-వాణిశ్రీ.

రాజసులోచన గెస్టు ఆర్టిస్టుగా వుంది.

రచయితగా సముద్రాల, సంగీత దర్శకుడుగా ఘంటసాల, ఛాయాగ్రాహకుడుగా సి నాగేశ్వరరావు కళాకారుడుగా కృష్ణారావు నృత్య దర్శకుడుగా పసుమర్తి పనిచేస్తున్నారు.

ఇటీవల నెల్లూరులో సింహపురి యువజన నాట్యమండలి' వారిచే స్వర్ణ కంకణం బహుమతిగా పొందుతున్న కళాదర్శకుడు శ్రీ టి వి ఎస్. శర్మ

## వాహినిలో పౌరాణిక చిత్రాల షూటింగ్‌లు

మాధవీ ప్రొడక్షన్సువారి 'పాండవ వనవాసం' ఎస్ ఆర్ మూవీస్‌వారి 'ప్రమీలార్జునీయం' మరొక రెండు పౌరాణికాలు, 'హరిశ్చంద్ర' 'వీరాభిమన్య' చిత్రాలకు వాహిని స్టూడియోలో ప్రస్తుతం జోరుగా షూటింగ్‌లు జరుగుతున్నవి పెద్దపెద్ద సెట్టింగులు భారీ వ్యయంతో నిర్మించి ఈ చిత్రాలను నిర్మిస్తున్నారు తెలుగు నటీనట ప్రముఖులు హెచ్చుమంది వీటిలో పాల్గొంటున్నారు.

ఎన్ ఏ టి వారు సంకల్పించిన పౌరాణికం 'శ్రీ కృష్ణ పాండవీయం' కూడా డిసెంబరు నుండి సెట్సు పైకి వెళ్ళనున్నది. ఇది మరొక భారీ పౌరాణికం.

## 'ఆయినవారు-కానివారు'

లోగడ 'భట్టి విక్రమార్క' చిత్రం నిర్మించిన వి వి. వి ఎస్ ఎం వారు ప్రస్తుతం ఒక సస్పెన్సు సాంఘికాన్ని తీయ సంకల్పించారు జమున, జగయ్య, గుమ్మడి ప్రధాన పాత్రధారులుగా నటించనున్న యీ చిత్రం పేరు 'ఆయినవారు-కానివారు అని తెలుస్తున్నది శ్రీ అనిశెట్టి దీనికి దర్శకత్వం కూడ వహించడం ఇంకొక విశేషం అయన యీ చిత్రానికి కథ, మాటలు పాటలు కూడా వ్రాస్తారు పేలూరి కృష్ణమూర్తి సంగీత దర్శకత్వాన వీరి మూడు పాటలను చేసియున్నారు కూడ

నవంబర్‌లో దీని షూటింగ్ ప్రారంభం కావచ్చు నంటున్నారు.

నిర్మాత డి బి, నారాయణ మరో చిత్రాన్ని నిర్మించ బోతున్నారు. ఆ చిత్రానికి కథను ఒక క్రొత్తరచయిత వ్రాస్తారు

పాలకొల్లు మిత్రబృందం కల్చరల్ యూనిట్‌వారు తమ నవమ వార్షికోత్సవ సందర్భంలో నిర్వహించిన నాటికల పోటీలలో "సమిధ" నాటికను ప్రదర్శించి ఉత్తమ ప్రదర్శనకు ద్వితీయ బహుమతిని ఉత్తమ నటునకు ప్రథమ బహుమతిని పొందిన శ్రీ గణేశ్ కళానికేతన్' తాడేపల్లి బృందం.

# సినిమా

## సముద్ర గర్భంలో ప్రప్రదంగా సోవియట్ చలనచిత్ర నిర్మాణం

చిరకాలంగా సినీ కళాకారులు పూర్తిగా సముద్రంలోనే షూటింగ్ జరిపి చిత్రనిర్మాణం సాగించాలని కలలు కన్నారు అలాకొంతమంది నిర్మాతలు కొద్దిపాటి సన్నివేశాలను మాత్రమే అతి వ్యయ ప్రయాసలతో నిర్మించగలిగారు ఈ సంవత్సరం సోవియట్ రష్యా 'భూజల సంచారి' అనే చిత్రాన్ని నిర్మించింది ఈ చిత్రం షూటింగంతా సముద్రంలోనే సాగింది

* * *

నల్ల సముద్రం ఒడ్డునకు షికారువెళ్ళిన జనం కొంతకాలం క్రిందట ఒక వింతను చూశారు వారు ఆ సీలరంగు సముద్రపు జలాల్లో సంచరిస్తున్న మత్స్యాకారంకలిగిన ఒక మనిషినిచూశారు, అతనికి పెద్దకళ్ళు పలువని చేతులు కాళ్ళు ఉన్నాయి అతని చుట్టూ ఒక మేకప్‌కళాకారిణి తిరుగుతూ 'భూజల సంచారి' మేకప్ చెడకుండా చూస్తున్నది నీటి ఉపరితలం మీద ఒక సెట్టున్నది. ఆ సెట్ పై లైటింగు పనివారు ఛాయా గ్రాహకులు ఉన్నారు. ఈ తతంగమంతా నీటికి పదిమీటర్ల లోతున జరుపబడింది.

మూడు సంవత్సరాల క్రితం ఈ చిత్రం మొదటిరీలు షూటింగు ప్రారంభమైంది. ఈ మధ్యకాలంలో ఇద్దరు నటులు (నాయకీ నాయకులు) నీటిలో ఈదడంలోనూ బాగా లోతుకు తలక్రిందుగా దిగడంలోనూ శిక్షణ పొందారు

ఈ చిత్రంలో సముద్రపు అడుగుభాగాన్ని స్పష్టంగా చూడవచ్చు, అందులోని శిలాత్మక దృశ్యాలు, కలుపు మొక్కలు, గుబురుగుబురుగానున్న ఆకులను వివిధవింత ప్రకృతి దృశ్యాలను బాగా ఫోటోగ్రాఫ్ చేశారు

'భూజల సంచారి' నవలను సోవియట్ రచయిత అలెగ్జాండర్ బెల్యాయేవ్ వ్రాశారు ఈ నవల ననుసరించి తయారుచేసిన ఈ చిత్రం ప్రపంచంలోని అనేక భాషల్లోకి తర్జుమా చేయబడింది, ప్రఖ్యాత అమెరికన్ నిర్మాత వాల్టుడిస్నీ ఈ చిత్రాన్ని ముందుగా తయారుచేద్దామనుకున్నాడు కాని కొన్ని సాంకేతిక కారణాలవల్ల తన ఉద్దేశాన్ని మార్చుకున్నాడు

'భూజల సంచారి' చిత్రం ఒక్క సోవియట్ యూనియన్‌లోనే కాదు, మరో యాభై దేశాల్లో ప్రదర్శింపబడుతోంది.

రష్యాలో ప్రొఫెసర్ సాల్వేటర్ అనే డాక్టర్ ఉండేవారు, అయనకు ఆపరేషన్లు చేయడంలో ఆసక్తి ఎక్కువ, తన ఆసక్తిలో అయన ఏ పరిశోధనా వెనుదీయరు. ఒక ఉద్దేశం మెదడులోకి ప్రవేశిస్తే దానికి సంబంధించిన ప్రయోగం చేయకుండా విడిచిపెట్టేవాడుకాదు ఒక రోజు ఆ ప్రొఫెసర్ సాల్వేటర్‌కు ఒక ఆలోచన తడుతుంది దాన్ని ఆచరణలో పెడతాడు. యౌవనంలోనున్న తన కుమారుడు ఇఖ్తియాందర్ హృదయ కుహరంలో షార్కు చేపశ్వాసేంద్రియాన్ని అమర్చుతాడు. కొద్ది రోజులకు ఇఖ్తియాందర్ భూమిమీదకంటె నీటిలోనే జీవనం బాగుంటుందని తలపోస్తాడు.

త్వరలో విడుదలకానున్న 'వారసత్వం'లో అంజలీదేవి

ఒకరోజు ప్రొఫెసర్ సాల్వేటర్‌కు కల వస్తుంది, ఆ కలలో ఆయనకు సముద్రపుటడుగున పేదలు - ధనికులు లేని రాజ్యం, ఒక మనిషిని మరోమనిషి దోచుకోని రాజ్యం ఆస్తిని అందరూ సమంగా అనుభవించే రాజ్యాన్ని చూస్తాడు.

సముద్రపు దయ్యం సంచరిస్తున్నదని జాలర్లలో ఒక వదంతి వ్యాపిస్తుంది జురితా అనే దురాశాపూరితుడైన ముత్యాలవ్యాపారి ఈ వదంతిని నమ్మడు 'భూజలసంచారి'ని కళ్ళారా చూశాకగాని నమ్మడు భూజల సంచారి సహాయంతో తనవ్యాపారందిగ్విజయంగానడపవచ్చని ఆశిస్తాడు అక్కడేవున్న ఒక బీద జాలరివాని కుమార్తె గుటీర్‌తో ఇఖ్తియాందర్‌ను వెంటాడమని ఆదేశిస్తాడు పర్యవసానంగా భూజలసంచారి గుటీర్‌ను ప్రేమిస్తాడు చివరికి అతని ప్రేమ దుఃఖాంత మవుతుంది క్రూరుడైన జురితా ఇఖ్తియాందర్‌ను పట్టించి భూమి మీదనున్న జైలులో వేయిస్తాడు జైల్లో ఇఖ్తియాందర్‌కు హృదయ కుహరపు జబ్బువస్తుంది. అతడు భూమిమీద ఇక కొంత మాత్రమూ జీవించలేని పరిస్థితి ఏర్పడుతుంది. అందువల్ల ఇఖ్తియాందర్ సముద్రంలో వదిలివేయ బడతాడు అతడు లోతుకు వెళ్ళిపోయి అలాగే ఎప్పటికీ ఉండిపోతాడు ఇఖ్తియాందర్ ప్రేమ భగ్నమయేప్పటికి ప్రొఫెసర్ సాల్వేటర్ కల చెదిరిపోతుంది

అనస్తాసియా వెర్తినోకియా వ్లాదిమీర్ కొరెనెవ్‌లు ఈచిత్రంలో నాయకీ నాయకులుగా అద్భుతంగా నటించారు.

ఈ చిత్రంతోపాటు నికొలయేవ్, పొపోవిచ్ అంతరిక్ష యాత్రావిశేషాలు గల వార్తా చిత్రం కూడా బొంబాయిలో చూపబడుతున్నది

## 'కన్న బిడ్డలు'
### యువకవుల చలన చిత్రం

మాస్కోలో యూరి గ్రిగొర్‌యేవ్, బోరిస్ వ్యుర్‌రేవ్ చలనచిత్ర దర్శకుడు ద్వితీయ ప్రపంచ మహా యుద్ధంనుండి తిరిగిరాని యువ కవులగురించి దష్యా కన్న బిడ్డలు అన్న చిత్రం తీశారు 30 సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనల గురించి వాసిలీ రోసియాకోవ్ అనే కవి వ్రాసిన "మనలో ఒకడు' అన్న కథ దీనికాధారం

అక్టోబరు విప్లవం మొదటి సంవత్సరాల్లో పుట్టినవాళ్లు ద్వితీయ ప్రపంచ యుద్ధానికి వెళ్ళేటప్పటికింకా చిన్న కుర్రవాళ్ళే ఆ సంఘటనలను తెలిపే పద్యకావ్యాన్నే యీ చిత్రానికి ఆ యువ దర్శకుడు ఎన్నుకున్నారు.

సోవియట్ దేశంలోని అనేక ప్రాంతాలలోనున్న తత్వశాస్త్ర సాహిత్య సంస్థల్లోని విద్యార్థులు యీ చిత్రంలోని వివిధ పాత్రలు కాల్యాపెరెన్‌దియెవ్, బహుశా అందరికన్న చిన్నమైనవాడు చలన చిత్ర పాత్రల్లో అతడొకడు. అతను తన నోటు పుస్తకంలో ఈ క్రింది విషయాలు వ్రాసి వుంచాడు

సోవియట్ పౌరుడు నిరక్షరాస్యుడుగాగాని పెద్దవాడుగాగాని, మూర్ఖుడుగాగాని వుండడానికి వీలులేదు ఎందుకంటే "లెనిన్,' విప్లవం," ఎప్పుడూ అతని కళ్ళముందే వుంటాయి '

'మనలో ఒకడు అనేపేరు ఆ కథకి యే మాత్రం వింతగాలేదు వాసిలి రాస్లియాకోవ్ పర్కు విద్యార్థి అతని లాంటివాడే అతని ముఖ్య కథానాయకుడు, ప్రాణస్నేహితుడైన కోల్యా యాకోవ్‌లెవ్ . ఇతను 1941 లో మాస్కో సరిహద్దువద్ద యుద్ధంలో చనిపోయాడు

గ్రంథకర్తను గురించి తెలుసుకోకుండా కథను అర్థం చేసుకోవడం చాలా కష్టం. ఆ చిత్రంలో అన్ని మెట్టాల్లోను పాల్గొన్న అతని కథానాయకునిలో కనబడతాడు ఈనాటి స్త్రీ పురుషులు సుఖంగా వుండటానికి ద్వితీయ ప్రపంచ యుద్ధంలో ప్రాణాలను ధారపోసినటువంటి వాళ్లు తమ ఆఖరి సిగరెట్‌ను కూడా కాల్చకుండా ప్రేమంటే ఏమిటో తెలియకముందే యుద్ధానికి వెళ్లిన నవయువకుల విషయం అయన తెలియజేస్తాడు.

పావురాలకు సీ డోస్కు అను. 'మాస్కో నగరంలో నేను తిరుగుతాను అనే ప్రసిద్ధకెక్కినచిత్రాలలోనటించిన 'అలెక్సీ లోక్‌టెవ్' అనే అతను కోల్యాపెరెన్‌టియెవ్ పాత్ర ధరిస్తున్నాడు

## నవంబరు 13 న 'దూర్ - కి - ఆవాజ్'

సయీరాబానూ, జాయ్‌ముఖర్జీ ముఖ్య భూమికలు నిర్వహించిన గోయల్ సినీ కార్పొరేషన్ వారి 'దూర్-కి-ఆవాజ్'ను ఆపరాజితవారు ఈ 13 న విడుదలచేస్తున్నట్లు తెలుస్తున్నది ఓంప్రకాశ్, ప్రాణ్ దుర్గా ఖోటే, జానీవాకర్‌లు కూడా వున్నారు. పాటలు షకీల్‌బదయూనీ, సంగీతం: రవి, దర్శకత్వం దేవేంద్ర గోయల్.

## 'డాక్టర్ చక్రవర్తి' శతదినోత్సవ సంచిక

అన్నపూర్ణా వారి 'డాక్టర్ చక్రవర్తి' చిత్ర శతదినోత్సవం ఇటీవల జరిగిన సందర్భంగా ప్రచురించబడిన సంచిక 'విశాలాంధ్ర' కార్యాలయం చేరింది అన్నపూర్ణా సంస్థ నిర్మించే చిత్రాల ప్రత్యేకత 'డాక్టర్ చక్రవర్తి' చిత్రంపై వివిధ పత్రికా ప్రకటనలు శతదినోత్సవం జరిగిన హైదరాబాద్ విజయవాడ విశాఖపట్నం రాజమండ్రి గుంటూరు థియేటర్ల చిత్రాలు మొదలగునవిగల ఈ సంచిక మొత్తము 18 పుటలు గలది.

'డాక్టర్ చక్రవర్తి' చిత్రంలోని 'పాడమని నన్నడగ వలెనా' 'నీవు లేక వీణ' పాటలు గల రికార్డులకు ఆంధ్ర ప్రదేశంలో మంచి గిరాకీ వచ్చింది. మద్రాసు సరస్వతీ స్టోర్సు వారు గత ఎనిమిది నెలలుగా ఈ రికార్డులకున్న డిమాండ్ మరిదేనికి లేదన్నారు.



నవంబరు 11 న విడుదల కానున్న ఛాయాచిత్రవారి 'మంచిమనిషి లో గుమ్మడి, రామారావు జమున

## 'అడవి పిల్ల

నీలా ప్రొడక్షన్స్‌వారి 'అడవి పిల్ల'ను భయంకరమైన అడవిలో చిత్రీకరించారు ఆనందన్ కె వి, కాంతి, షీలా ప్రేమనజీర్ తిక్కురిసి యస్ పి పిళ్లె ముత్తుకుళమ్ తదితర నటులున్న ఈ తెలుగు చిత్రం సెన్సారై విడుదలకు సిద్ధంగావుంది పాటలు మాటలు అనిసెట్టి స్టూడియో : ట్రివేండ్రంలోని మెర్రిలాండ్, సంగీతం : లక్ష్మణ్.

## మధుపిక్చర్స్ ప్రొడక్షన్ నెం. 2

శ్రీ విఠలాచార్య దర్శకత్వంలో మధు పిక్చర్స్ వారు తీస్తున్న కొత్త చిత్రం ప్రొడక్షన్ నెం 2, ఇంతవరకు రెండు రీళ్ళవరకు పూర్తి అయింది ఈ చిత్రంలో కాంతారావు కృష్ణకుమారి రాజశ్రీ, రాజనాల, బాలకృష్ణ సూర్యకళ నెల్లూరు కాంతారావు ప్రభృతులు నటిస్తున్నారు మూడు పాటలను ఇంతవరకు చిత్రీకరించారు మొత్తం నాలుగు పాటలను రికార్డు చేశారు,

చిత్రానికి ఫోటోగ్రఫీ సంపత్ సంగీతం: కోదండపాణి, వచ్చే ఫిబ్రవరి నాటికి విడుదలచేయాలని నిర్మాతల సంకల్పం.

## 'ప్రేమించి పెళ్ళిచేసుకో'

ఎ ఏ టి వారి సాంఘిక చిత్రం 'ప్రేమించి పెళ్ళిచేసుకో' 6 రీళ్ళు పూర్తి అయినవి. నటీనటులు ఎన్ టి రామారావు, గుమ్మడి, నాగయ్య రేలంగి, నాగభూషణం చలం సీతారాం, కుటుంబరావు రామకోటి కృష్ణకుమారి నూతన నటి చంద్రకళ, హేమలత, గిరిజ, రాధాకుమారి, మాస్టర్ సాయి మొదలగువారు.

ఎ ఏ టి వారి 'ప్రేమించి పెళ్లిచేసుకో'లో నూతన నటి చంద్రకళ

దర్శకత్వం బి యస్ నారాయణ రచన :- బొల్లిముంత శివరామకృష్ణ సంగీతం టి వి, రాజు, ఎడిటింగు : జి డి జోషి కళ : కె నాగేశ్వరరావు నిర్మాత దోనేపూడి కృష్ణమూర్తి విడుదల: శ్రీ కృష్ణాపిక్చర్స్.

## 'పల్నాటి వీరకథ'

అనురూపా వారి 'పల్నాటి వీరకథ' షూటింగు సెప్టెంబరు 28 న భరణీ స్టూడియోలో ప్రారంభమైంది ముహూర్తం నాటి షూటింగులో బ్రహ్మనాయుడుగా నటిస్తున్న యన్. టి రామారావు పాల్గొన్నారు.

బ్రహ్మనాయుడికి పుత్రుడు జన్మిస్తాడు ఆ సందర్భంగా పుర ప్రజలనందరినీ వేడుకలుచేయవలసిందిగా ఆదేశించడాన్ని అప్పుడు చిత్రీకరించారు

రెండవ షెడ్యూలు షూటింగ్ అక్టోబరు అక్టోబరు 17 న విజయా స్టూడియోలో ప్రారంభమై 24 తో ముగిసింది దీనికి భారీ ఎత్తున సెట్ నిర్మించారు.

ఈ వారంలో జులూనాయకురాలు నాగమ్మగా నటిస్తున్న భానుమతి పాల్గొన్నది.

ఇతరపాత్రల్లో కాంతారావు హరనాథ్ బాలయ్య రాజనాల మిక్కిలినేని ముక్కామల జమున, వాసంతి విజయలక్ష్మిమున్నగువారు పాల్గొంటున్నారు కళ మాధవపెద్ది గోఖలే సంగీతం యస్ రాజేశ్వరరావు దర్శకత్వం జి రామినీడు

## సినీనటుల సన్మానానికి విజయవాడ ఫిలింఫాన్స్ అసోసియేషన్ నిర్ణయం

సుప్రసిద్ధ సినీకళాకారులు నాగయ్య ఎస్ వి రంగారావు జగ్గయ్య గుమ్మడి భానుమతి రాజసులోచన అంజలి కాంతారావు ప్రభృతులను సన్మానంచేయాలని అక్టోబరు 28 న ఆంధ్రరత్న భవనంలో జరిగిన విజయవాడ ఫిలింఫాన్స్ అసోసియేషన్ తీర్మానించింది

సమావేశానికి శ్రీ తుర్లపాటి కుటుంబరావు అధ్యక్షత వహించారు

విజయవాడ ఫిలింఫాన్స్ అసోసియేషన్‌ను ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్‌కు అనుబంధంచేస్తూ తీర్మానించారు

రాష్ట్ర అసోసియేషన్ జనరల్‌బాడీకి శ్రీయుతులు తుర్లపాటి కుటుంబరావు, విజయకుమార్ రథో పి. రామచంద్రరావు, శ్రీమతి టి కృష్ణకుమారి అశ్వరావ్ కుమార్‌లను ఎన్నుకొన్నారు.

## హిందీ చిత్ర వార్తలు

షీల్ కుమార్ ప్రీతిబాల ప్రధాన పాత్రలను ధరించిన స్వస్తిక్ ఫిలింస్ వారి నాగ్ పంచమి" పూర్తి అయింది రాణీ రెహానా సుశా ఖోటే, రామ్‌సింగ్ మొదలగువారు కూడా యిందులో వున్నారు నిర్మాత : కె ఎల్. జైపాల్ దర్శకత్వం: కాంతిలాల్ సోని; సంగీతం : జమాల్‌సేన్

* * *

1857 స్వాతంత్ర్య పోరాటంలో తొలి మరణం పొందిన వీర మంగళ్‌పాండే జీవిత గాథను వసంతకుమార్ 'ఏహాలానిపాహా' పేర నిర్మిస్తున్నారు పృథ్వీరాజ్ కపూర్ తమ్ముడు త్రిలోక్‌కపూర్ కూడ ఒక పాత్రధారి సంగీత ధనిరాం, దర్శకత్వం : వసంతకుమార్

* * *

ప్రేక్షకులకు సంతృప్తి యువకులకు ఉల్లాసం కలిగిస్తూ నాలుగు గంటలసేపు మధుర స్మృతులను రేకెత్తించే ప్రణయగాథ రాజ్ కపూర్ నిర్మాణం సంగమ్ (హిందీ) చిత్రం ఆంధ్రప్రదేశ్‌లో కూడా విడుదలైన ప్రతి కేంద్రంలోనూ శత దినోత్సవాలు జరుపుకుంటోంది మామూలుగా పరిణయ తో ఆగిపోయే ప్రణయ సంప్రదాయాన్ని అధిగమించి వివాహం అయిన తరువాత కూడా ప్రేమ మధురిమను కొనసాగిస్తూ హిందీ తెలుగుచిత్ర పరిశ్రమలో నూతన-సంప్రదాయం కలిగివున్న ఈ చిత్రంలో వైజయంతీమాల, రాజకపూర్ రాజేంద్రకుమార్ ముఖ్యపాత్రలనుపోషించారు

* * *

ప్రముఖచిత్ర నిర్మాత సుబోధ్ ముఖర్జీ 60 లక్షల రూపాయల వ్యయంతో పంచరంగులలో, అందాలసుందరిసైరాబాను బిస్వజిత్ ఐ ఎస్ జోహార్, జయంత్ సజ్జన్ చాంద్ ఉస్మాని, మొదలగు వారలతో 'ఏప్రిల్‌ఫూల్' చిత్రాన్ని రూపొందించారు ప్రత్యేకంగా యూరప్ సుందరీమణులతో 'గప్ వాటర్ కొలనులో ఈతదృశ్యాలను చిత్రించారు దీన్ని రామకృష్ణ ఫిలిమ్‌వారు నవంబరులో విడుదల చేస్తారు బొంబాయి అలంకార్ సినిమాహాలులో 'ఏప్రిల్‌ఫూల్' ఆడిందగా వచ్చిన మొత్తం డబ్బును పశ్చిమభారత ఫుట్‌బాల్ అసోసియేషన్‌కు విరాళంగా ఇవ్వవూనుకొన్నారు ఈ అసోసియేషన్ ఆ డబ్బుతో ఒక భవనాన్ని ఫుట్‌బాల్ స్టేడియమును నిర్మిస్తుంది. భారత దేశంలో ఇటువంటి విరాళంతో ఈ విధంగా నిర్మింపబడటం ఇదే మొదటిసారి

* * *

కిశోర్‌కుమార్ 'హమ్ దో డాకూ' చిత్రం నిర్మిస్తున్నారు బొంబాయికి 50 మైళ్ళదూరంలో నున్న కర్జాత్ వద్ద షూటింగు జరిగింది ఈ చిత్రంలో కిశోర్‌కుమార్ అనూప్‌కుమార్‌లు నటిస్తున్నారు ఇద్దరు కొత్తనటులు పరిచయం చేయబడుతున్నారు వారు గంగా లీనాలు వీరు ముఖ్యపాత్రలనే ధరిస్తున్నారు. ఈ చిత్రానికి నిర్మాత కథానాయకుడు దర్శకుడు రచయిత, సంగీత దర్శకుడు కిశోర్‌కుమారే మసూద్ మషాదీ మాటలు వ్రాశారు

* * *

'కాశ్మీర్‌కికలీ' చిత్రం నిర్మించిన శక్తి సామంత 'ఆరాధ్' ఈస్ట్‌మన్‌కలర్ చిత్రం నిర్మిస్తున్నారు. కథ: ధ్రువ ఛటర్జీ నిర్మాత దర్శకుడు : శక్తిసామంత నటీనటులు: శర్మిలాటాగోర్, మనోజ్‌కుమార్ ఛాయ: వి. యన్ రెడ్డి సంగీతం : నయ్యర్.

* * *

అక్టోబరు 26 న సినిమందిర్ నూతనసంస్థ వారి 'మహబుబ్ కీ నహీ జాతి' చిత్రం ముహూర్తము జరిగింది దర్శకుడు రమేష్ ధర్మేందర్, రాజశ్రీ బలరాజ్‌సహానీ శశికళ ప్రేమ్ చోప్రా సుషాఖోటే మహమూద్ నటిస్తున్నారు పాటలు షకీల్‌బదయూనీ, సంగీతం : రవి.

* * *

'ఏప్రిల్‌ఫూల్' నిర్మాణం ముగించిన సుబోధ్ ముఖర్జీ యస్ యస్ యస్, ఫిల్మ్స్ వారి 'సాజ్ ఔర్ సవేరా' ఈస్ట్‌మన్ కలర్ చిత్రానికిదర్శకత్వంవహిస్తున్నారు సైరాబానూ జయ్‌ముఖర్జీ కన్నయ్యలాల్, నిరంజన్ శర్మ, సవితా ఛటర్జీ లీలామిశ్రా. కుమారిపద్మ ఆనిక్ సేన్, సిద్దూ నటిస్తున్నారు బొంబాయి ఫిల్మిస్థాన్‌లో షూటింగు ప్రారంభమైంది.

* * *

హిరణ్మయీసేన్ దర్శకత్వంలో భారతీ చిత్రలేఖ్ వారు 'నేతాజీ సుభాస్' చిత్రాన్ని నిర్మిస్తున్నారు సుభాస్ ప్రేమనాథ్ తానే నటిస్తున్నారు ఇతరపాత్రలలో బీనారాయ్ బలరాజ్‌సహానీ కాలీబెనర్జీ సజీర్‌హుస్సేన్‌లు నటిస్తున్నారు కలకత్తా బొంబాయిల్లో షూటింగ్ సాగుతుంది

* * *

శిల్పకార్ సంస్థవారు 'దిల్ ఔర్ మొహబ్బత్' చిత్రం నిర్మిస్తున్నారు అశోక్ కుమార్ జయ్ ముఖర్జీ శర్మిలాటాగోర్‌లు నటిస్తున్నారు. దర్శకత్వం: దత్తా, సంగీతం నయ్యర్

* * *

నిర్మాత, దర్శకుడు వి శాంతారాం క్రొత్త గాయకురాలిని 'గీత్‌గాయాపత్థరోంనే' చిత్రంలో పరిచయం చేయబోతున్నారు గాయకురాలిపేరు కిశోరీఆమోంకర్ ఆమె చిత్రంపేరు మీద ప్రానికి పాటనే పాడుతుందట, ఈ చిత్ర సంగీతదర్శకుడు రామ్‌లాల్.

## ఏజెన్సీ ప్రాంతాలు

[ 4 వ పేజీ తరువాయి ]

మూసివేస్తే కుటీర పరిశ్రమల విషయంతో సమితులు మాత్రం ఏమి శ్రద్ధగా పనిచేస్తాయి

### విద్య, సాంఘిక విద్య

ఇక్కడ ప్రజలందరు ఆర్థికంగా చాలా వెనుకబడిన వారగుటచే నిరక్షరాస్యత నలుమూలల తాండవమాడుచున్నది. ఈ ప్రాంతాలలోబడి ఈడువచ్చిన పిల్లలు తమపొట్ట తాము పోషించుకొనుటకు తల్లిదండ్రుల నిత్య కార్యక్రమాలలో వీరుకూడా తోడ్పడుతూయుండాలి మధ్యాహ్న భోజన సదుపాయాలున్న పాఠశాలతప్ప తక్కిన పాఠశాలలో హాజరు పట్టీలో నేగాని బడిపాకలోమాత్రం పిల్లలుండరు. ఏ తనిఖీఅయినా వస్తుందన్నప్పుడు బడిపంతులు పొలాలు వెంబడిపోయి తల్లి దండ్రులను బతిమిలాడి పిల్లలను బలవంతానా తెచ్చుకోవాలి, పోనీ ఉపాధ్యాయుల పరిస్థితులైనా మెరుగుగాలేవు దుకాణదార్లకు బాకీలుపడి ప్రక్కదార్లు వెంబడి తిరుగుతూ వుంటారు, పిల్లలకు పాఠం చెప్పేటప్పుడు కూడా ఏ నియ్యం షావుకారు వస్తాడో, ఏ కిరాణా షావుకారు వస్తాడోనని దృష్టి పైగానే వుంటుంది. జీతాలు సకాలంలో రావటంలేదు సరిగదా : మాజీ ఏజెన్సీ జిల్లా బోర్డు ఉపాధ్యాయులకు రివైజ్డు స్కేల్సు ప్రకారము 1-11-58 1-11 61 లగాయితు స్కేల్సు నిర్ణయము చేసినా బకాయీలు ఇంతవరకు ఇవ్వలేదు.

కొన్ని పాఠశాలల్లోనైనా ఏ 20 30 మంది పిల్లలో బడికి హాజరవుతుంటే అందులో అయిదు ఆరుగురు పిల్లలకో బట్టలిచ్చి తక్కిన పిల్లలను కోంగింది బడి మానేసే టట్లు చేశారు ప్రభుత్వం చిన్నపిల్లలయందు కూడా ఎంత శ్రద్ధ వహిస్తున్నదో యీ బట్టల ఉదాహరణ ఒక్కటి చాలు

స్కూలు విజిట్లు తనిఖీ చేసే ఉద్యోగుల దృష్టంతా విజిట్లు పుస్తకం మీద, బడిపంతులు ముఖంమీదేగాని అసలు బడిపంతులు ఇంటిమీద ఖాటీయాకులైనా ఉన్నవా? బడిపాక మీద కూలిపోయే ప్రమాదమున్నదా? బడిపంతులు పిల్లలు తిండి తింటున్నారా? లేదా? అనే ఆలనా పాలనా ఉండదు.

గ్రంథాలయాలు : క్రొత్త గ్రంథాలయాలు స్థాపించడానికి తగిన కృషి జరగటంలేదు పాత గ్రంథాలయాలకు తగిన ప్రోత్సాహంలేక చదివిన పుస్తకాలే మళ్ళీ చదివే స్థితిలో అవి పడిఉన్నాయి. సమితి ఎన్నికలలో పార్టీ కక్షలతో కూడిన కొందరు ప్రబుద్ధులు అసలు చదివేదెవరు గ్రంథాలయాలు ఎందుకని ఉన్న గ్రంథాలయాలను పీకి పారెయ్యాలనే స్థితికి కూడా దిగజారారు, అంటే సమితులు వచ్చాక పాఠశాలలు, గ్రంథాలయాలు కొన్ని చోట్ల రాజకీయ కక్షలకు గురౌచున్నాయన్నమాట.

### రహదారులు

ఏజెన్సీ గ్రామీణ ప్రజల సర్వతోముఖాభివృద్ధికి చక్కని రహదార్లు ఎంతైనా అవసరం ఈ రోడ్లఅభివృద్ధి అశోకుని పరిపాలనలో జరిగినంతగా మరి ఏ పరిపాలనలో ప్రజల అవసరాన్ని దృష్టిలో పెట్టుకునే విధంగా జరగలేదు, బ్రిటిషు పాలనలో జరిగినదంతా వారి మిలిటరీ పోలీసు అవసరాలను దృష్టిలో పెట్టుకునేచేశారు

ప్రజలు తాము పండించిన వివిధ వస్తువులను ఇతరచోట్లకు విక్రయములకు తీసుకువెళ్ళుటకున్నూ, ఒక ప్రదేశమునుండి, మరియొక ప్రదేశమునకు ప్రయాణములు సాగించుటకున్నూ సరియైన రహదార్లులేని మూలముగా ఎన్నియో కష్టములకు గురియగుచుండిరి.

ఉదాహరణకు : అడ్డతీగెల సమితిలో గుర్తేడు ప్రాంతమునుండి 50 మైళ్ళు నడచి వచ్చి అడతీగెలలో పోస్టుకార్డు లగాయితు ఉప్పు కిరసనాయిలు వగైరా కొని ఎడ్లమీద మోయించి కొండదారులవెంట తీసుకువెళ్ళుట మూలంగా గుర్తేడులో ఉప్పు సేరు అర్ధరూపాయి, కాయి కిరసనాయిలు ముప్పావలా అమ్ముతుండంటే ఈ అమ్మే షావుకారుకు కూడా గిట్టుబాటుకాక చాలా బాధపడుచున్నారు ఇటువంటి రోడ్లు వేయుటకు జిల్లా పరిషత్తులు కూడా పూనుకునేటట్లు పంచాయతీ సమితులు కృషిచెయ్యకపోతే రహదారి సౌకర్యాలు శూన్యం గిరిజనులకు ఈ సదుపాయమైనా అందుబాటులో యుండేటట్లు కృషి చేయాలి.

### ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం

ఏజెన్సీ గ్రామాలలో రోగము భగవద్దత్తం (అమ్మవారు) అనే మూఢనమ్మకము ప్రబలముగా నుండెను కలరా, మసూచికము, మలేరియా నారికురుపులు మున్నగు అంటు వ్యాధులు తాండవమాడుచుండెను. వీటికి ఇంజక్షనులు, టీకాలు వెయ్యించుకోవాలి అనేజ్ఞానాన్ని గిరిజనులు గుర్తించగలిగినస్థితిలో లేరు

### కృత్రిమ సారాయి : బట్టీ యజమానుల క్రౌర్యం

అవియునుగాక కృత్రిమ సారావల్ల ఈ ప్రాంతములో పురుషుల చావులు ఎక్కువగా యున్నవి దీని చరిత్ర ఏజెన్సీలో అనేక ఘోరాలకు దారితీస్తున్నది పంచదార ఫ్యాక్టరీలలో మొలాసా అనే ద్రవ పదార్థం బయట గోతులలో పారవేసే వస్తువు ఇందులో మనుష్యులు లగాయితుపందులవరకు మలినము చేస్తారు దీనిని పీపాలలోకి ఎక్కించి ఏజెన్సీ ప్రాంతాలకుతెచ్చి కుళ్ళుకంపుకొట్టే ఈద్రవాన్ని సారాగా తయారుచేసి అమ్ముచున్నారు ఇది త్రాగుట వల్ల పురుషుల మరణాలు ఎక్కువై ఏజెన్సీ ప్రాంతాలలో స్త్రీల సంఖ్యకు ఈ పురుషుల సంఖ్య తగ్గిపోవుచున్నది బట్టీల దారిన వెళ్లిన స్త్రీలకు మానరక్షణలేదు ఈ అన్యాయాలకు ఏ గ్రామస్తులైనా ఎదురుతిరిగితే మొత్తం మూకుమ్మడిగా గ్రామస్తులందర్నీ కోర్టులకు ఈడ్చిందగలిగిన స్తోమతు ఈ బట్టీ యజమానుల కున్నది. ఏజెన్సీలో వీరే మొనాపలీలుగా యున్నారు ప్రజలు యిన్నిరకాల ఘోరాలకు అనారోగ్యాలకు, గురిఅవుచుంటే ప్రభుత్వం తానుపట్టిన కుందేటికు మూడేకాళ్ళు అన్నట్టుగా మద్యపాన నిషేధచట్టం రద్దుచేయకుండా ప్రభుత్వ ఆదాయం కొల్లకొంది నష్టం వస్తున్నా ఆంధ్రలో 40 వేలమంది కార్మికులు ఈ చట్టంవల్ల నిరుద్యోగులై నాశనమౌతున్నా మొండిపట్టుమాత్రం విడువలేదు. ఇటువంటి అనారోగ్యాలను అన్యాయాలను గుర్తించిన పంచాయతీ సమితులు మూలను బూజుపట్టిన మైకులను బయటకితీసి కనీసం ప్రచారం చేసి ప్రజల మనస్తత్వాలను మార్చటానికి ప్రయత్నాలు చేస్తున్నవా అంటే అవి చాలా సమితులలో జరగటం లేదనే చెప్పాలి

మంచినీరు ఏజెన్సీలో కొండవాగులవెంట చెత్తతో కుళ్ళిన నీరు అమృతపు జిడ్డువలె ప్రవహిస్తున్నప్పటికి ఊసర పొట్టలతో, ఉబ్బు మొహాలతో ఉన్నప్పటికి అవి ముందుకు త్రాగటం కొన్ని ప్రాంతాలలో తప్పనిసరి యగుచున్నది అసమర్థులైన కంట్రాక్టర్లను తొలగించిసాధ్యమైనంత తొందరలో ఏజెన్సీలో ప్రతి గ్రామానికి ఒకమంచినీటి బావి త్రవ్వితే కాని అంటురోగాలనుండి రక్షణలేదు

వైద్యకేంద్రాలు : వైద్యులు ఉంటే మందులు ఉండుటలేదు కొన్ని చోట్ల వైద్యులు, మందులు కూడా ఉండుటలేదు ఇంకా అనేక రకాలు ఇబ్బందులు ఏజెన్సీ ఆసుపత్రులలో జరుగుచున్నవి.

### స్త్రీ సంక్షేమం

ఈ ప్రాంతపు మహిళలు చాలా వెనుకబడి ఉన్నారు, గృహ నిర్వహణ, శుచి, శుభ్రత, పిల్లల పెంపకము, ఆహార, వ్యవహారములలో పురాతన పద్ధతులనే అవలంబించుచున్నారు మహిళా మండలులను, స్థాపించి పై బాధ్యతలతో పాటు కోళ్ళ పెంపకం, పెరటి తోటలు పెంచుట మొదలైనవి సవిస్తరముగా బోధించ వలసి యున్నది ఇందుకు తగిన శ్రద్ధ స్త్రీ జనాభ్యుదయ శాఖలలో కనుపించుట లేదు

ఇందుకు కారణం నెలల తరబడి జీతాలు లేకపోవటం గర్భిణీ స్త్రీలకు సప్లయి చెయ్యటానికి మందులు అసలే లేకపోవటం, (లేబర్ కోడ్) పురుడు సమయంలో వేసే మందులు ఎప్పుడూలేవు, ఇంకా అనేక ఇతర ఇబ్బందులు కూడా ఈ డిపార్టుమెంటుకున్నవి. ఏ జీతంలో డబ్బులైనాపెట్టి మందులు తెప్పించి ఏ గర్భిణీ స్త్రీకైనా వైద్యం చెయ్యటానికి ఏ పుణ్యాత్మురాలైనా పూనుకుంటే ఏ రకమైన ఆర్థిక స్తోమతులేక 5 వ మాసం నుండే కూలికి వెళ్ళలేక, త్రాగటానికి గంజిలేక అర్ధణా జీ గుండ కడివెడు నీళ్ళలోపోసి మరగబెట్టి ఇంట్లో యున్నవారందరు సర్దుకు త్రాగేస్థితిలో ఏజెన్సీ స్త్రీ లున్నారు

ఆంధ్రదేశం మొత్తంమీద గిరిజన స్త్రీల కొరకు ప్రభుత్వం పెట్టిన హోమ్ పశ్చిమ గోదావరిజిల్లా కన్నాపురంలో యున్నది. ఈ హోమ్‌కు శ్రీమతి కానుమెల్లి వెంకటనరసమ్మగారు బిల్డింగులు కట్టుటకు 8 ఎకరాలు, పంటభూమిగా 5 ఎకరాలు దానంచేశారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం 40 వేల రూపాయలు గ్రాంటు ఇస్తున్నది. అయితే ఈ హోమ్‌లో ఇటు ఖమ్మంజిల్లా లగాయితు శ్రీకాకుళం జిల్లావరకు ఈ అయిదుజిల్లాల నుండి వచ్చిన గిరిజన స్త్రీలు 10 మందిగూడా యుండరు ఇంత తక్కువమంది స్త్రీలు ఇందులో ఉండటానికి కారణం గిరిజనస్త్రీల యెడల ఆ హోము ఎంత ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదీ దీనివల్ల అర్థమవుతుంది, వీరు త్రాగే నీరు ఉప్పునీరా? మంచినీళ్ళ బావి బట్టల సదుపాయం ఎలాగుయున్నది చదువు గురించి ఎటువంటి శ్రద్ధ తీసుకుంటున్నారు. వీరందరికి కలసి యెన్ని మరుగుదొడ్లు, బాతురూములు ఉన్నవి ఎన్ని సెకండ్లలో వారి పనులు ముగించుకోవాలి వీరిమీద పెత్తనం చెలాయించే పురుష నౌకర్లు స్వగ్రామస్తులా, పై ఊరువారా? స్వగ్రామస్తులైతే యెటువంటి ఇబ్బంది యుండును, వివరాలు తనిఖీ చేస్తే ఈ హోమ్ నుండి గిరిజన విద్యార్థినులు ఎందుకు పారిపోవుచున్నదీ అర్థమవుతుంది, ఏజెన్సీలో స్త్రీ జనాభ్యుదయ శాఖను గురించి ప్రత్యేక శ్రద్ధ గనుక ప్రభుత్వం తీసుకొనని యెడల ఈ శాఖ అనవసరమనే చెప్పాలి.

తర్వాత మరీ కొంత మొదటికి వద్దాం. ఈ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ జరిగే కాలంలో దేశం కరువు కాటకాలకు, అదనపు ధరలకు తట్టుకోలేక ప్రజలు నానా హింసలకు గురి అవటం తిలకిస్తున్నాం ఆంధ్ర దేశంలో ఏర్పడ్డ 180 పంచాయతీ సమితులలోను ఏజెన్సీ ప్రాంతాలకుచెందిన, ఖమ్మం జిల్లా నూగూరు, భద్రాచలం సమితులు, శ్రీకాకుళం జిల్లా సమితులు, పశ్చిమగోదావరి జిల్లా కోయలగూడెం, బుట్టాయిగూడెం పోలవరం సమితులు, తూర్పు గోదావరిజిల్లా మారేడుమిల్లి, చోడవరం, అడ్డతీగెల, రాజా వొమ్మంగి సమితులు విశాఖ జిల్లా కొయ్యూరు చింతపల్లి పాడేరు, అరుకు, కిలగాడ గంపరాయి, గంగరాజు మాడుగుల, అనంతగిరి సమితులు అంతే దరిదాపు 30 సమితులు గిరిజనులు నివసిస్తున్న సమితులన్నమాట. దేశం మొత్తంమీద ఏదో ఒక ప్రాంతంలో ఒకప్పుడు కష్టపడితే ఒకప్పుడు కొంచెము ప్రజలు సుఖపడటమైనా జరుగుచున్నది ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలు ఎల్లప్పుడు అనేక కష్టాలకు గురి సౌఖ్యమనేది మచ్చుకు కూడా చూచి ఎరుగరు అంటే దేశం మొత్తం మీద ఇక్కడ సమస్యలు వేరు, ప్రభుత్వం ఏజెన్సీ గిరిజన సమితులకు అదనపు డబ్బును కేటాయించినా ఏ రకంగా ఖర్చు జరుగుచున్నది అనేది కూడా చూడటంలేదు,

### ఏజెన్సీ సమితి సభ్యుల సభకు రైతుసంఘ కృషి

అందుచేత ఈ అయిదు జిల్లాల ఏజెన్సీ పంచాయతీ సమితి సభ్యులను తూర్పుగోదావరి జిల్లా ఏలేశ్వరములో సమావేశ పర్చుటకు ఏజెన్సీరైతు సంఘం ప్రయత్నాలు చేస్తున్నది. సమావేశం చింతపండు సీజనుకు చాలా ముందుగానే జరిపి ఒక కార్యక్రమం తీసుకోవాల్సివుంది. దీనికి ప్రభుత్వం తరపున ప్రతిపక్షం తరఫున కూడా నాయకులను ఆహ్వానించాలి

ఈ రోజున ప్రతి సమితిలోను సమితి సభ్యులు అన్ని రాజకీయపార్టీల ప్రజాసేవకులు సమావేశమై విషయాలను చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి.

## మానవజాతి రక్షణలో అమెరికా, రష్యాల బాధ్యత

### ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ప్రసంగం

మద్రాసు, నవంబరు 6

మానవజాతిని అణ్వస్త్ర విధ్వంసం నుంచి రక్షించడానికి అమెరికా రష్యాలు సన్నిహితంకావాలని ప్రధాని శ్రీ శాస్త్రి నేడిక్కడ ఉద్బోధించారు

ఇకముందు ఎలాంటి అణ్వస్త్ర పరీక్షలు జరపకుండా అణు రాజ్యాలన్నీ ఒక ఒప్పందానికి వచ్చేటట్లు చూడడం కోసం ఈ సారి సమితి జనరల్ అసెంబ్లీలో భారతదేశం గట్టికృషి చేస్తుందని శ్రీ శాస్త్రి నేడిక్కడ కేంద్ర సాంకేతిక సంస్థలకు ప్రారంభోత్సవం జరుపుతూ పేర్కొన్నారు.

భారతదేశం కూడా అణ్వస్త్రం తయారు చేయాలంటూ దేశంలో కొందరు చేస్తున్న సూచనను ఆయన తిరస్కరించారు. విరాయుధీకరణను సాధించగలమన్న విశ్వాసంతోను అణ్వస్త్ర పరీక్షలను నిలుపుచేయ వచ్చునన్న నమ్మకంతోను భారతదేశం ముందుకు పోగాలని ఆయన అన్నారు.

సోవియట్ మాజీ ప్రధాని కృశ్చేవ్ ఈ విషయంలో సాహసాన్ని ప్రదర్శించి అణ్వస్త్ర నిషేధపు ఒప్పందంపై సంతకం చేసినందుకు శ్రీ శాస్త్రి ప్రశంసించారు

భారతదేశ రక్షణసాటవం ప్రధానంగా ఆర్థికాభివృద్ధిపైన మాత్రమే ఆధారపడి వుంటుందని. ప్రజల పరిస్థితులు బాగుపడకపోతే సైనికబలాలు సైతం దేశాన్ని రక్షించజాలవని ఆయన వివరించారు.

## త్వరలో ప్రధానిశాస్త్రి లండన్ ప్రయాణం

న్యూఢిల్లీ, నవంబరు 6

బ్రిటన్ కొత్త ప్రధాని హెరాల్డ్ విల్సన్ పంపిన ఆహ్వానానికి ప్రధాని శాస్త్రి అంగీకరించారని, శ్రీ శాస్త్రి త్వరలో లండన్ వెళ్ళగలరని తెలుస్తున్నది

శ్రీ శాస్త్రి ఇంగ్లండు ప్రయాణం ఈ నెలాఖరులో సంభవమని, ఆయన అక్కడ వారం రోజులు వుంటారనికూడా తెలియ వస్తున్నది

## రేషనింగ్ కూడదట

### ధాన్య వ్యాపారుల నాయకుని గోడు

బొంబాయి, నవంబరు 6

ఈ సంవత్సరం దేశంలో ఆహార ధాన్యాల పంటలుబాగుపడిదాలా అధికంగావుండబోతున్నది కనుక, రేషనింగును ప్రవేశపెట్టప్రయత్నాన్ని విరమించుకోవాలని అఖిలభారత ధాన్యవ్యాపారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు హసమ్ ప్రేమ్‌జీ నేడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

దేశంలో ఒకసారి రేషనింగును ప్రవేశపెడితే దానిని తిరిగి రద్దుచేయడం కష్టం కాగలదని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

రేషనింగును ప్రవేశపెడితే, ప్రస్తుతమున్న ఆహారధాన్యాల వ్యాపారం పూర్తిగా తలక్రిందులు కాగలదని, దానివల్ల ప్రజలు నానా యిబ్బందులు పడవలసి వస్తుందని ఆయన అన్నారు.

## దేవీకుళంలో పికెటింగ్ చేసిన 9 మంది నిర్బంధం

కొట్టాయమ్, నవంబరు 6

దేవీకుళంలోని సబ్‌కలెక్టరు కార్యాలయం వద్ద పికెటింగ్ చేసిన 9 మందిని నేడు పోలీసులు నిర్బంధంలోనికి తీసుకున్నారు. ఈనాడు అరెస్టయిన వారిలో కేరళ ఐ యన్. టి. యు. సి శాఖ ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. కుప్పుస్వామికూడావున్నారు రాష్ట్రంలోని తోట కార్మికులకుఆహారధాన్యాలను బియ్యాన్ని సక్రమ ధరలకుఅందించాలనికోరుతూదక్షిణభారతతోట కార్మికుల యూనియన్ పికెటింగు ఉద్యమాన్ని నడుపుతున్నది. రేపుకూడా మాజీశాసనసభ్యులు పి. ఎస్ సి సభ్యుడు శ్రీ మురుగేశన్ మరో 11 మంది పికెటింగ్ చేస్తారు.

## నాలుగు లక్షల టన్నుల బియ్యం దిగుమతి

### కేంద్ర ఆహారమంత్రి వివరణ

కోయంబత్తూరు నవంబరు 6

అమెరికా నుంచి అదనంగా సుమారు 4 లక్షల టన్నుల బియ్యాన్ని దిగుమతి చేయబోతున్నట్లు కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ పత్రికా విలేకరులకు వెల్లడించారు.

అమెరికా నుంచి పి. ఎల్. 480 క్రింద ఈ నెల ఆఖరునుంచీ బియ్యం ఎగుమతులు ప్రారంభం కాగలవని, కాంబోడియా థాయ్‌లాండ్, ఈజిప్టులనుంచి మరొక లక్షటన్నుల బియ్యం దిగుమతి చేసుకోడానికి ఒప్పందాలు పూర్తిఅయినవని ఆయన వివరించారు

కైరో నవంబరు 6

ఐక్య అరబ్బు రిపబ్లిక్ (ఈజిప్ట్) జాతీయ శాసనసభ ద్వితీయ సమావేశం వచ్చే గురువారం నాడు ప్రారంభమవుతుంది. అధ్యక్షుడు నాజర్ ప్రధాని అలిసాబ్రి ఈ సమావేశంలో ప్రసంగిస్తారు.

## అనధికార తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

కట అమలుకు అవసరమైన పరిపాలనా యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలి అని శ్రీ కె. వి. రెడ్డి (ఆంధ్ర) తీర్మానం.

### కామరాజ్ పథకం

కామరాజ్ పథకాన్ని మరింత విస్తృతంగా అమలుపరిచే దృష్టితో కేంద్ర మంత్రులెవరూ రెండు దఫాలకు (అంటే 10 సంవత్సరాలు) మించి మంత్రి పదవిలోవుండరాదంటూ శ్రీ కె హనుమంతయ్య (మైసూరు) తీర్మానం.

### కార్మికులకు నిత్యావసర వస్తువుల సరఫరా

అధికధరల పరిణామంగా తరిగిపోతున్న కార్మికుల నిజ ఆదాయాలను రక్షించడానికి గనులు, ఫ్యాక్టరీలు, కార్యాలయాలు, రవాణా పరిశ్రమల్లోని కార్మికులకు ఆహారధాన్యాలు ఇతర అత్యవసర సరకులు, వంటచెరకు, బట్టలు, నూనెలు పోగాకు మొదలైన వాటిని మార్కెట్ ధరలతో నిమిత్తంలేకుండా నిర్ణీత ధరలకు సరఫరా చేయాలని కోరే తీర్మానాన్ని బీహారు సభ్యుడు శ్రీ సి. ఆర్ చక్రవర్తి ప్రతిపాదించారు.

### సోషలిస్టు సూత్రాలపై విద్యావిధానం

హైస్కూలు వరకు ప్రభుత్వ ప్రవేటు స్కూళ్ళు రెంటిలోను ఉచిత విద్య గరపాలనీ విద్యాబోధన ప్రాంతీయభాషలో జరగాలనీ, సోషలిస్టు సమాజ నిర్మాణం కాంగ్రెస్ ధ్యేయంగా ప్రకటించాం కనుక విద్యావిధానాన్ని సోషలిస్టు సూత్రాలపై పునర్నిర్మించాలనీ కోరుతూ ఆంధ్ర సభ్యుడు కె వి. రెడ్డి మరో తీర్మానాన్ని అందజేశారు.

### వలస పాలనా విధానాన్ని అంతమొందించాలి

భారతదేశంలో వలస పరిపాలనా దృష్టితో ప్రవేశపెట్టిన పరిపాలనా విధానం ఈనాటి పరిస్థితులకు ఏమాత్రం పనికిరాదనీ, అందుచేత సోషలిస్టు దృక్పథంగల పరిపాలనా యంత్రాంగాన్ని ప్రవేశపెట్టాలనీ ఇదే సభ్యుడు మరో తీర్మానాన్నికూడా ప్రవేశపెట్టడానికి అందజేశారు.

## అనధికార తీర్మానాలపై ఎ ఐ.సి.సి లో 9 న చర్చ

నెహ్రూనగర్, నవంబరు 6

భూకమతాలపై పరిమితి విధించినట్లే పట్టణాలలోని ఆస్తులపైకూడా పరిమితివిధించడానికి తగు చట్టాలు చేయాలని కోరుతూ పార్లమెంటుసభ్యుడు శ్రీ ఎ ఆర్ చక్రవర్తి పంపిన అనధికార తీర్మానం ఏ ఐ సి. సి. లో నవంబరు 9 న చర్చకు వస్తుంది

బాలెట్‌లో ఈ తీర్మానానికి ప్రథమ స్థానం వచ్చింది.

ఆహారధాన్యాలు, బెల్లం, పంచదార, ఖండసారి రవాణాపై గల ఆంక్షలను తక్షణం తొలగించాలని కోరుతూ శ్రీ విశ్వనాథపాండే పంపిన తీర్మానానికి రెండవ స్థానం లభించింది శ్రీ విశ్వనాథపాండే ఉత్తరప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యుడు.

అయితే అనధికార తీర్మానాలపై చర్చకు అర్ధ దినం మాత్రమే కేటాయించబడింది. మామూలుగానే ఇవి కాంగ్రెస్ కార్యవర్గ పరిశీలనకు పంపబడవచ్చు.

ధరల పెరుగుదలను అరికట్టడానికి తీసుకోవలసిన చర్యలను సూచించే మరో అనధికార తీర్మానానికి తృతీయ స్థానం లభించింది. ఆహార మండలాల రద్దు దేశంలో ఆహార పరిస్థితి బాగుపడేవరకు పి. యల్ 480 క్రింద గోధుమల దిగుమతి మొదలగు సూచనలు ఈ తీర్మానంలో చేయబడ్డాయి

రాజ్యాంగచట్టంలోని 370 వ నిబంధనను రద్దుచేసి కాశ్మీర్‌ను భారతదేశంలోసంపూర్ణంగా విలీనం చేయాలని అనేకమంది సభ్యులు పంపిన ఇతర అనధికార తీర్మానాలలో సూచించారు ఈ తీర్మానంపంపినవారిలో శ్రీ భగవత్‌ఝా ఆజాద్ (బీహారు) శ్రీ రఘునాథ్‌సింగ్ (ఉత్తర ప్రదేశ్) మొదలగు వారున్నారు.

రాష్ట్రాలలోగాని కేంద్రంలోగాని ఏమంత్రి వరుసగా రెండు దఫాలకుమించి పదవిలో వుండరాదని మైసూరు మాజీముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య తీర్మానము పంపించారు

## శాస్త్రి, కామరాజ్ లకు స్వాగతం

నెహ్రూనగర్ (గుంటూరు) నవంబరు 7

మద్రాసునుండి నేడిక్కడకు ప్రత్యేక రైలులో వచ్చిన ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు "శాస్త్రీకీ జై" "కామరాజ్‌కీ జై" అనే నినాదాలతో రైలుస్టేషన్‌వద్ద వేలాది ప్రజలు స్వాగతం చెప్పారు వీరిలో ఎక్కువభాగం చుట్టుపట్ల పల్లెలనుండి వచ్చినవారు. ప్రత్యేక రైలు ఆగడానికై స్టేషన్‌కు సమీపంలోనే ప్రత్యేకమైన ప్లాట్‌ఫారం ఏర్పాటు చేశారు.

శ్రీ శాస్త్రి కామరాజ్‌గార్లు రైలునుండి దిగగానే మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఏ. తిమ్మారెడ్డి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ సంజీవరెడ్డి వారికి స్వాగతమిచ్చారు.

శ్రీ శాస్త్రి, శ్రీ కామరాజ్‌గార్లకు అనేకులు పూలమాలలు వేశారు అనంతరం ఉభయులను టాపులేని కారులో గుంటూరు ప్రధాన వీధులగుండా ఊరేగించారు వీధులను త్రివర్ణ పతాకాలతో అలంకరించారు

శ్రీ శాస్త్రి ప్రభృతులు వచ్చిన రైలులోనే విజలింగప్ప కేంద్ర రవాణామంత్రి శ్రీ రాజబహదూర్, రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ బలరామిరెడ్డి మొదలగువారు వచ్చారు

ఇక్కడ ప్రారంభం ప్రారంభమవుతున్న ఎ ఐ సి సి సమావేశంలో అణ్వస్త్రం విషయంలో భారతదేశం అనుసరించవలసిన విధానం గురించి, దేశంలో రేషనింగు అమలు జరపడం గురించి ప్రధానంగా చర్చిస్తారని భావించబడుతున్నది.

ఈ రెండు సమస్యలపై అధికార తీర్మానాలను కాంగ్రెసు కార్యవర్గం తరపున ఎ. ఐ సి సి లో ప్రతిపాదిస్తారు

కాంగ్రెసు కార్యవర్గం రేపు ఉదయం ఇక్కడ సమావేశమై, పై రెండు తీర్మానాలను ఆమోదిస్తుంది

కాంగ్రెసువాదులమధ్య తలెత్తే వివాదాలను పరిష్కరించడానికి ఉన్నతాధికారసంఘాన్నొకదానిని నియమించాలని ఈ సమావేశంలో నిర్ణయించవచ్చు.

దరిగాలి ఆకాశాన్ని కమ్మిన మబ్బుల వాతావరణంలో ఎ. ఐ. సి. సి. సమావేశం ప్రారంభం కాబోతున్నది.

రేపు ఉదయం ఈ ప్రాంతంలో గాలివాన వీచే అవకాశం కలదని వాతావరణ పరిశీలన కేంద్రంవారు హెచ్చరిక చేశారు.

దేశంలో రేషనింగును ప్రవేశపెట్టాలని సూచించే తీర్మానాన్ని కాంగ్రెసు కార్యవర్గం ప్రతిపాదించబోతున్నట్లు తెలుస్తున్నది.

అణ్వస్త్రం విషయంలో ఇంతవరకు భారతదేశం అనుసరిస్తున్న విధానాన్ని పునరుద్ఘాటిస్తూ కార్యవర్గం అంతర్జాతీయ పరిస్థితిపై తీర్మానాన్ని ఎ. ఐ. సి. సి కి సమర్పించవచ్చు ననుకొంటున్నారు. కైరోలో అలీన రాజ్యాలసభ ప్రకటనకు ఆ తీర్మానంలో హర్షం ప్రకటిస్తారు

ఆరేళ్ళ అనంతరం ఎ. ఐ సి సి. సమావేశం తిరిగి ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్నది

600 మంది ఎ. ఐ. సి సి. సభ్యులు, అసోసియేట్ సభ్యులలోను 400 మంది ఈ సమావేశానికి హాజరు కాగలరని అనుకొంటున్నారు.

1970 నాటికి అణుశక్తి కేంద్రాన్ని నిర్మించుకునేందుకు దక్షిణ కొరియా బ్రిటన్ సహాయాన్ని కోరింది.

• • •

వచ్చే సంవత్సరంలో ఫ్రాన్స్ కొత్త అటంబాంబులను తయారు చేసుకొంటుందని సైనికశాఖమంత్రి మెస్‌మిర్ చెప్పారు

విజయవాడ పట్టణ
కమ్యూనిస్టు పార్టీ
మహాసభ సందర్భంలో
నంబూద్రిపాద్ చౌక్‌లో
బహిరంగ సభ
(8 వ తేదీ రాత్రి 9 గం॥కి)
అధ్యక్షులు :
శ్రీ టి. వెంకటేశ్వరరావు
ఉపన్యాసకులు :
శ్రీమతి అడుట్ల కమలాదేవి
శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి
,, వి ధర్మభిక్షం
,, కాట్రగడ్డ రాజగోపాలరావు
,, తమ్మారెడ్డి సత్యనారాయణ

## దక్షిణవియత్నాంలో పెనుతుఫాను

సైగాన్ నవంబరు 6

గంటకు వందమైళ్ళ వేగంతో పెనుగాలులతో వీచే తుఫాను కారణంగా మధ్య వియత్నాం సముద్రతీర ప్రాంత పట్టణమయిన క్వేన్‌హన్‌లో, నూటికి 80 భవనాలు కూలిపోవటంగాని నష్టపోవటంగాని జరిగిందని ఇక్కడకు చేరిన వార్తలు తెలియజేస్తున్నాయి

వెయ్యినుండి మూడువేల ఇళ్ళవరకు ఈ పటణంలో పూర్తిగా నాశనమయ్యాయని అమెరికా సహాయకసంస్థ అధికారులు తెలియజేశారు

సైగాన్‌కి, ఈ క్వేన్‌హన్ పట్టణానికి గల వార్తా సంబంధాలన్నీ పూర్తిగా చెడిపోయాయి

తుఫాను కారణంగా దెబ్బతిన్న ఈ ప్రాంతానికి వెంటనే సహాయం అందించే ప్రయత్నాలు ప్రారంభించడం జరిగి ది.

## దేశంలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం

### పోటీపార్టీ రాజకీయ తీర్మానంలో వివరణ

కలకత్తా నవంబరు 6

మన దేశం నేడు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో వున్నదని హెచ్చరిస్తూ అఖిలభారత పోటీ కమ్యూనిస్టు మహాసభ తీర్మానించింది ఆ మహాసభలో ఆమోదించిన రాజకీయ తీర్మానాన్ని నేడిక్కడ ప్రకటించారు.

పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలను గురించి గొప్పగా చెప్పబడినప్పటికీ, అవి ఘోరంగా విఫలమైనవని, ఆ లక్ష్యాలలో 80 శాతం కూడా సాధించబడలేదని ఆతీర్మానంలోపేర్కొన్నారు.

గడచిన మూడేళ్ళలోను వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదల స్తంభించిపోయి దని విమర్శించారు.

నాలుగవ పంచవర్ష ప్రణాళిక సంక్షోభంలో పడిందని, ఆర్థిక వనరుల కొరత ఏర్పడిందని సామ్రాజ్యవాదుల సహాయం కోసం ఎంత కాన్వాస్ చేసినా సంక్షోభం తగ్గకపోగా మరింత తీవ్రమైనదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

## విజయవాడలో అగ్నిప్రమాదం

### 20 యిండ్లు దగ్ధం. రూ॥ 10 వేలుపైగా నష్టం

విజయవాడ, నవంబరు 7

సత్యనారాయణపురం రైల్వే స్టేషన్ ఎదురుగా నేటి తెల్లవారుఝాము సుమారు 3 గంటలకు అగ్నిప్రమాదం జరిగి, సుమారు 20 యిండ్లు కాలిపోయాయి వీటిలో 3 లేక 4 చిన్న దుకాణాలు ఒక పెంకుటిల్లు వున్నది ఆస్తి నష్టం సుమారు రూ 10 వేలు వుంటుందని అంచనా వేస్తున్నారు

ఈ ఇండ్లలో రిక్షా కార్మికులు తదితర పేద వర్గాలకు చెందిన 30 40 కుటుంబాలున్నాయి బాగా నిద్రవేళ ప్రమాదం జరగటంవల్ల కంగారుగా జనం బయటకు వచ్చారేగాని, ఏ సామాను రక్షించుకోలేక పోయారు.

శ్రీ మల్లికార్జునరావు అనే ఆయనకు సంబంధించిన నష్టమే రు 8 వేల వరకు వుంటుందని అంచనా. ఆయన తన కొడుకు, కూతురు పెండ్లికని తెచ్చుకున్న బట్టలు సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి పూరికప్పుల్లకూడా కాపాడుకోలేక పోయారు మల్లికార్జునరావు వుంటున్నది పెంకుటింటిలో

వెంకటేశ్వరరావు అనే అతను భాగి భార్య తనకు డబ్బు ఇవ్వలేదనే కోపంతో తన ఇంటికి తానే నిప్పుపెట్టడంవల్ల ఈ ప్రమాదం జరిగిందని పోలీసువారంటున్నారు అతను ఏ పనీచేయడనీ డబ్బులకుమాత్రం భార్యను వేధిస్తాడనీ వీరన్నారు.

వెంకటేశ్వరరావును అరెస్టుచేసి కస్టడీలో వుంచినట్లు తెలుస్తున్నది. ఇంకా దర్యాప్తు జరుగుతున్నది

## విజయవాడలో టాక్సీ డ్రైవర్ల సహకార సంఘం

### ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

విజయవాడ. నవంబరు 7

విజయవాడ టాక్సీడ్రైవర్ల సహకార సంఘానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న ప్రారంభోత్సవం జరిపారు

ఇటువంటి సహకార సంఘం స్థాపన జరగటం దక్షిణ భారతదేశంలో ఇదే ప్రప్రథమం ఈ పథకం పశ్చిమ బెంగాల్‌లో మొదట జయప్రదమయింది

విజయవాడ టాక్సీ డ్రైవర్ల సహకార సంఘంలో 22 మంది సభ్యు లున్నారు వీరు షేరు ధనం 2070 చెల్లిగారు 10 కార్లు కొనే దుకు లక్ష 60 వేల రూపాయల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అప్పుగా యిచ్చింది.

ఈ సహకార సంస్థను ఏర్పాటు చేయటంలో అధిక కృషిచేసిన సహకారానికి అధ్యక్షులు శ్రీ టి. రాఘవరావు అభినందనలు తెలిపారు

ఈ సంస్థ జయప్రదంగా పని చేయడానికి సంఘం ఆఫీస్ బేరర్లు తీవ్రకృషి చేయాలని కోరారు

సహకార శాఖ మంత్రి శ్రీ రామస్వామి రవాణా మంత్రి శ్రీ గురుమూర్తి, శ్రీ తిమ్మారెడ్డిగార్లుకూడా ఈసందర్భంలో ప్రసంగించారు

రజక వృత్తి చేసేవారు అలాగే నాయీబ్రాహ్మణులుకూడా సహకార సంఘాలు నెలకొల్పుకోవాలని బ్రహ్మానందరెడ్డి సూచించారు.

## వరద బాధితులకు నూజివీడు ఆర్. టి. సి. డిపో పనివారి విరాళం

నూజివీడు నవంబరు 6

ఇటీవల రాష్ట్రంలో వచ్చిన వరదలకు గురైనవారికి నూజివీడు ఆర్ టి. సి డిపో పనివారు 116 రూ॥లు విరాళంగా యిచ్చారు

ఈ విరాళాన్ని డిపోసూపర్‌వైజర్ శ్రీజహరుద్దీన్ కృష్ణాడివిజనల్ అసిస్టెంటు ట్రాఫిక్ మేనేజరు శ్రీ యమ్. వి రమణయ్యకు అందజేశారు

వరద బాధితులపట నూజివీడు డిపో కార్మికులు చూపిన కారుణ్యదృష్టి వారిచ్చిన విరాళం కంటే ప్రధానమైనదని శ్రీరమణయ్యఅన్నారు, 116 రూపాయలు స్వల్పమొత్తమే కావచ్చు కాని ఆ నిధి వెనుకవున్న మానవతాదృష్టి ఆశయం ముఖ్యం అని ఆయన అన్నారు

## ఉక్రెయిన్ సమిష్టి క్షేత్రాల రైతుల స్వంత పెరళ్ళ విస్తరణపై నిషేధంసడలింపు

మాస్కో. నవంబరు 6

ఉక్రయిన్ రిపబ్లిక్‌లోని సమిష్టివ్యవసాయ క్షేత్రాలలో పనిచేసే కర్షకులు స్వంత పెరడులను ఇంకా కొంత విస్తరింపచేసుకోవడానికి పశువులు పెగ్గరాను పెంచుకోవడానికి అనుమతించుతూ నేడొక ప్రకటన వెలువడింది.

ఉక్రయిన్ కమ్యూనిస్టు పార్టీ ప్రథమ కార్యదర్శి, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ అధ్యక్షవర్గ ప్రత్యామ్నాయ సభ్యుడు అయిన పి. షెలిస్ట్ 'ప్రావ్దా'లో ఒకవ్యాసం వ్రాస్తూ, కొద్దిరోజుల క్రితమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు

సమిష్టి వ్యవసాయక్షేత్రంలో పనిచేసే రైతులు స్వంత పెరడులలో స్థిరంపైనా వారు పెంచుకునే ఎకువుల సంఖ్యపైన విధించిన ఆంక్షను రద్దుచేయాలని ఉక్రయిన్ కమ్యూనిస్టుపార్టీ ఉక్రయిన్ రిపబ్లిక్ ప్రభుత్వం నిర్ణయించిందని ప్రావ్దా ప్రకటించింది.

ఇదే పద్ధతిని మిగతా రిపబ్లిక్‌లకు కూడా వర్తింపచేస్తారోలేదో ఇంకా ఎటువంటి అధికారయుతమైన సూచనా లేదని రాయిటర్ విలేకరి వ్రాస్తున్నాడు

1962 లో కొన్న ధాన్యంకంటే 1964 సంవత్సరంలో ఉక్రయిన్ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువగా ధాన్యాన్ని కొన్నదని ప్రావ్దా ప్రకటించింది

అత్తిలిలో జరిగిన తణుకు తాలూకా కమ్యూనిస్టుపార్టీ 7 వ మహాసభ ప్రతినిధులు

## గుంటూరు జిల్లా కమ్యూనిస్టుపార్టీ సభ

[ 8 వ పేజీ తరువాయి ]

నాగార్జునసాగర్ పరిస్థితి ఇలాగే వుంటుందనే అనుమానం రావడం సహజం.

రైతులకు ప్రోత్సాహం, సౌకర్యాలు నామమాత్రంగాకా అభివృద్ధి పన్ను రూపంలో సాగర్ ప్రాజెక్టుక్రింద భూములను 1 ఎకరానికి అదనంగా 40 50 రూపాయలు పెంచుతున్నారు. ఈ విధంగా రైతులపై మోపుతాని భారాన్ని వేస్తూ వారు అధికోత్పత్తికి కృషిచేయాలంటే ఎలా సాధ్యం ?

చిన్న వ్యాపారస్తులను గోట్నాడగొట్టి పన్నులవసూలుచేసే ప్రభుత్వం టాటా దాల్మియా, జెయిన్‌లాంటి గుత్త వ్యాపారులు సాలీనా 2 వందల కోట్ల ఆదాయపు పన్ను ఎగవేస్తూ వుంటే ఏమీచేయక పోతున్నది వీరుఎగవేస్తున్న విషయం నేడు ప్రభుత్వమె బహిరంగా ఒప్పుకుంటున్నది. అయితే దీనిని రాబట్టడానికి మాత్రం ఏమీ చేయడం లేదు వీరు ఎగగొడుతూన్న అదాయం పన్ను సక్రమంగా వసూలుచేస్తే సంవత్సరానికి ఒక్కొక్క నాగార్జున సాగర్‌ను నిర్మించుకోవచ్చు. ఈవిధంగా ఆహార సమస్యను పరిష్కరించుకొనవచ్చు కానీ ఈ ప్రభుత్వం ఇది చేయదు.

### ఆహార పరిస్థితి

గుత్తపెట్టుబడి దారుల ప్రాబల్యానికి ఈ ప్రభుత్వం లోబడుతూవుంది విదేశీ పెట్టుబడులను జాతీయం చేయడ ద్వారా ఆ లాభాలను జాతీయ ఆర్థికాభివృద్ధికి వినియోగించ మంటే దీనికి సైతం విముఖత ప్రదర్శిస్తున్నది.

ఈనాడు కాంగ్రెస్‌లోని అభ్యుదయ కాముకులు కూడా ప్రభుత్వం అనుసరించే అభివృద్ధి నిరోధక విధానాలను బాహాటంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ సాగించే పోరాటాల్లో ప్రజలందరూ సహకరించటంద్వారా ప్రభుత్వ ప్రజావ్యతిరేక పెట్టుబడిదారీ అనుకూల విధానాలను మార్పించేందుకు ప్రజానీకం కృషిచేస్తుందని ఆశిస్తున్నానంటూ తన ఉపన్యాసం ముగించారు.

### శ్రీకృష్ణ ప్రసంగం

ప్రతిపక్ష ఉపనాయకులూ జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి అయిన శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ప్రసంగిస్తూ నేడు కమ్యూనిస్టుపార్టీలో వచ్చిన చీలికలు ప్రజల్ని ఊగించాయని విషయమన్నారు.

ఆయన తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు.

కమ్యూనిస్టు రాజకీయాలు తమకు గిట్టకపోయినా కాంగ్రెస్‌వారు కమ్యూనిస్టుల నుండి క్రమశిక్షణను నేర్చుకోవాలని పండిత నెహ్రూ ఒకనాడు కాంగ్రెసు వాదులకు సలహా యిచ్చారు కమ్యూనిస్టులనుండి కాంగ్రెసవారు నేర్చుకోకపోయినా వారినుండి ముఠాలు కట్టడం పార్టీనిచీల్చి పోటీపార్టీలు నెలకొల్పడం లాంటివి మాత్రం మనం నేర్చుకున్నాం.

పార్టీలో గతలో క్రమశిక్షణ ఉండబట్టే ప్రభుత్వ నిర్బంధ విధానాలకు సైతం తట్టుకొని ప్రజా ఉద్యమాలను నిర్మించి ముందుకు తీసుకుపోగలిగింది కమ్యూనిస్టుపార్టీ

దోపిడీని నిర్మూలించి సంపద జాతి పరం కావాలని ఆశించే రోజులివి. ఈ ఆశయ సాఫల్యానికి మహత్తరమైన ఉద్యమాలు నిర్మించవలసిన ఈ దశలో పోటీపార్టీ వారు పార్టీని చీల్చి ఉద్యమాలను చీలుగొట్టేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసుతో కలసిపోయినట్లు చిత్రిస్తున్నారు ఇది వాస్తవంగాదు.

కమ్యూనిజం కావాలంటే పెర్రివాళ్ళని అపహాస్యం చేసేరోజులు గతించాయి నేటికి కాంగ్రెసుకూడా సోషలిజమే తమ ధ్యేయమని అంగీకరించక తప్పలేదు ఒక్క కాంగ్రెసుగాదు ప్రపంచంలో అనంఖ్యాకదేశాలు తమ తమ పద్ధతులలో తాము సోషలిజం నిర్మిస్తాముంటేనే తప్ప తమకు అస్తిత్వంలేదని గ్రహించగలిగారు.

### దేశ పరిస్థితి ఆహార కొరత

17 సంవత్సరాల అనంతరం నాలవ ప్రణాళిక రాసుకుంటున్నస్థితిలో వ్యవసాయిక దేశమైన మనదేశంలో తిండిగింజలకు కరువు దాపురించడం దారుణం

మరో పదేండ్లవరకూ ఏటా 50 లక్షల టన్నుల ఆహారధాన్యం విదేశాలనుండి దిగుమతి చేసుకుంటేనేతప్ప మనకు మోక్షం లేదంటున్నారు కేంద్ర ఆహారశాఖామాత్యులు

వాస్తవంగా మన దేశంలో తిండి గింజల కరువు వుందా? ఇది కృత్రిమంగా ఉత్పన్నమైన కరువు.

వేరు తిండి గింజలు దొంగ మార్కెట్టుకో వున్నాయి వీటిని రైతులే దాచారంటున్నారు కేంద్ర ఆహార మంత్రి గ్రామాల్లో ఉండే పెద్ద ఆసాములూ, బస్తీలో వుండే మిల్లరూ దాచారంటున్నారు మరో మంత్రి. నేడు చెలామణిలో వున్న 3 వేల కోట్ల దొంగడబ్బు ఈ కృత్రిమ ఆహార కొరతకు కారణమంటున్నారు శ్రీ నందా

బందరు బియ్యం మిల్లరు ఇచ్చిన విందు సందర్భంలో శ్రీ తిమ్మారెడ్డి మాట్లాడుతూ దేశంలో ధాన్యాన్ని ఎవరూదాచుకోలేదని అసలు దేశంలోనే పంటతక్కువని అమెరికా నుండి కాని దేశ ప్రజలకు గంజి పోయవలసిందే నంటున్నారు. ప్రజలు మూడురోజులు పస్తుంటే ఆహారకొరత తీరుతుంద చెబుతున్నది మరో కేంద్ర ఉపమంత్రిణి

వీరందరూ బాధ్యతగల మంత్రులే - ఈ దొంగనిల్వలు ఎక్కడ దాగివుందీ తెలుసుకోవాలంటే వీళ్ళ చేతులలో ఉన్న బ్యాంకులే తెలియజేస్తాయి కానీ అదేమీ వీరు చేయరు పైగా బ్లాక్‌మార్కెట్టు ధరంకే ఆమోదముద్రవేసి దొంగవ్యాపారులకు తోడ్పడుతున్నారు

గుంటూరులో దొంగబియ్యం బయటకి లాగి రోజుకు 750 బస్తాల బొప్పున కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు కార్మికుల సహాయంతో అమ్మించారు దీనితో ముఖ్యమంత్రిగారికి కోపమొచ్చింది మా వాలంటీర్లను ఉపసంహరిస్తేనే గుంటూరులో బియ్యం వుంటాయని ఆయన శెలవిచ్చారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో దొంగనిల్వలను బయటకిలాగి ప్రజలకు అందించాలంటే అవని కష్టమేమీ కాదు

కానీ ఆ పనికి పూనుకోరు. ఢిల్లీలో గోదాముల్లో దాచి జరిపి దొంగ నిల్వలను స్వాధీనం చేసుకొంటున్నారంటే అందరమూ హర్షించాం చివరకు జరిగిందేమిటి వ్యాపారుల ఒత్తిడికి బెంబేలునడి దొంగ నిల్వలు లేవని అంతా సక్రమంగా వుందని ప్రభుత్వం ప్రకటించింది వ్యాపార వర్గాలకు క్షమాపణ చెప్పుకొన్నది.

నేడు తిరిగి దొంగ నిల్వదారులను శిక్షించడానికంటూ ఒక ఆర్డినెన్సు జారీచేసామంటున్నారు దానిని ఏదో తతంగంగా మాత్రంగాక చిత్తశుద్ధితో అమలుజరిపినపుడు మాత్రమే ప్రజలకు తిండి గింజలు సక్రమంగా అందగలవు ఇందుకుగాను ప్రజలందరూ సంఘటితమై ఉద్యమం సాగించాలి

నేడు కాంగ్రెస్ ముఖ్యమంత్రులుగా చెలామణీ అయిన నలుగురు ప్రముఖులు దొంగలుగా బోనులో నిలబడ్డారు అలానే ఇటీవల వరకూ కేంద్రంలో ఆర్థికమంత్రిగా ఉన్న మురార్జీదేశాయి సుపుత్రుడిబోకలని చేసిన దొంగతనం బటబయల్పుంది ఇలాంటి దొంగలంతా పదవులను ఆక్రమించి కూర్చున్నప్పుడు మరి తిండిదొంగలు ఎలా బయటకి వస్తారు ? ఈ ప్రభుత్వం ప్రజలకు తిండిపెడుతుంద నే విశ్వసిద్దామా ?

### ఎ ఐ సి సి దుబారా

గుంటూరులో జరిగే కాంగ్రెస్ మహాసభలను నిర్వహించుకొనడంలో ఏ పార్టీ తప్పుపట్టదు గానీ విమర్శించదంగానీ పూనుకోము కానీ ఈ మహాసభలకు లక్షలరూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతూంటే ప్రజానీకం సహించరాదు. గుంటూరు అభివృద్ధి అయితే సంతోషమే కానీ రెట్టింపు రేట్లు పెట్టి కంట్రాక్టర్లను బాగుపరచడానికి చేసేప్రయత్నాలను ఎవరూ హర్షించరు. ఈవిధంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజల సొత్తును అధికారంలో తన్న పార్టీ తన స్వప్రయోజనాలకు వినియోగించుకొనడం క్షంతవ్యం గాదు

### ప్రాజెక్టుల పరిస్థితి

కె. సి. కెనాలు కాల్వల వీలు ఇంకిపోతున్నందున సిమెంటు చేయడానికి కాంట్రాక్టు యిచ్చారు అది పూర్తిఅయింది కాని కాల్వలోకి నీళ్లు వచ్చేసరికి సిమెంటులేదు సరిగదా ఇసుకమాత్రం తేలుతున్నది. ఈవిధంగా కట్టిన ప్రాజెక్టులు గంగపాలవుతున్నాయి దీనికి ప్రభుత్వ అసమర్థత కాంట్రాక్టర్లతో లాలూచీపడిన కక్కుర్తి మూలంగా ఈ విధంగా లక్షలాది ప్రజాధనందుర్వినియోగమవుతున్నది.

### పోటీ పార్టీవారి వైఖరి

పోటీ పార్టీవారు తమకు కమ్యూనిస్టు పార్టీయే ప్రధాన శత్రువుగా భావించి పోరాటం సల్పాలంటున్నారు కాంగ్రెస్‌పై వారి ప్రధాన పోరాటం కాదని చెబుతున్నారు ఇది అదనుగా పాలకవర్గం మొత్తం పార్టీనే నిర్మూలించడానికి పూనుకుంటుంది.

పోటీ పార్టీవారు తమ కార్యక్రమంలోనూ ఉద్యమాల నిర్మాణంలోనూ పోటీపడాలి తప్ప రెచ్చగొట్టే కార్యక్రమం చేపట్టడం సరికాదు

కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్‌లో కలసిపోతున్నారని చేసే నిందాప్రచారంలోని బూటకాన్ని వివరిస్తూ అశేష త్యాగాలద్వారా నిర్మించిన ప్రజా ఉద్యమాన్ని చీలుగొట్టి దోపిడీదారులకు మార్గం సుగమం చేసే పోటీ పార్టీపై అతని తీవ్రంగా విమర్శించారు.

పోటీపార్టీ నాయకుల బాధ్యతారహిత పోరణిని మాన్పించేలాగాచేసి, గతంలో వలెనే నేడుకూడా కమ్యూనిస్టుపార్టీని ప్రజాఉద్యమాలను పెంచి పోషించవలసినదిగా ఆయన ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

### శ్రీ మల్లయ్యలింగం ప్రసంగం

తదనంతరం రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ మల్లయ్యలింగం ప్రసంగిస్తూ కార్మికోద్యమంలో చీలికలుకల్పించడానికి పోటీపార్టీవారు చేస్తున్న ప్రయత్నాలను నిశితంగా విమర్శించారు.

కార్మికవర్గం దేశంలో సాగించిన పోరాటాలను వాటిఫలితాలను ఆయన సోదాహరణంగా వివరిస్తూ కార్మికవర్గాన్ని చీల్చడంద్వారా వర్గ ప్రయోజనాలను నిర్వీర్యపరచే పోటీపార్టీవారి వైఖరిని ప్రతిఘటించి కార్మిక సంఘాలు సమైక్యంగా వుండేలాగు చూడవలసిన ఆవశ్యకతను వివరించారు

తదనంతరం సభలో వచ్చిన ప్రశ్నలకు శ్రీ శివయ్యగారు వివరంగా సమాధానాలిచ్చారు. మంగళగిరి పట్టణ సమితి కార్యదర్శి శ్రీ నాగభూషణం వందనసమర్పణతో సభ ముగిసింది.

## శ్రీ శాస్త్రి - సిరిమావో ఢిల్లీ ఒప్పందం

### సింహళ పార్లమెంటుకు సమర్పణ

కొలంబో నవంబరు 6

సింహళదేశంలోగల భారతీయుల భవిష్యత్తు విషయమై భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో మధ్య ఢిల్లీలో ఇటీవల జరిగిన ఒప్పందాన్ని నేడు సింహళ పార్లమెంటుకు సమర్పించటం జరిగింది.

సింహళ మంత్రివర్గం నవంబరు 2 న ఈ ఒప్పందానికి తన అంగీకారాన్ని తెలిపింది

ఈ ఒప్పందపు ఇంగ్లీషు ప్రతితో పాటు, సింహళ తమిళ భాషలలో, ఉభయ దేశాల ప్రధానుల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల ప్రతులనుకూడ, పార్లమెంటుకు సమర్పించటం జరిగింది

## గుంటూరు జిల్లాలో పారిశ్రామికీకరణ కార్యక్రమం

### మంత్రి చెన్నారెడ్డిచే ప్రారంభోత్సవం

నెహ్రూనగర్. నవంబరు 6

గుంటూరుజిల్లాలో లఘుపరిశ్రమలఅభివృద్ధి కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమల మంత్రి డాక్టరు చెన్నారెడ్డి నేడిక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

లఘుపరిశ్రమల సేవాసంస్థ అధికారులు రానున్న నలభై రోజులలోను గుంటూరు జిల్లాలోని 20 కేంద్రాలను సందర్శించి స్థానిక ప్రజలతో పరిశ్రమల స్థాపనకు సంబంధించిన సమస్యలను చర్చిస్తారు. ఆయా ప్రాంతాలలో లఘు పరిశ్రమల స్థాపనకు అవసరమైన యంత్రాలు, ముడిసరుకులు పెట్టుబడిమున్నగు విషయాలను గురించి ఆ అధికారులు స్థానికులతో చర్చిస్తారు

ఆంధ్ర ప్రదేశ్‌ను పారిశ్రామికంగా అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని డాక్టరు చెన్నారెడ్డి తమ ప్రసంగంలో వివరించారు.

## దొంగ వర్తకులను శిక్షించడానికి సత్వర చర్యలు

### రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర హోమ్‌శాఖ ఆదేశం

న్యూఢిల్లీ నవంబరు 6

నిత్య జీవితావసర వస్తువుల చట్టాన్ని అతిక్రమించే వర్తకులను ప్రభుత్వోద్యోగులను అక్కడి కక్కడే శిక్షించడానికి అధికారమిస్తూ జిల్లాకు కనీసం ఒక మస్టక్లాసు మేజిస్ట్రేట్‌నైనా వెంటనే నియమించాలని కేంద్ర హోం శాఖ కార్యదర్శి డాక్టరు ఎస్ పి. సింగ్ రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్లు తెలుస్తున్నది.

నిత్యజీవితావసర వస్తువుల చట్టాలను అతిక్రమించే వర్తకులను, ఆ వర్తకులవద్ద లంచం పట్టిన ప్రభుత్వోద్యోగులను అక్కడికక్కడే శిక్షించడానికి గట్టి చర్యలు తీసుకోవలసిన అవసరాన్ని ఆ లేఖల్లో కేంద్ర హోంశాఖ కార్యదర్శి వక్కాణించారట.

## బొలివియాతో వెనుజులా దౌత్యసంబంధాలు రద్దు

కరకాస్ నవంబరు 6

బొలివియాతో వెనుజులా తన దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకొన్నది. ప్రెసిడెంట్ విక్టర్‌ప్రభుత్వాన్ని కూలదోసి క్రొత్తగా అధికారంలోకి వచ్చిన నూతన ప్రభుత్వాన్ని గుర్తించ నిరాకరించిన ఫలితమే ఇది.

## నవంబరు 16 నుండి కొట్టాయమ్ జిల్లాలో పికెటింగ్ ఉద్యమం

### జిల్లా కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

కొట్టాయమ్, నవంబరు 6

నవంబరు16 నాటికల్లా గ్రామీణప్రాంతాల్లో రేషనింగ్ పెట్టకపోయినట్లయితే కొట్టాయం జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల ఎదుట పికెటింగ్ ప్రారంభించటానికి కొట్టాయమ్‌జిల్లా కమ్యూనిస్టు కౌన్సిల్ నిర్ణయించిందని కౌన్సిల్ కార్యదర్శి శ్రీ జాకబ్ నేడిక్కడ పత్రికా ప్రకటన కావించారు.

రాష్ట్రంలోని పట్టణాలలో రేషనింగును ప్రవేశపెట్టిన తర్వాత గ్రామీణ ప్రాంతాలలో పరిస్థితి మరీ విషమించిందనీ జిల్లా పార్టీ కార్యదర్శి తన ప్రకటనలో పేర్కొన్నారు నవంబరు 15 నాటికి గ్రామీణ ప్రాంతాలలో గూడా రేషనింగు ప్రవేశపెడ్తామని ప్రభుత్వం వాగ్దానాలు చేస్తున్నప్పటికీ రేషనింగ్ సక్రమంగా అమలు జరుపబడుతుందా అనే విషయంలో సందేహాలు ఉత్పన్నమౌతున్నాయి ప్రభుత్వం రాష్ట్ర మంతటా రేషనింగ్ ప్రవేశ పెట్టనిచో నవంబరు 16 నుండి పికెటింగ్ ఉద్యమాన్ని సాగించాలని కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించిందని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

## వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ నవంబరు 6

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్‌డైరెక్టరు6-11-64న అందజేసినఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయబడిన టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు, లేక 220½ పౌనులు)

### ధాన్యం

| | | 75 కి. | 100 కి. |
|---|---|---|---|
| నంబర్లు: విజయవాడ | రూ. | 33-37 | 44 49 |
| ,, కాకినాడ | | 32 00 | 42 67 |
| ,, చిత్తూరు | | 33 37 | 44 49 |
| అక్కుళ్లు: విజయవాడ | | 29 73 | 39 64 |
| ,, తాడేపల్లిగూడెం | | 29 73 | 39 64 |
| ,, కాకినాడ | | 29 73 | 39 64 |
| ,, అముదాలవలస | | 29 73 | 39 64 |
| సన్నకృష్ణకాటుకలు: | | | |
| ,, తాడేపల్లిగూడెం | | 31 56 | 42 07 |
| సన్నాలు: అముదాలవలస | | 32 00 | 42 67 |
| మొలకొలుకులు: నెల్లూరు | | 35 65 | 47 53 |

### మిల్లు బియ్యం

| | |
|---|---|
| నంబర్లు: విజయవాడ | రూ. 72 00 |
| ,, కాకినాడ | 72 00 |
| అక్కుళ్లు: విజయవాడ | 64 00 |
| ,, తాడేపల్లిగూడెం | 64 00 |
| ,, కాకినాడ | 66 00 |
| ,, అముదాలవలస | [illegible] |
| సన్నకృష్ణ కాటుకలు: | |
| ,, తాడేపల్లిగూడెం | 68 00 |
| నంబర్లు: చిత్తూరు | 61 00 |
| ,, కాకినాడ | — |
| సన్నాలు: అముదాలవలస | 69 00 |
| మొలకొలుకులు: నెల్లూరు | 77 00 |

### వేరుశనగ

| | | |
|---|---|---|
| కాయలు | విజయవాడ | కొత్తవి 60 86 |
| ,, | నంద్యాల | 67 50 |
| ,, | ఆదోని | 78 12 |
| ,, | విజయనగరం | 60 00 |
| పప్పు | విజయవాడ | 112 50 |
| ,, | నంద్యాల | 104 17 |
| ,, | ఆదోని | 125 00 |
| ,, | విజయనగరం | 101 33 |
| నూనె | విజయవాడ | 215 00 |
| ,, | నంద్యాల | 202 50 |
| ,, | ఆదోని | 250 00 |
| ,, | విజయనగరం | 200 00 |

### అపరాలు

| | | |
|---|---|---|
| కందులు: | విజయవాడ | రూ. 95 00 |
| ,, | గుంటూరు | 100 00 |
| ,, | అముదాలవలస | — |
| మినుములు: | విజయవాడ | 68 00 |
| ,, | గుంటూరు | 78 00 |
| ,, | అముదాలవలస | 68 71 |
| పెసలు | విజయవాడ | 75 00 |
| ,, | గుంటూరు | 84 00 |
| ,, | అముదాలవలస | 90 32 |
| శనగలు: | విజయవాడ | 112 00 |

### జొన్నలు

| | | |
|---|---|---|
| అనంతపురం: | తెల్లవి | 58 00 |
| నంద్యాల: | పచ్చవి | 60 00 |

### బెల్లం

| | | |
|---|---|---|
| అనకాపల్లి: | మొదటిరకం | 80 40 |
| ,, | మూడవరకం | 61 40 |
| చిత్తూరు | మొదటిరకం | 71 33 |
| ,, | మూడవరకం | 52 00 |

### జీడిపప్పు

| | | |
|---|---|---|
| మోరి: | అమెరికన్‌రకం | రూ. 695 00 |
| ,, | దేశవాళీ | 650 00 |
| ,, | బద్దలు | 555 00 |
| ,, | ముక్కలు | 415 00 |

### మిర్చి

| | |
|---|---|
| 12 ఒకటవ రకం గుంటూరు | 180 00 |
| ,, రెండు 2వ రకం ,, | 170 00 |

### నెయ్యి

| | వల్సాడు | దేశవాళీ |
|---|---|---|
| గుంటూరులో | 630 00 | 640 00 |

### కొబ్బరికాయలు

| (వెయ్యింటికి ధరలు) | కొత్తవి: | పాతవి |
|---|---|---|
| విజయవాడ: | 165 00 | 257 00 |
| రాజమండ్రి | 175 00 | 225 00 |
| పాలకొల్లు | 165 00 | 285 00 |

### పసుపు

| | | |
|---|---|---|
| దుగ్గిరాలలో | కొమ్ములు | రూ. 155 00 |
| ,, | కాసూరు | 163 50 |
| ,, | దుంపలు | 131 00 |
| కడపలో | కొమ్ములు | 143 05 |
| ,, | దుంపలు | 129 15 |

## కనిపించుటలేదు



కె నరశింహమూర్తి, వయస్సు 18 సం॥లు ఎత్తు 5 -9', రంగు చామనచాయ. మనస్సు స్థిమితము లేక యింటినుండి వెళ్ళిపోయినాడు అప్పగించిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును

డాక్టర్ వాసు,
డా వాసూస్ హోమియో హాస్పిటల్
రాజమండ్రి 2 ఫోను నెం. 525

## టెండరు నోటీసు

### అనకాపల్లి మునిసిపాలిటీ

రోడ్ బిల్డింగ్ పనులు రు 37 350/-ల ఎస్టిమేటు మొత్తములో చేయుటకు సీలువేసిన టెండర్లు 17-11-64 వ తేదీ సాయంత్రం 4-30 గంటలవరకు దిగువ సంతకము చేసిన వారిచే తీసుకోబడును తిరిగి అదే రోజు సాయంత్రం 4-45 గంటలకు టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును పనుల కొరకు టెండరు షెడ్యూలు డాక్యుమెంట్లు 13 11-64 సాయంత్రం 4 గంటలవరకు ఆపీసు పనిచేయు వేళలో మున్సిపల్ ఇంజనీర్ వారినుండి పొందవచ్చును.

(సం) శంకర్రావ్ డేశాయ్,
కమిషనర్,
అనకాపల్లి మునిసిపాలిటీ, 6-11-64.

గుంటూరుజిల్లా కమ్యూనిస్టు మహాసభ :

# పోటీపార్టీవారునడిపిన పోరాటాలేమిటి?

## శ్రీ పెడవల్లి శ్రీరాములు సూటి ప్రశ్న : నిందా ప్రచారంతో పార్టీ నిర్మించలేరని ఉద్ఘాటన

మంగళగిరి నవంబరు 8

"కమ్యూనిస్టుపార్టీవారు కాంగ్రెసుపార్టీ తోకగా తయారైనారని పోటీపార్టీవారు అదేపనిగా ప్రచారంసాగిస్తున్నారు ఈతోకగా వ్యవహరిస్తున్నదనే కమ్యూనిస్టుపార్టీయే ఈనాడు అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి నడిపించి నడుపుతున్నది కాగా ఈ సిసలైన విప్లవవాదులు కమ్యూనిస్టుపార్టీపై దుష్ప్రచారం సాగించడం తప్ప వాస్తవంగా నడిపిన పోరాటాలేమిటి ?' అని గుంటూరుజిల్లా కమ్యూనిస్టు పార్టీ మహాసభలో ప్రసంగిస్తూ జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పెదపల్లి శ్రీరాములు సూటిగా ప్రశ్నించారు

పార్టీ మహాసభకు జిల్లాలోని అన్ని తాలూకాలనుండి 2 వందల మంది ప్రతినిధులు హాజరయ్యారు వీరిలో రాష్ట్ర పార్టీ నిర్మాతలలో సగబాధ్యతలు పంచుకున్నవారు, అనేక కార్మిక పోరాటాలలో పాల్గొన్నవారు. విద్యావేత్తలు న్యాయవాదులు రచయితలు కళాకారులు వ్యవసాయ కార్మికులు అన్ని వర్గాల ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించేవారు ఉండడం గమనించవలసిన విషయం

బాపట్లతాలూకా పరిస్థితిని వివరిస్తూ శ్రీరాములు ఇలా అన్నారు :

చీరాల బి ఎల్ టి డి ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీని ఓడించడానికి పోటీపార్టీవారు అతి హేయమైన పద్ధతుల నవలంబించారు. కాంగ్రెస్‌లోకూడా ఆ దరికి రాని పోయిన ఒక వర్గంతో జట్టు కట్టారు. చివరకు పరాజయం పొందారు వ్యక్తి దూషణలు నిందలు, అబద్ధ ప్రచారాలతో వారు తమ పార్టీని నిలబెటుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇది ఎంతోకాలం కొనసాగదు అఖిలభారత స్థాయిలో పార్టీని చీల్చేటప్పుడు వీరు దొంగే లేఖలను సాకుచూపారు అదే విధంగా రాష్ట్ర స్థాయిలోనూ జిల్లాస్థాయిలోనూ పార్టీని చీల్చే సమయంలోకూడా అయా స్థాయిలలోని నాయకత్వంపై వ్యక్తిగత దూషణలు నిందాప్రచారంతోనే పార్టీని చీల్చడానికి ప్రయత్నించారు వీరు 1956 నుండే పార్టీలో పార్టీగాముఠాతత్వంతో వ్యవహరించారు కొంత కాలం క్రితంవరకూ వీరితో నాకు సన్నిహిత సంబంధం ఉన్నది అంతరంగ విభేదాలు ఎన్ని ఉన్నప్పటికీ వాటిని పార్టీ పద్ధతులలో పరిష్కరించు కొనడానికి పూనుకోక పార్టీని చీల్చడానికి వీరు నిర్ణయించుకున్న పిదప వీరు పార్టీని చీల్చి సాధించేది ఏమీ లేదనే నిశ్చయముతో నేను కమ్యూనిస్టు పార్టీలో వుండడానికే నిశ్చయించుకున్నాను అలాగే బాపట్ల తాలూకాకు సంబంధించినంతవరకు శ్రీ కొల్లా వెంకయ్యగారు వ్యక్తిగత అహంభావంతో తానే పార్టీగా వ్యవహరిస్తూతన వ్యక్తిగత నిర్ణయాలను పార్టీ విధానాలుగా చిత్రించడానికి ప్రయత్నించారు ఇలాంటి అహంకార ధోరణులకు వ్యతిరేకంతో ఇటీవల వరకూ పోటీపార్టీవారితో ఉన్న కామ్రేడ్స్ మెట్ల వీరయ్య, కృపానందం లాంటివారు తిరిగి కమ్యూనిస్టుపార్టీలో చేరారు. వారిలో ఉన్నంతవరకూ విప్లవ కారులుగా పరిగణింపబడిన వీరు తిరిగి కమ్యూనిస్టు పార్టీలో చేరేసరికి రివిజనిస్టుద్రోహులు ఎందుకూ కొరగాని వారయ్యారు వీరిపైనా, నాపైనా వ్యక్తిగత దూషణలతో పోటీపార్టీ వారు కరపత్రాలు తెచ్చారు అంతేగాదు.

## కాంగ్రెస్‌తో కలిసింది ఎవరు?

చీరాలలో గ్లాస్‌ఫ్యాక్టరీ సమ్మె జరిగేకాలంలో ఆ సమ్మె విచ్ఛిన్నంచేయడానికి ఈ పోటీపార్టీ బాహాటంగా పూనుకొని ఫ్యాక్టరీ యజమానులకు మద్దతిచ్చారు

అంతేగాకుండా కాంగ్రెస్ వ్యక్తితో కలిసి వీరి ముఠాకు చెందిన మరోఇద్దరు వ్యక్తులచేత తమను కొట్టబోయినట్లు మాపై కేసులుకూడా పెట్టించడానికి వెనుదీయలేదు

ఈ రిపోర్టులో పోటీపార్టీవారు తాము కాంగ్రెస్‌వారమనీ కమ్యూనిస్టులైన మేము వారిని కొట్టబోయినట్లు రిపోర్టు యిచ్చారు దీనినిబట్టి కాంగ్రెస్‌తో కలిసేది ఎవరో ఎవరు ఎవరికి తోకలో తేలిపోతూ వుంది ఉద్యమాలు నిర్మించకుండా రాజకీయం వదిలి కేవలం ఘర్షణలు పెంచడంద్వారా వీరు తమ పార్టీని నిర్మించుకుంటామని అనుకుంటే అది ఆత్మవంచనే అవుతుంది. ఏదో ఒక పద్ధతిలో ఈ ఘర్షణలను అట్టిపెట్టడంద్వారా కార్మిక సంఘాలలోనైతం చీలికలు తీసుకరావాలని వీరు గట్టిగా ప్రయత్నిస్తున్నారు. వీరి ప్రయత్నాలను అప్రమత్తతతో గమనించి కార్మిక వర్గాన్ని చైతన్యం చేయడంద్వారానూ ఇతోధికంగా బలోపేతమైన ఉద్యమాలను నిర్మించడంద్వారానూ ఈ చీలికకు అవకాశం కల్పించరాదు అలాగే పోటీపార్టీలో ఉన్న కొంతమంది కామ్రేడ్స్ తిరిగి కమ్యూనిస్టు పార్టీలోకి వచ్చే అవకాశంకూడా వుంది. దీనికి దోహదకరంగా వారిని తిరిగి పార్టీలో సమీకరించుకునే విధంగానే మనపై బరి వుండాలి

ఇటీవలి కాలంలో మనం చేసిన సత్యాగ్రహం ఆందోళనోద్యమాలు పోటీపార్టీ సభ్యులలో కొంత ఆలోచన రేకెత్తించినవి.

## కలకత్తా అరెస్టులకు లిస్టు లిచ్చిం దెవరు ?

అందరమూ కలిసివున్నప్పుడు వారి లిస్టులు కమ్యూనిస్టుపార్టీ ఇచ్చి అరెస్టు చేయించిందన్నారు వారి విడుదలకు కమ్యూనిస్టుపార్టీ కృషి చేయలేదన్నారు మరి ఈనాడు ఏ రణదివే లాంటివారో తప్ప పోటీపార్టీవారు జైలులో లేరుగదా ! మరి రణదివే ప్రభృతులను విడిపించడానికి వీరుచేస్తున్న ఆందోళనా కార్యక్రమేమిటి ? ఏదో ఒకతీర్మానం తప్పితే మరేమీ లేదనేది సర్వవిదితమే. అంతేకాదు నేడు సిసలైన విప్లవకారుల పార్టీలోనే కలకత్తా నాయకులను ఎవరుచెప్పి అరెస్టు చేయించారో వీరు చెప్పవలసివుంది. దీనినిబట్టే వీరు రివిజనిస్టులు లిస్టుయిచ్చి అరెస్టు చేయించారని చేసే ప్రచారంలో పస తేలిపోతుంది.

పోటీపార్టీవారి విచ్ఛిన్న చర్యలు మున్ముందు వాటిని మనం తట్టుకొని ఎదుర్కోవాలి మన ఉద్యమంలో ప్రజానీకంతోపాటు పోటీ పార్టీలో ఉన్న వారిని కూడా సమీకరించే విధ గా మన కృషి వుండాలి ఈ విధంగా మన ఉద్యమంలో గండిని పూడ్చి ప్రజల సమస్యలను పరిష్కరించ గలం.

"ఏవెందుకు పుట్టావంటే మిమ్మల్ని తిట్టడానికే నన్నట్లుగా పోటీపార్టీవారు వ్యవహరిస్తున్నారు కాని మనం మాత్ర ఆవేశంలో కొట్టుకోక వారిని సోదరులుగానే భావించి ఉద్యమంలోకి వారిని కూడా కూడగట్టుకొని వచ్చే విధంగా వ్యవహరించాలి

నేడు దొంగ నిల్వదారులను శిక్షించడానికంటూ ఆర్డినెన్సు ప్రకటించారు అలాగే రేషనింగ్, కంట్రోల్సు వస్తున్నాయి. వీటిని మనం సక్రమంగా అమలు జరిపించేలా చూడాలి

శ్రీ కృపానందంగారు మాట్లాడుతూ తెనాలి సదస్సు జరిగేనాటి వరకూ తాము ఎన్ని అభిప్రాయభేదాలున్నా పోటీపార్టీవారితో కలిసి వున్నామని చివరకు వారి కార్యకలాపాలతోనూ కొల్లా వెంకయ్యగారి అహంభావన, వైఖరితోనూ విసుగుచెంది తిరిగి కమ్యూనిస్టు పార్టీలోకి వచ్చివేశామని తెలియజేశారు. వారి చర్యలను సోదాహరణంగా వివరించారు

శ్రీ వెనిగళ్ళ శివారెడ్డిమాట్లాడుతూ తాలూకాలలో యూనిట్స్ సక్రమంగా పనిచేయించడానికి పరిస్థితులు కల్పించాలన్నారు.

రేపల్లె తాలూకా ప్రతినిధి శ్రీ బలరామయ్య ప్రసంగిస్తూ మహా విజ్ఞాపనోద్యమంలో పోటీపార్టీవారి సహాయ నిరాకరణను గురించీ పట్టణ పార్టీని దెబ్బతీయాలని చేసిన ప్రయత్నాన్ని గురించీ వివరించారు

బాపట్ల ప్రతినిధి శ్రీ వై రామలింగయ్య మాట్లాడుతూ పార్టీనడుపుతున్న ఉద్యమ ఫలితాలను బేరీజు వేయాలని వ్యవసాయ కార్మిక సంఘాలనుగూర్చి ఆలోచించాలని అన్నారు.

## పోటీపార్టీవారి ముఠా కలాపాలు

శ్రీ నల్లూరు అంజయ్య మాట్లాడుతూ ఒంగోలు తాలూకాలో 62 ఎన్నికలముందు నుండీ పోటీపార్టీవారు ముఠాగా వ్యవహరిస్తూ తన ముఠాను గెల్పించుకోవాలనే దృష్టితో వ్యవహరించిందని సారూప్యంగా తెలియజేశారు

శ్రీ మల్లయ్యలింగం మాట్లాడుతూ, గుంటూరు పట్టణంలో అధికారులు పాకలను పీకివేసేటప్పుడు ప్రధానంగా కమ్యూనిస్టుపార్టీ ప్రతిఘటననూ, వారికి వసతి కల్పించే విషయంలో చేసిన కృషిని గురించి వివరించారు

సత్తెనపల్లి ప్రతినిధి శ్రీ గంజి మునలయ్య మాట్లాడుతూ చేనేత కార్మికుల పని పరిస్థితుల మెరుగుకు పార్టీ కృషి చేయాలన్నారు

శ్రీ అప్పిరెడ్డి మాట్లాడుతూ మాచెర్ల ప్రాంతంలో వరదలకు గురైనవారికి ప్రభుత్వం యిస్తున్న నామమాత్ర సహాయాన్ని గురించి వివరించి బాధితులనందరికీ సహాయం అందేలా చూడవలసిన అవశ్యకతను వివరించారు.

శ్రీ సి. హెచ్. వీరయ్య మాట్లాడుతూ మైనంపాడు యువజన మహాసభను విచ్ఛిన్నం చేయడానికి శ్రీ మాదాల నారాయణస్వామి చేసిన విచ్ఛిన్న కార్యక్రమాన్ని గురించి వివరించారు.

జిల్లాపార్టీ కార్యదర్శి శ్రీ శ్రీకృష్ణ చర్చలకు సమాధానం యిస్తూ గత జిల్లాపార్టీ నాయకత్వంగా వ్యవహరించిన పోటీపార్టీవారు జాతీయసమితి తీర్మానాలను, రాష్ట్రసమితి నిర్ణయాలను క్రింద సభ్యులకుగానీ, శాఖలకుగానీ తెలియనీయకుండా ఎలా ముఠా ధోరణిలో ప్రవర్తిస్తూ తమ ముఠా రాజకీయాలనే పార్టీమీద రుద్దడానికి ఎలా కృషిచేసిందీ సోదాహరణంగా వివరించారు

పోటీపార్టీ విచ్ఛిన్న కార్యకలాపాలను ఎదుర్కొనడానికి కమ్యూనిస్టుపార్టీ ఎలాంటి కార్యక్రమాన్ని చేపట్టారో వివరించారు

రేపల్లె ప్రతినిధి మాట్లాడుతూ తాలూకాలో ఉద్యమ విచ్ఛిత్తికి పోటీపార్టీవారు ఏవిధంగా ప్రయత్నించినదీ సోదాహరణంగావివరిస్తూ వీరి మోసపు మాటలకులోనైన కామ్రేడ్స్‌ను ఏవిధంగా తిరిగి పార్టీలోకి [illegible] కృషి జరుగుతున్నదీ వివరించారు.

విద్యార్థి యువజన ప్రతినిధులు ప్రసంగిస్తూ గతంలో జిల్లనాయకత్వం విద్యార్థి యువజన ఉద్యమాలపట్ల కక్షవహించి వాటి విచ్ఛిన్నానికి ఎలా పనిచేసిందీ వివరించారు ఈ రంగాలను పటిష్టం చేసేందుకు పార్టీ కర్తవ్యాలనుగురించి సూచించారు ఈ చర్చలలో 40 మంది ప్రతినిధులు పాల్గొన్నారు పార్టీ మహాసభలో నిర్దేశించిన జాతీయప్రజాస్వామిక ఐక్య సంఘటన నిర్మాణానికి ఎలా కృషిచేయవలసిందీ వివరించారు పార్టీ తన ధ్యేయంగా రూపొందించిన జాతీయ ప్రజాస్వామ్యం నేటి యుగలక్షణమని ప్రశంసిస్తూ, వాస్తవిక దృక్పథంతో కార్యక్రమాన్ని రూపొందించినందుకు హర్షించాయి

## తీర్మానాలు

చేనేత పారిశ్రామికులకు నూలు, రంగులు సరసమైన ధరలకు అందించాలని నిల్వ సరకును స్టేట్ ట్రేడిగ్ కార్పొరేషన్ స్వయంగా చూడడం ద్వారా ధరలు ఒడిదుడుకులు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు ప్రస్తుతం బట్టలకు ఇస్తున్న రిబేట్ ఎత్తివేయరాదని నాలవ ప్రణాళికలో ప్రవేశ పెట్టనున్న మరమగ్గాలను చేనేత పారిశ్రామికులకు నష్టం కలగకుండా మాత్రం ప్రవేశపెట్టాలని తీర్మానించారు

మాచెర్ల ప్రాంతంలోని వరదబాధితులకు ప్రభుత్వం సహాయం నామమాత్రంగా వుందని వరదబాధిత రైతులకు పూర్తి సిస్తు రెమిషన్ ఇవ్వాలని, పడిపోయిన మట్టిమిద్దెలకుకూడా సహాయం ఇవ్వాలని తీర్మానించారు

పొగాకు ఉత్పత్తి క్రమబద్ధం చేయాలని ఉత్పత్తి అయిన పొగాకువిడుదలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని ఈ సభ తీర్మానించింది

సాగుచేస్తున్నబంజర్లకు పట్టాలు ఇవ్వాలని నాగర్జునసాగర్ పేరుతో ఆ ప్రాంతంలోని బంజరును వేలం వేయరాదని తీర్మానించింది.

మంగళగిరి గ్లాస్ ఫ్యాక్టరీ మేనేజిమెంటు అక్రమంగాతొలగించిన కార్మికులను పనిలోకి తీసుకోవాలనికోరుతూ వారుసాగిస్తున్న న్యాయమైన సమ్మెను, నిరాహార దీక్షనూ బలపరుస్తూ తీర్మానించారు

రిక్షా బండ్లకు లైసెన్సులు రిక్షా నడుపుకొనే కార్మికునికే ఇవ్వాలని పట్టణ ప్రాంతాలనుండి 5 మైళ్ళు మించిపోవుటకుగూడా అనుమతించులాగున ప్రభుత్వం వెహికిల్ గ్యారేజి చట్టాన్ని సవరించవలసినదిగా ఈ మహాసభ కోరింది.

## నూతన కార్యవర్గం ఎన్నిక

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ కార్యదర్శిగాను 5 గురితో కార్యదర్శివర్గం 15 మందితో కార్యవర్గం, 55 మందితో జిల్లా సమితి ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది

## రాష్ట్ర మహాసభ నిర్వాహణ

ఈనెల 18 వ తేదీనుండి గుంటూరులో ప్రదేశ్ మహాసభ నిర్వాహణార్థం వివిధ తాలూకాల ప్రతినిధులు తమ వంతు కార్యక్రమాన్ని నిర్ణయించుకొన్నారు మహాసభను గురించి విపుల ప్రచారం విస్తృత ప్రజా సమీకరణకు పథకాలు వేసుకున్నారు హుండీల ద్వారాను తదితర విధాలుగానూ మహాసభ నిర్వహణ ఖర్చులకు విరాళాలు బియ్యం ప్రోగుచేయడానికి కార్యక్రమం తీసుకొన్నారు ప్రదేశ్ మహాసభకు నంబూరు పార్టీశాఖ ఒక బస్తా బియ్యం రేపల్లి తాలూకా పార్టీ ఒక బస్తా బియ్యం పంపుతున్నామని సమావేశంలో ప్రకటించారు కూరగాయలు తదితర ఆహార వస్తువులను పంపడానికి వివిధ కమిటీలు వాగ్దానాలు చేశాయి

# కాంగ్రెస్ సభలకు ప్రజాధనం దుబారా

## క్షంతవ్యం కాదని గుంటూరుజిల్లా కమ్యూనిస్టు నాయకుల ఉద్ఘాటన

మంగళగిరి నవంబరు 8

ప్రజలు ఆడంబరాలను విడనాడాలంటూ ఒకవైపున ప్రధానమంత్రి మొదలు రాష్ట్ర మంత్రుల వరకూ నిత్యం ప్రకటనలు చేస్తూనే నేడు కాంగ్రెస్ మహాసభలకు మితిమీరిన హంగుఅర్భాటాలను ప్రదర్శిస్తూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నతీరును శ్రీ మందపాటి నాగిరెడ్డి శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ నేడిక్కడ తీవ్రంగా విమర్శించారు

గుంటూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ సందర్భంలో నేడిక్కడ బహిరంగసభ జరిగింది ఈ సభకు శాసనసభ్యులు శ్రీ పులుపుల శివయ్య అధ్యక్షత వహించారు

శ్రీ మందపాటి నాగిరెడ్డి ఈ సభలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

మాచర్ల-దాచేపల్లి వరద బాధితులకు కనీసం రు 80 లు సహాయం చేయుమంటే, ప్రభుత్వ డబ్బులేదంటున్నది నేడు కాంగ్రెస్ మహాసభల సందర్భంలో గన్నవరంనుండి గుంటూరువరకూ 20 మైళ్ల బాటప్రక్కల చెట్లకు [illegible] వేలాదిరూపాయలు దుర్వినియోగం చేస్తున్నారు చెట్లకు రంగులు వేసి వీరు సాధించేదేమిటో బోధపడదు ఈవిధంగా ఒకవైపున కాంగ్రెస్ మహాసభలకు హంగూ ఆడంబరాలకూ 30 లక్షల రూపాయలవ్యయంచేస్తూనే మరొకవైపున ప్రజలుపొదుపునేర్చుకోవాలంటూ ఆడంబరాలు విడనాడాలంటూ కాంగ్రెస్ నాయకులే ప్రజానీకానికి ఉచిత సలహాలను ఇస్తున్నారు. ముందు వారి సందేశాలను వారు పాటించి నిజాయితీని నిరూపించుకోవాలి.

ఈ మహాసభల నిర్వహణ వ్యయానికి నాగార్జునసాగర్‌లోని కాంట్రాక్టర్ల వద్దనుండి 7 వేల రూపాయలచొప్పున భారీఎత్తున విరాళాలు సేకరిస్తున్నారు. ఈ విధంగా కాంట్రాక్టర్లు బడా వ్యాపారులూ, డీలర్లూ వీరికి ఉదారంగా విరాళాలు ఇస్తున్నారని భావిద్దామా అధికార పార్టీపై ఈ విరాళ మూలంగా తమ ప్రాబల్యాన్ని పెంపొందించుకొనడం ద్వారా వీరు తాము విరాళాలు ఇచ్చినదానికంటే ఇబ్బడి ముబ్బడిగా ప్రజాధనం దోచుకొనేందుకు అవకాశాలు ఏర్పరచుకుంటున్నారు. వీరిని వల్లెత్తి మందలించడానికికూడా ప్రభుత్వ పార్టీకి దమ్ము లేకుండా పోతూవుంది. కాంట్రాక్టర్లు విరాళాలిచ్చిన మేరకు ప్రాజెక్టులు కట్టడంలో లోపాలుచేయడంద్వారా తాముఇచ్చినవిరాళాలను తిరిగి రాబట్టుకుంటున్నారు దీనివలనేమిటో మనకు తెలుసు కడెం ప్రాజెక్టులాంటివి గంగలో కలిసిన అనేక ఉదాహరణలు ఉన్నాయి రేపు

(మిగతా 8 వ పేజీలో)

నారసింహలేహ్యం

బంగారు చేరినది మేహము నిక్కాక. నిస్సత్తువను హరించి వీర్యవృద్ధిని, బలమును, రక్తవృద్ధినికలిగించును 20తు డబ్బీ రు. 3-50

రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం గర్భవాతం, మలబద్ధకం హరించి దక్కగా విరేచనమును జీర్ణశక్తిని కలిగించును. 15 తు డబ్బీ రు 1-25 పోస్టేజి రు. 1-25. మా క్యాటలాగు, క్యాలండరు ఉచితం. పి సి పి అండ్ కో ఆయుర్వేదసమాజం. పెరిదేపి నెల్లూరుజిల్లా


ఈనాడు AICC సభలు గుంటూరులో వెలుగు!
ఈ నెలలో ఈ చిత్రం ఆంధ్రాలో వెలుగు!
రూపాయలుపెరుచల్లి- ఆనందాలు అందించే
శ్రీసుబోధ్‌ముఖర్జీ నిర్మించిన
మహోజ్వల పంచరంగులచిత్రం
ఏప్రిల్ ఫూల్
ఈస్ట్‌మన్‌కలర్
సంగీతం శంకర్‌జైకిషన్
ఈ చిత్రం ఆంధ్ర హక్కులు
రామకృష్ణా ఫిలిమ్స్ సమర్పణం

గోపీ మందులు
శూలరత్న
పరిణామశూల వ్యాధులకు
యోగరత్న
మచ్చలు, పొడలు, కుష్టు వ్యాధులకు
కల్పరత్న
ఆస్త్మా లేక ఉబ్బసు వ్యాధులకు
SAN
శాన్ పౌడర్లు తయారు
శ్రీసూర్య ఆయుర్వేదనిలయం పిఠాపురం

ఏజెన్సీ విజయనగరం, కస్పా మెయిన్ రోడ్



సంపాదకవర్గం: కొండ్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు) ఏటుకూరు బలరామమూర్తి, తమ్మెం వెంకటరామయ్య విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కొండ్రగడ్డ రాజగోపాలరావు స్వతంత్ర అచ్చు ప్రెస్‌లో, విజయవాడ-4